
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
22-6-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 142, పేజీలు : 12 వెల : 6.50

రేపు పాట్నాలో ప్రతిపక్షాల భేటీ
5లో
గొలుసులతో బంధించి కూలీలతో వెట్టిచాకిరి

## 'యోగా' మార్గం


బుధవారం న్యూఢిల్లీలో యోగాలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

## ప్రపంచానికి భారత్ బహుమతి యోగా
### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**న్యూఢిల్లీ, జూన్21:** ప్రపంచవ్యాప్తంగా తొమ్మిదవ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి వేదికగా జరగనున్న యోగా కార్యక్రమానికి నేతృత్వం వహించనున్నారు. మరోవైపు కేంద్ర మంత్రులు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో యోగా కార్యక్రమాల్ని ముందుండి నడిపిస్తున్నారు. మంచుకొండల్లో ఆర్మీ నిర్వహించిన యోగా దినోత్సవ చిత్రాలు ఆకట్టుకుంటున్నాయి. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు. యోగా అనేది మన నాగిరకత సాధించిన గొప్ప విజయాల్లో ఒకటియోగా శరీరం, మనస్సు మధ్య సమతౌల్యం ఏర్పరుస్తుంది. యోగా మన జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుతుంది. అందుకే యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలని కోరుతున్నారు.


యోగాడేలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

## ఐఎన్ఎస్ విక్రాంత్‌పై రక్షణమంత్రి యోగా

**న్యూఢిల్లీ,జూన్ 21:** ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఐఎన్ఎస్ విక్రాంత్‌పై యోగా డే కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భారత్ తొలిసారి స్వదేశీపరిజ్ఞానంతో నిర్మించిన యుద్ధవిమాన వాహకనౌకపై నిర్వహించిన యోగా కార్యక్రమాల్లో రక్షణ మంత్రి ఇతర అధికారులు సిబ్బందితోకలిపి ఆసనాలు వేసారు. ర్యాంకులు, హోదాలతో పనిలేకుండా రక్షణ సిబ్బంది మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 900 మందికిపైగా ఈ యోగాడేలో పాల్గొన్నట్లు నావికాదళం ప్రకటించింది. నేవీచీఫ్ అడ్మిరల్ ఆర్ హరికుమార్ ఇతర సీనియర్ అధికారులు రక్షణరంగ మంత్రిత్వ శాఖ పరిధిలో ఉనన టాప్ స్థాయి అధికారులు మొత్తం పాల్గొన్నారు.


ఐఎన్ఎస్ విక్రాంత్‌పై రాజ్‌నాథ్ యోగా


న్యూఢిల్లీ యోగాడేలో పాల్గొన్న కేంద్ర మంత్రి మీనాక్షి లేఖి


బుధవారం సూరత్‌లో యోగాడే సందర్భంగా లక్షమందిపైగా పాల్గొని ప్రపంచ రికార్డు సాధించిన దృశ్యం


న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితిలో యోగాడేలో పాల్గొన్న ప్రధాని మోదీ


బుధవారం రాజ్‌భవన్‌లో యోగసాధన చేస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

## ఆరోగ్యవంతమైన జీవనానికి 'యోగా'
### గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్
### రాజ్‌భవన్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**విజయవాడ,జూన్21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్య వంతమైన జీవన విధానం ప్రతిమనిషికి అవసరమని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. యోగ సాధన ద్వారా మానసిక, శారీరక ఉత్తేజం లభిస్తోందన్నారు. తద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తోందన్నారు. యోగా ద్వారా అనేక అద్భుతాలు జరుగుతున్నాయన్నారు. 9వ అంతర్జాతీయ యోగాదినోత్సవాలు రాజ్‌భవన్‌లో అత్యంత ఘనంగా జరిగాయి. జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో ≫2

## 'సురక్ష'లో 15 సేవలు

- సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం ప్రజా ప్రతినిధుల కనీస బాధ్యత
- పనితీరు బాగుండని ఎమ్మెల్యేలకు మళ్లీ సీట్లు రావు
- జులై 1 నుంచి అన్ని సచివాలయాల వద్ద ప్రత్యేక క్యాంపులు: సిఎం జగన్



**విజయవాడ,జూన్21, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం పథకాలను,వాటి ప్రయోజనాలను ప్రజలకు వివరించడం కనీస బాధ్యతగా ప్రజా ప్రతినిధులు గుర్తించాలని సిఎం జగన్ అన్నారు. రాష్ట్రంలో కొత్తగా అమలులోకి తీసుకుని 'జగనన్న సురక్ష,', ఇప్పటికే అమలులో ఉన్న 'గడప,గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాలపై సిఎం జగన్ బుధవారం ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సీలు ఇతర ప్రజాప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మనం నెల రోజుల పాటు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా జూలై 1 నుంచి 15వేల వరకు శిబిరాలు (క్యాంపులు) గ్రామ,వార్డు సచివాలయాల దగ్గర నిర్వహిస్తామన్నారు. అప్పటికప్పుడు 11 రకాల పౌర సేవలు, వివిధ అంశాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు అందించడం జరుగుతుందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం తరువాతఅనుసరణగా మరోకార్యక్రమం ఉంటుంది. ప్రజల దగ్గరకు నేరుగా ప్రజా ప్రతినిధులు వెళ్లడం వలన సంక్షేమాభివృద్ధి ఫలాలు పూర్తి స్థాయిలో వారి అందించగలుగుతామన్నారు. గడప.గడపకు కార్యక్రమం ద్వారా మనం అనుహ్య ఫలితాలను సాధించామన్నారు. తాము ఎన్నుకున్న ప్రజాప్రతినిధి, తమ ఇంటికి రావడాన్ని ప్రజలు ఎంతో గర్వంగా భావిస్తారన్నారు. వారిని తమ కుటుంబ సభ్యులుగా ఆదరిస్తారన్నారు.

ప్రజా ప్రతినిధులు గడప,గడపకు కార్యక్రమాల్లో బాధ్యతగా పాల్గొంటున్నందునే వారిని ప్రజలు విశేషంగా గౌరవిస్తున్నారు. గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారామనం మంచి ఫలితాలను సాధిస్తున్నామన్నారు. క్షేత్ర స్థాయిలో సమస్యలు పరిష్కరించాలని సిఎం జగన్ ఆదేశించారు. మనకు గడప,గడపకు కార్యక్రమం అత్యంత కీలకమన్నారు. ఈ కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు. ఇది మనకు చాలా ఉపయోపడే కార్యక్రమం అన్నారు. 175కి 175 సీట్లు కచ్చితంగా గెలవాలన్నారు. పనితీరు బాగుంటే ఎంఎల్‌ఏలను కొనసాగిస్తాం. కొన్ని కోట్ల మంది మనపై ఆధారపడి ఉన్నారన్నారు. కోట్ల మంది పేదలకు మంచి జరుగుతుందన్నారు. మళ్లీ,మళ్లీ చెబుతున్నాను, కొంత మంది ఎమ్మెల్యేలు పనితీరు మార్చుకోకపోతే వారిని కొనసాగించడం కష్టమన్నారు. వారి వలన పార్టీకి నష్టమన్నారు. పార్టీకే కాదు వారికి నష్టమన్నారు. సర్వే చేసినప్పుడు మీ,మీ గ్రాఫ్‌లు బలీయంగా ఉండాలన్నారు. దీని కోసం గడపగడపకుకార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ప్రజలకు చేరువగా ≫2

## సమస్యలు పరిష్కరిస్తా
### జనసేనకు ఒక్క అవకాశం ఇవ్వండి: పవన్


బుధవారం రైతు నేతలతో సమావేశమైన పవన్

**ముమ్మిడివరం, జూన్ 21, ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీకి అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ అధినేత కొణిదెల పవన్ కల్యాణ్ కోరారు. వారాహి విజయ యాత్రలో భాగంగా బుధవారం ముమ్మిడివరం మెయిన్‌రోడ్‌లో పెద్ద వంతెన సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడారు. నా సభలకు జనం భారీ ఎత్తున హాజరవుతున్నారని, కానీ ఓట్లు వేసే వాళ్ల తక్కువగా ఉన్నారని, ఈ సారి జనసేనకు ప్రతీ ఒక్క ఓటరు ఓటేసి అభ్యర్థులను అసెంబ్లీకి పంపిస్తే మీరు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చే అవకాశం ఉంటుందని పవన్ అన్నారు.

స్వర్గీయ జిఎంసి బాలయోగి ఈ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, అటువంటి నాయకులను ఆదర్శంగా తీసుకుని అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. బుధవారం ఉదయం స్థానిక మేధావులు, రైతులు, కార్మిక సంఘాలు వ్యాపార వేత్తలతో సమావేశం నిర్వహించినప్పుడు ఈ ప్రభుత్వం వల్ల వారు ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో తెల్సిందన్నారు. జగన్‌ది రాజకీయ కుటుంబం ఆళ్ల తాతల నుండి రాజకీయాల్లో ఉన్నారు కోట్లు సంపాదించారు కానీ నేను రాజకీయ కుటుంబం నుండి రాలేదు నా దగ్గర కోట్లు లేవు బలగం లేదు గుండె ధైర్యం మాత్రం ఉంది. సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే సత్తా ఉంది నాకు. కేంద్ర ప్రభు త్వంతో సంబంధాలు మెరుగ్గాఉన్నాయి. ఈ ప్రాంతంలో రైతు ≫2


అనంతపురంలో బుధవారం జరిగిన రైతుగర్జన సభలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

## ప్రాజెక్టుల సాధనకై రాష్ట్రవ్యాప్త ఉద్యమం
### 26న పోలవరం వద్ద భారీగా సభ
### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం, జూన్ 21 ప్రభాతవార్త బ్యూరో :** కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రంలో సీఎం జగన్ ఇద్దరూ రైతులకు ద్రోహం చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మండి పడ్డారు. తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణ పనులు వెంటనే చేపట్టాలని, హంద్రీనీవా కాలవను వెడల్పు చేసి పదివేల క్యూసెక్కులకు పెంచాలని, సమాంతర కాలువ నిర్మించాలని, కర్ణాటకలో అప్పర్ భద్రా, నవలీ ప్రాజెక్టులను ఆపాలని, అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలని, పండిన ≫6

## గిరిజన యువతితో సహజీవనం, హత్య
### హత్యకు పాల్పడిన యువకుడితో పాటు నలుగురు అరెస్టు

**పాడేరు, జూన్ 21,ప్రభాతవార్త:** ఉంటే నాతోనే ఉండు ఎక్కడికైనా వెళతానంటే చంపేస్తానంటూ సుమారు ఏడు నెలలుగా సహజీవనం చేస్తున్న యువతిని బెదిరించి హెచ్చరించినా పట్టించుకోకుండా తన ఇంటి వెళ్లడానికి యువతి బయలుదేరుతుండగా సహజీవనం చేసిన గిరిజన యువతిని చున్నీతో మెడచుట్టీ దారుణంగా హత్య చేసిన అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా యువకుడు పాంగి గణపతి మరో నలుగురు సహకారంతో యువతి మృతదేహాన్ని పాతిపెట్టి పాతిపెట్టిన ప్రదేశ భాగంపై కర్రలతో మృతదేహాన్ని దహనం చేసినట్టు చిత్రీకరించి హత్యను సహజ మరణంగా చిత్రీకరించడానికి ప్రయత్నించిన యువకుడ్ని, హత్యకు సహకరించిన మరో నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్ హత్య సంఘటన వివరాలను వెల్లడించారు. జి.మాడుగుల మండలం కోరాపల్లి గ్రామానికి చెందిన కొరాబు త్రిమూర్తి కూతురు కొరాబు బోడకొండమ్మను జి.మాడుగుల మండలం రుడిబయలు గ్రామానికి చెందిన పాంగి గణపతి ఇదివరకూ రెండు పెళ్లిళ్లు చేసు కొని ఉన్న గణపతి బోడకొండమ్మను ≫2

## అడవులదీవి కేసులో 13 మందికి యావజ్జీవం

**తెనాలి,జూన్ 21, ప్రభాతవార్త :** సామూహిక దాడి కేసులో సుదీర్ఘకాలం వాద ప్రతివాదనలు కొనసాగిన క్రమంలో తుది తీర్పుగా బుధవారం తెనాలి 11వ అదనపు జిల్లా జడ్జి జి.మాలతి 13మందికి జీవిత ఖైదు, 4గురిపై కేసును కొట్టివేస్తూ తీర్పు చెప్పారు. కేసు పూర్వాపరాలు పరిశీలిస్తే నిజాంపట్నం మండలం అడవులదీవి గ్రామంలో 2016న జూన్ 18వ తేదీన షేక్ జాస్మిన్ అనే యువతి ప్రేమాయణంలో చోటు చేసుకున్న కారణాల వల్ల ఇంట్లో పెద్దలు వేరే సంబంధం చూస్తున్న విషయాన్ని ప్రేమికుడికి ఫోన్ ద్వారా తెలియజేసి ఆత్మహత్యకుపాల్పడింది. ఈక్రమంలో విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన ప్రేమికుడు షణ్ముక శ్రీసాయి, అతని ≫2

## యాసిడ్ దాడి మహిళ ఆస్పత్రిలో మృతి
### ఏలూరులో విషాద ఛాయలు



**ఏలూరు, జూన్ 21, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన యాసిడ్ దాడిలో తీవ్ర గాయాల పాలై విజయవాడ మణిపాల్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న ఎడ్ల ప్రాంచీన బుధవారం తెల్లవారు జామున మృతి చెందింది. ప్రాంచీన తిరిగి సాధారణ స్థితికి వచ్చేందుకు ప్రభుత్వం వైద్యానికి అయ్యే ఖర్చులను పూర్తిగా తామే భరిస్తామని వెల్లడించింది. అయితే ఊహించని విధంగా గత 8 రోజులుగా మణిపాల్ ఆసుపత్రిలో ప్రాణాలతో పోరాడుతూ మంగళవారం తుది శ్వాస విడవడంతో ఏలూరు జిల్లాలో విషదఛాయలు అలుముకున్నాయి. ఈ సంఘటనలో వారి కుటుంబికులు తీవ్ర శోక సంద్రంలో మునిగిపోగా యాసిడ్ దాడికి పాల్పడిన నిందుతులను కఠినంగా శిక్షించాలని పలువురు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఏలూరులోని విద్యానగర్‌కు చెందిన ఎడ్ల ప్రాంచీన తన భర్తతో మనస్పర్ధలు వచ్చిన కారణంగా గత రెండు సంవత్సరాల నుండి ఏలూరు నగరంలోని శ్రీరామ నగర్ 9 వ రోడ్డులో ఉన్న తన పుట్టింట్లో ఉ ంటున్నారు. అమె స్థానిక బిషప్ చర్చి దగ్గర ప్రైవేట్ దంతవైద్యశాలలో రిసెప్షనిస్ట్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తుంది. ≫2



హైదరాబాద్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి యోగాడేలో పాల్గొన్న దృశ్యం

# సహజీవనం, హత్య

>> మూడవ భార్యగా చేసుకోవడానికి తీసుకొని వెళ్లి కొన్నాళ్లు ఒంగోలులో కాపురం చేస్తుఉంటుండగా బోడకొండమ్మ తన తల్లిదండ్రుల ఇంటికి వద్దకు తీసుకొని వెళ్లమని అడగ్గా నిందితుడు పాడేరు మండలం వనుగుపల్లి పంచాయితీ తియ్యగెడ్డ గ్రామంలో ఉన్న తన పిన్ని ఉండే గ్రామానికి ఇద్దరూ ఈనెల 14వ తేదీవచ్చారు. మృతురాలు బొడకొండమ్మ తన ఇంటికి వెళ్లిపోతానని కొరబు గణపతితో చెప్పగా దానికి గణపతి అంగీకరించకుండా నువ్వు ఉంటే నాతోనే ఉండు లేకపోతే నిన్ను చంపేస్తానని బెదిరిస్తూ హెచ్చరించాడు.దీంతో బోడకొండమ్మ ఈనెల 16వ తేదీ శుక్రవారం ఉదయం 7గంటల సమయంలో తన ఇంటికి వెళ్లిపోవడానికి బయలుదేరుతుండగా పాంగి గణపతి ఆగ్రహం వ్యక్తంచేస్తూ బోడకొండమ్మ చుడిధర్‌పై ఉన్న చున్నీని మెడకు చుట్టి గట్టిగా బిగించి దారుణంగా హత్య చేసాడని సిఐ సుధాకర్ తెలిపారు. దీంతో ఈ హత్యను అనారోగ్యంతో మృతి చెందినట్టు చిత్రీకరించడానికి పథకం పన్నీ జి.మాడుగుల మండలం కోరాపల్లి పంచాయితీ రుడిబయలు గ్రామనికి చెందిన పాంగి శోభన్‌బాబు(21) పాంగి మహేష్‌బాబు(23), పాంగి లక్ష్మమ్మ(45),పాంగి భారతి (23) సహకారంతో గ్రామ సమీపంలో బోడకొండమ్మ మృతదేహాన్ని గొయ్య తీసిపాతిపెట్టారు. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేలా శవాన్ని పాతిపెట్టిన పై ప్రదేశాన్ని దహనం చేసినట్టు కర్రలను ముట్టించి మృతదేహాన్ని దహనంచేస్తే ఏవిధంగా బూడిద ఉంటుదో అలాగే చిత్రీకరించారు. అనంతరం బోడకొండమ్మ గాయత్రి అనారోగ్యంతో మృతి చెందిందని మృతురాలు తండ్రి కొరాబు త్రిమూర్తికి పాంగి గణపతి సమాచారం ఇచ్చాడు.దీంతో తండ్రి త్రిమూర్తి తన కుమార్తెను దహనం చేసిన ప్రదేశాన్ని పరిశీలించి కుమార్తె మరణంపై అనుమానం ఉందని దీనిపై ధర్యాప్తు చేయాలని పాడేరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు.పాడేరు పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు సిబ్బందితో తియ్యగెడ్డ గ్రామానికి వెళ్లి దహన సంస్కారాలుచేసిన స్థలాన్ని పరిశీలించగా శవాన్ని పాతిపెట్టి పైన కాల్చినట్టుగుర్తించి పాడేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్‌కు ఫోన్‌లో ద్వారా సమాచారం ఇవ్వగా సిఐ స్థానిక మండల తహశీల్దార్‌ను సంఘటనా స్థలానికి తీసుకువెళ్లి తహశీల్దార్ సమక్షంతో పాతిపెట్టిని బోడకొండమ్మ శవాన్ని బయటకు తీసారు.దీంతో అనుమాన స్పదంగా పమోదుచేసిన కేసును హత్య కేసుగా నమోదు చేసి పాంగి గణపతి(30) ఈ హత్యకు సహకరించిన పైన పేర్కొన్న ఇద్దరు మహిళలు,ఇద్దరు యువకులను మొత్తం ఐదుగురును అరెస్టు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించినట్టు సిఐ సుధాకర్ తెలిపారు.

# ఆరోగ్యవంతమైన జీవనానికి 'యోగా'

>> ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చొరవతో ఐక్యరాజ్యసమితి యోగా ప్రాధాన్యతను గుర్తించిందన్నారు.జూన్21ని అంతర్జాతీయ యోగదినోత్సవం ప్రకటించింది. ఇది భారతీయ సంప్రదాయక సాధనకు విశ్వవ్యాప్త గుర్తింపును ఇచ్చిందన్నారు. 177దేశాల్లో యోగాభ్యాసం జరుగుతుందన్నారు.తాను యోగసాధన పట్ల ఆసక్తి కలిగి ఉన్నానన్నారు.

# 'సురక్ష'లో 15 సేవలు

>> ఉండేందుకు చాలా ఉపయోగపడుతుందన్నారు. దీని వల్ల మీ గ్రాఫ్ పెరుగుతుందన్నారు. పార్టీకి మేలు .జరుగుతుందన్నారు. అలా జరగక పోతే మార్చక తప్పని పరిస్థితులుంటాయన్నారు. జగనన్న సురక్ష కార ్యక్రమంలో భాగంగా జూలై1 నుంచి అన్ని గ్రామ,వార్డు సచివాలయాల వద్ద ప్రత్యేక కా ్యంపులు నిర్వహించాని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ ప్రత్యేక క్యాంపుల్లో ప్రధానంగా 11 సేవలు.ధ్రువీకరణ పత్రాలు జారీకి ఎలాంటి సర్వీసు చార్జీలు వసూలు చేయకూడదని నిర్ణయం తీసుకున్నామన్నారు.నాలుగు వారాల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. "జగనన్నకు చెబుదాం" కార్యక్రమానికి అనుసరణగా అన్ని రకాల ప్రజా వినతులను సంతృప్త స్థాయిలో పరిష్కరిఒంచడానికి రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్షణను అందుబాటులోకి తీసుకుని వస్తోందన్నారు.

ముందుగా మనం ప్రకటించినట్లే ఈ నెల 24 నుంచే వాలంటీర్లుతో పాటుగా సచివాలయాల సిబ్బంది ఇంటింటికి వెళ్ళి ఈ కార్యక్రమాన్ని వివరిస్తారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ రకాల వ్యక్తిగత ధ్రువీకరణ పత్రాల ఆరీకి వినతులను కుడా సేకరిస్తారు. క్యాంపుల నిర్వహణ సమయంలో వినతుల స్వీకరణ, పరిష్కారం కోసం రిజిస్ట్రేషన్,వెరిఫికేషన్,సర్వీసు రిక్వెస్ట్ డెస్క్‌లను వేర్వేరుగా ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.అలాగే ఆయా డెస్క్‌ల్లో మండల స్థాయి అధికారులు,సచివాలయాల సిబ్బంది నిర్వహించాలని బాధ్యతలను కూడా పొందుపరిచినట్లు తెలిపారు. జగనన్న సురక్ష శిబిరాల్లో సర్వీసు చార్జీలు లేకుండా ఇంటిగ్రేటేడ్ సర్టిఫికెట్లు (కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు), ఆదాయ ధ్రువీకరణ పత్రం,జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు,ఆన్‌లైన్‌లో భూవివరాలు నమోదులో మార్పులు,చేర్పుల్లో భాగంగా మ్యుటేషన్ ఫర్ ట్రాన్సా క్షన్(భూకొనుగోలు అనంతరవం ఆన్‌లైన్‌లో నమోదు), మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్, వివాహ దృవీకరణపత్రాలు,ఫ్యామిలీ మెంటరు సర్టిఫికెట్లు, ఆధార్ కార్డ్‌లో మొబైల్ నంబర్ అప్‌డేట్, కౌలు గుర్తింపు కార్డులు(సీసీఆర్‌సీ), కొత్త రేషన్ కార్డు/ రేషన్ కార్డు విభజన, ప్రభుత్వడేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లోకి కొంత మంది సభ్యుల పేర్లు తొలగింపు సేవలు అందిస్తారు.సచివాలయాల స్థాయిలోనే సమస్యలను పరిష్కరించి, ప్రతి పౌరుడి ముఖంలో చిరునవ్వు చూడడమే ప్రభుత్వ లక్ష్యమంటున్నారు.ఈ క్యాంపు ద్వారా ప్రతి పౌరుడి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయనుందన్నారు.ప్రతి కుటుంబం పరిధిలో పథకాలు, పత్రాల సమస్యలను పరిష్కరించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశంగా ఉందన్నారు. వాలంటీర్లు, గృహసారధులు ప్రతి ఇంటికి వెళ్ళి జగనన్న సురక్షా గురించి అవగాహన కల్పిస్తారన్నారు. రాష్ట్రంలోని 1,6కోట్ల కుటుంబాల వద్దకే అధికారులు వెళ్లనున్నారు.ఈ సురక్షా క్యాంపులు, 15వేల సచివాలయాల్లో నిర్వహిస్తామని సీఎం జగన్ పునరుద్ఘాటించారు.ముందుగా గుర్తింపబడిన పత్రాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి అధికారులు ప్రతి సచివాలయంలో ఒక రోజు క్యాంపు నిర్వహిస్తారు. 100శాతం అర్హులను ప్రభుత్వ పథకాల్లో చేర్చడం, పత్రాల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమూ ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు.ఇందులో భాగంగా 5.3 కోట్ల మంది పౌరులకు చేరువగా వెళ్ళి సమస్యలు పరిష్కరిస్తారు.

ఈ కార్యక్రమంలో 1.5లక్షల మందికి పైగా సచివాలయ ఉద్యోగులు, మూడు వేలకుపైగా మండల అధికారులు, 26 మంది ప్రత్యేక అధికారులు పాల్గొంటారు. వారంతా ఇంటింటిని సందర్శించనున్నారు. 2.6 లక్షలకుపైగా వాలంటీర్లు, 7.5 లక్షలకు పైగా గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, 1.6 కోట్లు కుటుంబాలను కలువనున్నారు. మొత్తం 10 రౌండ్లుగా శిబిరాలు ఏర్పాటు చేస్తారు. ప్రతి రోజు 1360 క్యాంపులు ఏర్పాటు చేస్తారు.75లక్షల మంది ప్రజలు సమస్యలు పరిష్కరించనున్నారు. రెచ్చగొట్టే మాటలు, ప్రసంగాలను పట్టించుకోవద్దు.మనం ఎన్నికల సమయంలోనే రాజకీయాలు గురించి ఆలోచిస్తాం,సంక్షేమ పథకాలను లబ్దిని అందించే విషయంలో అందరికి రాజకీయాలు,కుల,వర్గం,మతం అనే తేడాలు లేకుండా అందరికి మంచి చేస్తామన్నారు.వచ్చే ఎన్నికల్లో మనం అధికారంలోకి తిరిగి వస్తామన్నారు.

అయితే 175కి 175 స్థానాలు ఎందుకు గెలవలేమనే దిశలో మనం పనిచేయాలన్నారు. ప్రజలను మనం నమ్ముతున్నాం,వాళ్ళు మనపై విశ్వసనీయతను పెంచుకున్నారు,ఆ దిశలోనే మనం పనిచేయాలన్నారు.మనం ప్రజల మధ్య ఉందాం,వారితో మమైకం అవుదాం,వారే మనకు బలమన్నారు.ప్రజల కోసం మనం పనిచేయాలనే లక్ష్యంతో వచ్చిన వారం, ఆ దిశలోనే మనం ముందుకు వెళ్తున్నామన్నారు. మంత్రులు, ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సీలు.వివిధ నియోజకవర్గాల పార్టీ ఇన్‌చార్జీలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో అత్యంత ఉత్తేజ భరితంగా ప్రజా ప్రతినిధులకు మార్గదర్శనం చేసారు.వారితో కలిసి చలోక్తులు వేస్తూ మాట్లాడారు.



గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు సిఎం జగన్ కొండపల్లి బొమ్మను బహుకరిస్తున్న దృశ్యం

# గవర్నర్‌తో సిఎం జగన్ భేటీ

**విజయవాడ,జూన్21,ప్రభాతవార్త ప్రతినిధి:** గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి బుధవారం సాయంత్రం బేటీ అయ్యారు. ప్రభుత్వం ఇటీవలి వరకు రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా పని చేసి,.పదోన్నతిపై సుప్రీంకోర్టు జడ్జిగా వెళ్లిన ప్రశాంత్‌కుమార్ మిశ్రాను గురువారం విజయవాడలో ఘనంగా సత్కరించనున్నది. ఈ సందర్భంగా ప్రముఖులకు విందును ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరు కావాల్సిందిగా సిఎం జగన్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను ఆహ్వానిం చారు. దాదాపు గంట పాటు సిఎం జగన్, గవర్నరుల నడుమ భేటీ జరిగినట్లు సమాచారం. వర్తమాన సామాజిక, రాజకీయ పరిస్థితులు, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి వారి మధ్య సంభాషణ కొనసాగినట్లు చెబుతున్నారు.ఇటీవల ఉద్యోగులకు సిపిఎస్ రద్దు, ప్రత్యామ్నయంగా జిపిఎస్ విధానం అమలు,సుమారు 10వేల మంది ఒప్పంద ఉద్యోగుల క్రమబద్దీకరణ తదితరంశాలు వారి మధ్య ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు టెన్త్, ఇంటర్ తరగతుల్లో సాధించిన ప్రగతి గురించి సిఎం జగన్ గవర్నర్‌కు వివరించారు.

నగర శివారుల్లోని తాడేపల్లిలోని తన ఇంటినుంచి సిఎం జగన్ రాజ్‌భవన్‌కు చేరుకోగానే ఆయనకు అక్కడి సిబ్బంది నుంచి స్వాగతం లభించింది. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో బేటీ సందర్భంలో ఆయనను సీఎం జగన్ ఘనంగా సన్మానించి, కొండపల్లి ఎనుగు అంబారీ బొమ్మను బహుకరించారు.

# హైకోర్టుకు హాజరైన సిఆర్డీఎ కమిషనర్

**విజయవాడ,జూన్21, ప్రభాతవార్త ప్రతినిధి:** హైకోర్టుకు చేరుకునే రహదారుల్లో స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు అంశంపై వివరణ ఇచ్చేందుకు సీఆర్టీఏ కమీషనర్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానానికి హాజరయ్యారు.హైకోర్టు ఉద్యోగ సంఘ ప్రతినిధి వర్గాల సమాచారాన్ని అనుసరించి విజయవాడ నుంచి హైకోర్టుకుచేరుకునే సీడ్‌యాక్సెస్ రోడ్డులో మాత్రమే వీధిదీపాలు ఏర్పాటు చేసారని న్యాయస్థానంలో దాఖలైన పిటిషన్‌లో ఫిర్యాదు పేర్కొన్నారు.అయితే గుంటూరు,మంగళగిరి నుంచి హైకోర్టుకు చేరుకునే రహదారుల్లో దీపాలు ఏర్పాటు చేయలేదని అభియోగించారు.వీధి దీపాలు ఏర్పాటు చేయాలని,సురక్షితమైన రహదారుల నిర్మాణం, భద్రత చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించాలని కోరారు.ఈ కేసు విచారణ సందర్భంలో వివరణ ఇచే ్చందుకు సీఆర్టీఏ కమీషనర్ వివేక్ యాదవ్ హైకోర్టు హాజరయ్యారు,.ఆయన తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ వీధి దీపాల ఏర్పాటు ప్రక్రియ ఇప్పటికు 95శాతం పూర్తయిందని తెలిపారు.కమీషనర్‌కు కోర్టు హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు.దీనిపై హైకోర్టు జస్టిస్ డి,రమేష్ స్పందిస్తూ, తమ ముందు హాజరు కావాలని కమీషనర్‌ను ఆదేశించాకే పనుల్లో పురోగతి కనిపించిందన్నారు.ఈ కేసు విచారణను రెండు వారాలకు వాయిదా వేసారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:21/06/23

DAY - SINGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 187359
2nd Prize Rs.7000/- 69049
3rd Prize Rs.3500/-
22773 25338 28528 34243 42181
48571 50188 52986 65427 79961
4th Prize Rs.200/-
0562 0698 1252 2707 2962 3942 4056
4490 4521 8353
5th Prize Rs.100/-
0180 0387 1122 1300 1985 4205 5238
5530 5760 9199
6th Prize Rs.50/-
0534 2165 3796 5007 6391 7829 9562
0535 2192 3919 5028 6891 8072 9675
0586 2221 3930 5124 6896 8132 9690
0604 2533 3959 5194 6905 8248 9691
0632 2623 3990 5240 6961 8283 9722
1002 2898 4391 5243 6972 8373 9779
1052 3041 4409 5246 7006 8388 9790
1164 3098 4588 5268 7140 8670 9806
1545 3100 4591 5465 7289 8703 9933
1593 3289 4592 5541 7344 8757 9992
1748 3296 4661 5575 7397 8902
1868 3427 4711 5629 7533 8956
1874 3483 4738 5727 7615 8968
2016 3500 4771 6100 7620 9135
2064 3635 4929 6336 7779 9407

DAY - KUIL SERIES Dr No:192
1st Prize Rs.100000/- 336337
2nd Prize Rs.7000/- 97308
3rd Prize Rs.3500/-
00272 04260 19868 20797 31988
34353 37072 39724 45399 58885
4th Prize Rs.200/-
0842 1705 2505 2569 3830 4809 5679
6789 7154 9967
5th Prize Rs.100/-
1506 2267 2590 3311 3726 6092 6150
6257 7673 9107
6th Prize Rs.50/-
0152 1960 3328 4593 5660 7152 8538
0290 2126 3400 4778 5835 7484 8772
0474 2156 3465 4786 5845 7537 9006
0576 2224 3507 4841 5896 7590 9183
0621 2333 3595 4905 5993 7592 9268
0717 2493 3665 4907 6124 7714 9540
0871 2706 3763 4930 6225 7722 9620
1185 2869 3799 4998 6331 7780 9844
1347 2870 4234 5032 6371 7817 9920
1398 2880 4238 5049 6478 7909 9941
1419 2909 4371 5068 6664 7927
1436 3007 4401 5084 6755 7931
1482 3115 4514 5295 6886 8033
1583 3237 4518 5451 7003 8510
1687 3292 4521 5587 7066 8511

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:21/06/23

DAY - ROSA SERIES Dr No:192
1st Prize Rs.100000/- 689297
2nd Prize Rs.7000/- 90552
3rd Prize Rs.3500/-
00897 02533 47735 52369 60004
67009 70169 86973 93080 97855
4th Prize Rs.200/-
1541 1693 2167 3119 3505 6118 6277
6398 7514 9341
5th Prize Rs.100/-
2685 2880 3441 3765 3874 5181 5326
6830 8363 8608
6th Prize Rs.50/-
0162 1525 3761 5513 6782 7661 8918
0191 1660 3763 5523 6862 7724 9082
0212 1736 3863 5557 6928 7879 9346
0474 1753 3940 5647 6929 7902 9484
0513 1785 4290 5784 6933 8016 9689
0686 1856 4380 5809 6941 8075 9748
0709 2009 4526 5964 7048 8229 9753
0776 2122 4605 5987 7052 8256 9850
0858 2454 4620 5992 7197 8405 9918
0978 2627 4665 6102 7287 8475 9987
1168 2877 4688 6218 7370 8505
1310 3103 4802 6230 7444 8539
1446 3380 4838 6408 7466 8607
1450 3541 4894 6418 7546 8757
1461 3588 5141 6576 7613 8879

DAY - DEAR SERIES Dr No:192
1st Prize Rs.100000/- 263415
2nd Prize Rs.7000/- 15186
3rd Prize Rs.3500/-
04944 12439 20397 55682 63470
63714 78965 89786 94977 97960
4th Prize Rs.200/-
2007 2618 2717 2882 5544 6675 7063
8161 8997 9469
5th Prize Rs.100/-
0293 0640 3304 4280 4766 6979 7524
9137 9139 9712
6th Prize Rs.50/-
0038 1691 3669 5069 6122 7710 9095
0106 1767 3688 5080 6149 7729 9126
0259 2199 3930 5264 6169 7749 9132
0393 2478 3969 5317 6221 7771 9478
0442 2520 3981 5347 6279 7887 9586
0611 2685 3998 5721 6370 8036 9686
0662 2801 4149 5729 6385 8069 9714
0663 2844 4358 5736 6661 8076 9894
0721 2852 4424 5793 6810 8153 9908
0774 3040 4522 5814 6913 8317 9918
1031 3053 4541 5871 6977 8538
1340 3198 4605 5921 7318 8558
1434 3398 4661 5936 7444 8572
1526 3494 4920 6043 7572 8772
1547 3556 5032 6110 7679 9035

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:21/06/23

DAY - THANGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 954243
2nd Prize Rs.7000/- 64984
3rd Prize Rs.3500/-
06193 11684 27100 44644 48775
48877 51302 57802 67231 79690
4th Prize Rs.200/-
0858 3416 3629 4684 6027 7033 7342
7728 7840 9842
5th Prize Rs.100/-
0155 1380 1525 3752 3851 4087 5952
6888 7591 8500
6th Prize Rs.50/-
0083 1270 2452 4692 5933 7618 9186
0095 1299 2611 4831 6118 7657 9220
0282 1409 2813 4908 6148 7705 9392
0329 1422 2988 4996 6168 7751 9484
0410 1509 3007 5024 6246 7927 9541
0438 1714 3126 5074 6615 7966 9570
0454 1787 3184 5225 6620 8308 9579
0615 1866 3265 5343 6695 8331 9673
0621 2030 3628 5402 6846 8410 9810
0679 2059 3643 5444 6873 8419 9987
0805 2160 3916 5499 7113 8547
0811 2306 4016 5566 7157 8610
1100 2380 4034 5614 7378 8929
1171 2420 4085 5823 7421 9072
1255 2445 4681 5840 7586 9130

DAY - VAIRAM SERIES Dr No:51
1st Prize Rs.50000/- 462782
2nd Prize Rs.7000/- 43160
3rd Prize Rs.3500/-
05768 12331 15952 16428 46526
53231 53965 63234 85594 87567
4th Prize Rs.200/-
0511 0847 1211 1338 2676 2972 4082
4233 6426 6472
5th Prize Rs.100/-
0454 0920 2681 4462 4581 5642 6863
7032 9015 9236
6th Prize Rs.50/-
0149 1478 2674 3930 6037 7331 9124
0216 1491 2760 4029 6106 7402 9136
0236 1564 2883 4332 6349 7424 9204
0356 1578 2950 4384 6361 7570 9329
0528 1677 3098 4668 6415 7963 9440
0591 1909 3118 4738 6478 8003 9561
0660 1922 3197 4968 6594 8259 9616
0726 1956 3369 5044 6738 8329 9638
0751 2296 3386 5289 6745 8608 9680
0807 2392 3424 5362 6998 8667 9726
0826 2409 3451 5459 7002 8726
1337 2474 3622 5531 7064 8738
1372 2478 3798 5555 7108 8907
1455 2607 3852 5660 7251 9087
1465 2654 3921 6013 7276 9116

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:21/06/23

DAY - NALLANERAM SERIES Dr No:192
1st Prize Rs.50000/- 667765
2nd Prize Rs.7000/- 46697
3rd Prize Rs.3500/-
00803 02496 12850 16736 23942
24826 29648 61589 67691 90379
4th Prize Rs.200/-
0923 2905 3071 3153 3999 5877 6412
6647 8603 8674
5th Prize Rs.100/-
2107 2224 2448 4839 5346 6306 7482
7872 7977 8962
6th Prize Rs.50/-
0140 1464 3405 4968 6525 7776 9447
0193 1475 3480 5044 6560 8018 9499
0201 1644 3568 5128 6577 8056 9654
0320 1734 3713 5206 6614 8059 9655
0432 2045 3736 5338 6715 8108 9701
0492 2425 3818 5462 6745 8152 9743
0500 2536 3887 5620 6753 8164 9790
0521 2594 4283 5639 6809 8309 9830
0656 2739 4484 5680 6933 8365 9846
0935 3101 4513 5755 7234 8394 9848
1004 3143 4601 5944 7311 8662
1157 3177 4678 6138 7392 8887
1203 3221 4684 6374 7425 9110
1263 3244 4881 6449 7556 9395
1284 3361 4935 6481 7746 9406

DAY - MANI SERIES Dr No:51
1st Prize Rs.50000/- 583634
2nd Prize Rs.7000/- 72853
3rd Prize Rs.3500/-
35711 40798 42997 57189 65995
74715 90044 98121 99158 99211
4th Prize Rs.200/-
0179 1545 2117 2553 4406 6130 6327
6671 6701 9558
5th Prize Rs.100/-
0010 1303 1804 2475 2860 2931 3194
5305 7120 9139
6th Prize Rs.50/-
0013 1380 2773 4150 6216 8024 8853
0076 1409 2803 4180 6347 8045 8980
0196 1424 2809 4232 6371 8092 9016
0206 1454 2859 4267 6495 8212 9230
0406 1491 2895 4558 6636 8234 9339
0425 1576 2898 4636 6666 8322 9362
0511 1668 2958 4646 6673 8332 9577
0694 1720 3001 4909 6769 8397 9656
0719 1880 3045 5079 6905 8459 9910
0755 1940 3266 5221 6975 8609 9946
0911 2184 3305 5263 7028 8617
0998 2409 3682 5572 7086 8728
1188 2495 3789 5923 7175 8760
1234 2500 3973 5981 7486 8777
1378 2753 4133 6126 7977 8797

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:21/06/23

DAY - KUMARAN SERIES Dr No:192
1st Prize Rs.50000/- 227938
2nd Prize Rs.7000/- 52515
3rd Prize Rs.3500/-
21864 26635 33660 37881 55226
69355 72806 79606 83907 92679
4th Prize Rs.200/-
2093 2107 2300 3118 3422 3898 3934
5646 8880 9595
5th Prize Rs.100/-
1382 4604 4744 5349 6420 6749 7225
7400 9560 9624
6th Prize Rs.50/-
0171 1951 3728 5081 6713 7684 8675
0257 2073 3752 5140 6720 7729 8865
0519 2362 3781 5142 6743 7752 8873
0692 2372 3797 5348 6902 7902 8919
0963 2442 3816 5376 6907 7903 8987
1367 2664 4153 5876 6910 7957 9373
1399 2721 4460 6009 6956 7961 9517
1454 2868 4532 6198 7066 8158 9525
1533 2869 4550 6327 7104 8282 9695
1552 2981 4637 6375 7274 8303 9790
1589 3034 4701 6384 7305 8322
1630 3066 4803 6519 7307 8456
1762 3132 4812 6537 7460 8464
1787 3343 4817 6655 7480 8471
1903 3572 4874 6676 7651 8564

DAY - VISHNU SERIES Dr No:192
1st Prize Rs.50000/- 736161
2nd Prize Rs.7000/- 78227
3rd Prize Rs.3500/-
28338 37929 41379 44486 54289
61109 70829 71390 79281 91873
4th Prize Rs.200/-
0055 1565 1724 2125 3256 3754 3777
5026 7137 9020
5th Prize Rs.100/-
0196 0329 1377 3806 4686 4901 5377
6134 6280 7178
6th Prize Rs.50/-
0098 1856 3199 5083 6036 7942 9384
0466 1858 3208 5168 6095 7962 9407
0584 1890 3991 5170 6318 8027 9426
0607 2152 4126 5228 6338 8035 9549
0957 2204 4138 5263 6445 8230 9615
1129 2266 4365 5266 6557 8516 9664
1135 2362 4546 5401 6618 8553 9785
1185 2377 4785 5493 6722 8895 9801
1229 2420 4849 5530 6969 8909 9831
1235 2509 4863 5560 7268 9032 9939
1392 2551 4895 5664 7371 9049
1563 2818 4944 5696 7446 9055
1711 3051 5030 5750 7556 9073
1742 3075 5066 5856 7670 9189
1766 3152 5080 6006 7694 9258

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:21/06/23

SWARNALAXMI SERIES Dr No:192
1st Prize Rs.50000/- 454362
2nd Prize Rs.7000/- 87200
3rd Prize Rs.3500/-
19827 21534 32337 32610 43774
54872 65171 76710 87649 98347
4th Prize Rs.200/-
0043 1668 2400 4573 5509 6835 7899
7939 7965 9147
5th Prize Rs.100/-
0563 1970 2507 2913 3327 3371 4192
5102 5510 7389
6th Prize Rs.50/-
0008 1541 2884 4380 6525 7984 9391
0071 1765 2987 5008 6601 8044 9517
0127 1821 2998 5087 6720 8202 9557
0276 2043 3120 5122 6729 8216 9591
0577 2252 3158 5154 6803 8404 9716
0675 2318 3325 5799 6894 8536 9741
0802 2338 3422 5903 7069 8638 9764
0809 2376 3649 5932 7114 8893 9858
0879 2534 3765 6004 7202 8908 9982
0902 2545 3784 6010 7207 8968 9988
1027 2561 3824 6083 7215 9034
1214 2604 3951 6086 7279 9124
1295 2746 3973 6443 7669 9202
1420 2769 4009 6458 7823 9366
1496 2874 4095 6466 7902 9389

DAY - LION SERIES Dr No:51
1st Prize Rs.50000/- 929514
2nd Prize Rs.7000/- 42389
3rd Prize Rs.3500/-
18925 29746 31642 42841 53905
64251 75465 86416 86892 97641
4th Prize Rs.200/-
0708 0726 2875 2980 4044 4075 6142
7860 8240 9260
5th Prize Rs.100/-
0956 1484 2165 2192 2498 3738 4761
6675 8042 8358
6th Prize Rs.50/-
0120 1331 3056 4992 6788 8207 9445
0193 1417 3111 5030 6793 8244 9545
0215 1439 3118 5048 6817 8287 9557
0272 1672 3181 5056 7012 8328 9570
0461 1767 3375 5131 7061 8387 9629
0490 1791 3841 5672 7113 8515 9798
0625 1916 3931 5760 7175 8560 9846
0639 2088 4017 5782 7247 8710 9876
0644 2136 4058 5880 7318 8812 9920
0775 2280 4193 6129 7362 8965 9979
0874 2285 4270 6297 7502 9081
0963 2333 4309 6335 7608 9210
1018 2638 4819 6540 7814 9371
1157 2757 4874 6653 7818 9397
1325 2928 4887 6704 7903 9432

# సమస్యలు పరిష్కరిస్తా

>> లకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు. ఉభయ గోదావరి జిల్లాలు ధాన్యాగారంగా పేరు ఉందని, రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాలకు కూడా ఈ ప్రాంత వాసులు కడుపు నింపుతున్నారని , మీ రుణం తీర్చుకోలేదని అన్నారు. 2008 నుండి రాజకీయాల్లోకి వచ్చానని ఈ స్థాయికి రావడానికి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబం రైతులు కంట కన్నీరు పెట్టిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి కుటుంబం అన్ని రంగాల్లో అవినీతిమయంగా మారిందని ఎద్దేవా చేశారు. గ్రామాల్లో కనీసం మంచినీటి సౌకర్యం అందించలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని విమర్శించారు.

మహారాష్ట్రలో చెరకు రైతులకు శరత్ పవర్ అండగా నిలిచారని కానీ ఇక్కడ రైతులను ప్రభుత్వమే అన్ని విధాలుగా ఇబ్బందులు పెడుతుందని దుయ్యబట్టారు. సమర్థత తెగువ కలిగిన మహిళలు యువత ఈ కోనసీమలో ఎక్కువగా ఉన్నారని వారు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తన విమర్శలు వల్ల కొంతమంది వైఎస్సార్సీ పెద్దలకు ఇబ్బంది కలుగుతుందని తాను చేసిన ఆరోపణలను లెక్కల రూపంలో చూపెట్టి తీరుతానని పవన్ సవాల్ విసిరారు. ఈ సమావేశం అనంతరం ముమ్మిడివరంలో నిర్మించిన జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు పితాని బాలకృష్ణ, పలువురు జిల్లా నాయకులు, వీర మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆస్పత్రిలో మృతి

>> ఈమె సోదరి సౌజన్య కూడా భర్తతో గొడవ పడి పుట్టింట్లో తల్లిదండ్రుల వద్ద ఉంటుంది.అయితే స్థానిక వన్ టన్ ప్రాంతానికి చెందిన బోడ నాగ సతీష్ అలాయాస్ సాగర్ అనే వ్యక్తి సౌజన్యతో పరిచయం పెంచుకుని తరచూ ఇంటికి వస్తుండేవాడు.దీన్ని గమనించిన ప్రాంచిన తమ ఇంటికి రావద్దని తమ చెల్లెలి జోలికి రావద్దని బోండ నాగ సతీష్ ను మందలించింది.దీంతో తమకు అడ్డుగా ఉన్న ప్రాంచీనను అంతమొందించాలని బోడా నాగ సతీష్ భావించాడు.ఇందులో భాగంగానే ఏలూరు మండలం వెంకటాపురం పంచాయతీకి చెందిన బెహరా మెహన్,బూడాద ఉషాకిరణ్ లను సతీష్ సంప్రదించాడు. ప్రాంచీనపై యాసిడ్ చేస్తే డబ్బు ఇస్తానని ఒప్పందం చేసుకున్నాడు. అనుకున్నదే తడువుగా వీరు ముగ్గురు కలిసి ఏలూరునకు చెందిన ఖాజా అనే వ్యక్తి వద్ద నుంచి గాఢ సల్ఫ్యూరిక్ యాసిడ్ కొనుగోలు చేశారు.ఈ నెల 13 న రాత్రి 8 గంటల ప్రాంతంలో ప్రాంచీన డెంటల్ ఆసుపత్రికి విధులు ముగించుకుని మోపెడ్ పై ఇంటికి వస్తున్న విషయాన్ని బొడా నాగ సతీష్ సెల్ ఫోన్ ద్వారా బెహరా మెహన్,ఉషా కిరణ్‌లకు చేరవేశాడు.దీంతో ప్రాంచీన రాక కోసం వీరిద్దరూ చీకట్లో చెట్ల పొదల్లో మాటు వేసి ఉండి అప్పటికే సిద్ధం చేసుకున్న యాసిడ్‌ను ప్రాంచీన శరీరంపై పోసి అక్కడి నుండి టూ వీలర్‌పై పరారయ్యారు.యాసిడ్ దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితురాలు ప్రాంచీన అతి కష్టం మీద ఇంటికి చేరి జరిగిన విషయాన్ని చెప్పడంతో కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్‌కుమార్, ఏలూరు జిల్లా ఎస్పి డి మేరీ ప్రశాంతి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన చేరుకుని బాధితురాలని మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడలోని మణిపాల్ హాస్పటల్‌కి తరలించారు.ఏలూరు రేంజ్ డీఐజీ,ఎస్పీల అధ్వర్యంలో పోలీసులు ఎనిమిది బృందాలుగా ఏర్పాడి నిందుతులను పట్టుకునేందుకు ముమ్మరంగా గాలించి కేవలం 24 గంటల వ్యవధిలో ముగ్గురు నిందుతులను పోలీసులు ఏలూరులో అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు.దర్యప్తులో మరో ముగ్గురు మొత్తం ఆరుగురు పట్టుబడిన ముద్దాయిలపై రౌడీషీట్ తెరుస్తామని ఎస్పి మేరి ప్రశాంతి చెప్పారు.ఈ నేపధ్యంలో అప్పటినుండి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రాంచీన బుధవారం మృతి చెందింది.

# 13 మందికి యావజ్జీవం

>> స్నేహితులు పవన్‌లు జాస్మిన్ ఇంటికి రాగా, జాస్మిన్ మృతికి ఆ యువకులే కారణమంటూ స్థానికంగా ఉన్న వారు ఆ ఇరువురిని చెట్టుకు కట్టేసి దాడి చేశారు. ఈ దాడిలో షణ్ముక శ్రీసాయి మృతి చెందాడు. అప్పట్లో ఈ సంఘటన సంచలనం రేకెత్తించింది. అప్పటి నిజాంపట్నం సిఐ పెంచలరెడ్డి ప్రాథమిక దర్యాప్తు అనంతరం 21మందిని నిందితులుగా పేర్కొంటూ చార్జిషీటు దాఖలు చేశారు.

వారిలో షేక్ సైదుల్లా, షేక్ ఆసిఫ్, షేక్ నాగూర్‌బాషా, షేక్ ఫజల్, షేక్ ఖాదర్, షేక్ మహ్మద్ ఖాజా, షేక్ మౌలాలి, షేక్ ఖలీలుల్లా, షేక్ మీరా, షేక్ నూరుల్లా, షేక్ బుడా, షేక్ జుబ్బార్, షేక్ జైనుల్లా, షేక్ జైబున్నాసియా, షేక్ కౌసర్‌బి, షేక్ సులేమా, షేక్ మాలిన్‌బి, షేక్ అబ్దుల్ గౌస్, షేక్ నజమ్, షేక్ అబిబుల్లా, షేక్ కాలేషావలిలను నిందితులుగా పేర్కొన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ దాట్ల మోహన్‌రెడ్డి ప్రాసిక్యూషన్ నిర్వహించారు. సుమారు ఏడు సంవత్సరాల పాటు వాద ప్రతివాదనలు కొనసాగిన కేసులో 13మందికి జీవితఖైదు విధిస్తూ తెనాలి 11వ అదనపు జిల్లా జడ్జి జి.మాలతి తీర్పు వెల్లడించారు. ఈ కేసు విచారణలోఉండగా, నలుగురు నిందితులు మృతి చెందారు. మరో నలుగురిపై నేరం రుజువు కాకపోవడంతో వారిపై కేసును కొట్టివేశారు.

## వారం - వర్జ్యం

**22-6-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తె ఆరుద్ర
చవితి మ.12-35; ఆశ్లేష రా.02-08
వర్జ్యం మ.01-43 ల 03-29
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** నూతన వస్త్రాభరణాలు లభిస్తాయి. వ్యాపారులకు బాగుంటుంది.

**మిథునం:** ఆకస్మిక ధన లాభం. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**కర్కాటకం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**సింహం:** కుటుంబ సమస్యలు తీరుతాయి. విశేష వస్తువులు కొనుగోలు.

**కన్య:** శారీరక శ్రమ అధికం. కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం.

**తుల:** ఉన్నతాధికారం లభిస్తుంది. శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది.

**వృశ్చికం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** ఖర్చులు అధికం. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. చర్చలు వాయిదా.

**మకరం:** వ్యాపారులకు సమస్యలుంటాయి. కోర్టు విషయాలు సానుకూలం.

**కుంభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

**మీనం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## ఎఎన్‌యు జాబ్‌మేళాకు అమెజాన్, విప్రో, బైజూస్ రాక

### ఎఎన్‌యు విసి ప్రొఫెసర్ రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్21, ప్రభాతవార్త:** ఏఎన్‌యులో నేడు, రేపు జరగనున్న మెగా జాబ్‌మేళాకు గ్లోబల్ కంపెనీలుగా ఉన్న అమెజాన్, విప్రో, బైజూస్ వంటి ప్రతిష్టాత్మక కంపెనీలు వస్తున్నాయని వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ పేర్కొన్నారు. జాబ్‌మేళాకు 100కి పైగా కంపెనీలు రానున్నాయని వాటిల్లో దాదాపు 16వేల ఉద్యోగాలు ఉన్నట్లు వివరించారు. వీటిల్లో 10వేల ఉద్యోగాలు లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరాలను వెల్లడించారు. ఈ జాబ్‌మేళాకు వర్సిటీ విద్యార్థులతో పాటు, అనుబంద కళాశాలల విద్యార్థులు, రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులుగా ఉన్న వారు, ఉద్యోగాలు అవసరమైన వారు జాబ్‌మేళాకు హాజరుకావచ్చునని ఇక్కడ అన్ని రకాల ఉద్యోగాలు వచ్చే అవకాశాలున్నాయన్నారు. ఈ జాబ్‌మేళాను ప్రతీఏడాది నిర్వహించేదుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ జాబ్‌మేళాను ఉదయం 10గంటలకు రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ప్రారంభిస్తారన్నారు. ప్లేస్‌మెంట్ సెల్, హెచ్‌ఆర్‌డి, సిడిఇల డైరెక్టర్ డాక్టర బట్టు నాగరాజు మాట్లాడుతూ సిసిఇ సీనియర్ డైరెక్టర్ అయ్యల రెడ్డి కిరణ్ బాబు సహకారంతో ఈజాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబ్‌మేళాకు వచ్చే అభ్యర్థుల కోసం అన్ని రకాల మౌలిక సదు పాయాలు కల్పించామన్నారు.

ఏయే కంపెనీలు వస్తున్నాయి, వాటిల్లో ఉన్న ఉద్యోగాల సంఖ్య, ఉద్యోగాలకు అవసరమైన అర్హతలకు సంబందించి నోటీస్‌బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడి ఇంజనీరింగ్ కళాశాలలోని సివిల్ అండ్ మెకానికల్, ఇసిఇ అండ్ ఈఈఈ/ఎన్‌ఐడి బ్లాక్‌లలో అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ జాబ్‌మేళాకు సుమారు 10వేల మంది వరకు వస్తారని అంచనా వేస్తున్నట్లు వివరించారు. ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్, ఇంజనీరింగ్ డీన్ ఆచార్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జాబ్‌మేళాకు రిజి స్ట్రేషన్ ఫీజు లేదని, నేరుగా అభ్యర్థులు వారికి అర్హతలున్న కంపెనీల వద్దకు నేరుగా వెళ్ళి ఇంటర్వ్యూలో పాల్గొనవచ్చునన్నారు. అభ్యర్థులు చాలా మందికి చాలారకాల ఉద్యోగాలకు అర్హతలు ఉంటాయని ఎక్కువ బయోడేటాలు వెంటతెచ్చుకో వాలని సూచించారు.

## షార్‌లో చంద్రయాన్-3 ప్రయోగానికి ముమ్మర ఏర్పాట్లు



### ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో సన్నాహాలు

**శ్రీహరికోట (తడ), జూన్ 21 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి చంద్రయాన్-3 ప్రతిష్టాత్మక ప్రయోగానికి ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. అన్నీ అనుకూలిస్తే ఇక్కడి సెకండ్ లాంచ్‌ప్యాడ్ నుంచి ఎల్‌విఎం-3 రాకెట్ ద్వారా జూలై 12న ఈ ప్రయోగం చేపట్టనున్నారు. ఇప్పటికే చంద్రయాన్-3కి సంబంధించిన వివిధ పరీక్షలు, పరిశోధనలు పూర్తయ్యాయి. గతంలో రెండుసార్లు ఇస్రో చంద్రయాన్‌ను ప్రయోగించి ఉంది. గ్రహాల అన్వేషణకు పదేపదే ఉపగ్రహాలు రూపొందించి ప్రయోగించడం ఇస్రో శాస్త్రవేత్తలకు కొత్త కాదు. ఇటీవల శ్రీహరికోట నుంచి విభిన్న తరహా రాకెట్లను విజయవంతంగా ప్రయోగించగలిగారు. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్, పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్, జియో సింక్రనస్ లాంచ్ వెహికల్, ఎల్‌విఎం3 భారీ రాకెట్లు షార్ నుంచి ప్రయోగించి ఉన్నారు. ప్రస్తుతం ఎల్‌విఎం3ని చంద్రయాన్-3 కోసం రూపొం దించారు.

**ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ రాక**

శ్రీహరికోటకు ఇస్రో ఛైర్మన్ కె.సోమనాథ్ చేరుకున్నారు. రాకెట్ ప్రయోగ సన్నాహాలు పర్యవేక్షించడమే కాకుండా వివిధ విభాగాల ఇస్రో డైరెక్టర్లు, సీనియర్ శాస్త్రవేత్తలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఎంతో కీలకమైన ప్రయోగం కావడంతో ఏమాత్రం ఏమరుపాటు లేకుండా ఎల్‌విఎం3 ద్వారా చంద్రయాన్-3ని నిర్ణీత కక్ష్యకు చేర్చడం ఇస్రో లక్ష్యంగా ఉంది. ఇదిలావుంటే చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని షార్‌కు తీసుకొచ్చి ఎన్నో కీలక పరీక్షలు నిర్వహించిన తర్వాత ప్రస్తుతం అందరి దృష్టి ఎల్‌విఎం3 రాకెట్ నిర్మాణంపై పడింది.

## శుకబ్రహ్మాశ్రమంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



యోగా తరగతుల్లో పాల్గొన్న శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి

### ఆరోగ్యానికి మించిన మహాభాగ్యం లేదు: ఆశ్రమ పీఠాధిపతి

**శ్రీకాళహస్తి,జూన్ 21 ప్రభాతవార్త:** మనిషికి ఆరోగ్యానికి మించిన మహాభాగ్యం లేదని తిరుపతిజిల్లా శ్రీకాళహస్తిలోని శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతి విద్యా స్వరూపానందగిరి స్వామి అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఆశ్రమంలో ప్రత్యేకంగా ప్రతి రోజూ యోగా తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవంలో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు,బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్‌కుమార్‌లు హాజరయ్యారు. వారు ప్రతి రోజూ యోగా తరగతులకు హాజరై శిక్షణ పొందుతున్నారని ఆశ్రమ పీఠాధిపతి వివరించారు. ఈ ప్రాంతంలో ఆశ్రమం నిర్వహిస్తున్న యోగా తరగతులకు విశేష స్పందన వస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి పూజ గురువు విద్యాస్వరూపానందగిరి స్వామి పరమాత్మనందస్వామీజి యోగగురువులు మార్కండేయులు, భాస్కర్‌లకు దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి ప్రముఖులు, న్యాయవాదులు గరికపాటి రమేష్‌బాబు, రాజేశ్వరరావు, సుబ్రమణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**శ్రీకాళహస్తి మండలంలో...**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి,ఏర్పేడు మండలాల్లోని పలు ప్రాంతాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం ఏర్పేడు మండలంలోని బండారుపల్లి పంచాయతీ పరిధిలో గల అమృతసరోవర్ వద్ద యోగా దినోత్సవంను నిర్వహించారు. ఇక్కడ ఉపాధి హామీ పథకం కూలీలకు,గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులకు యోగా తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమాలను డ్వామా సంచాలకులు సివి శ్రీనివాస్ ప్రసాద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అముదూరు పెరుమాళ్, ఈశ్వరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్స్ రవిచంద్ర, వెంకటేష్, మునేంద్ర వర్మ, రవీంద్రుడు, బాలాజీరావు, అవిలాలదేవరి, సిసి భాను,గురు,చందుల పర్యవేక్షణలో నిర్వహించారు. కాగా శ్రీకాళహస్తి మండలంలోని అటవీశాఖ రేంజి పరిధిలోని చింతల పాళెం, నర్సరీ యందు నిర్వహించారు. అటవీక్షేత్రాధికారి పి.లోకేష్, సారధ్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బీట్ అధికారులు, సెక్షన్ అధికారఉలు, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

## జనసేన రైతు, మహిళా నేతలతో పవన్ సమావేశం

**ముమ్మిడివరం/కాట్రేనికోన, జూన్ 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వివిధ సామాజిక వర్గాల సమస్యలు పరిష్కారం కోసం జనసేన ప్రయత్నం చేస్తుందని జనసేన అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. బుధవారం ముమ్మిడివరం మండలం కొమనాపల్లిలోని ఒక ప్రైవేటు గెస్ట్ట హౌస్‌లో రైతు, కార్మిక సంఘాలు, వాణిజ్య విభాగాల ప్రతినిధులతో పవన్ ముచ్చటించారు. ఆయా రంగాల్లో తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన ముందు ఏకరువు పెట్టారు. ఆ తర్వాత జనసేన వీర మహిళలతో మాట్లాడారు. కుటుంబ సమస్యలు క్షుణ్ణంగా తెలిసిన మహిళలు జనసే వాణిని ముందుకు తీసుకెళ్ళాలని కోరారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుకు దూసుకు పోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ముమ్మిడివరంలో బహిరంగ సభకు బయలు దేరారు. ఈయన వెంట జనసేన నాయకులు , అభిమానులు, ర్యాలీగా వెళ్లారు.

## అంగరంగవైభవంగా పానగల్ గంగమ్మ జాతర



### పాడిపంటలతో కాపాడు తల్లి!

**శ్రీకాళహస్తి,జూన్ 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని పానగల్‌లో వెలసిన గంగమ్మ తెట్టురాయి వద్ద బుధవారం జాతర సంబరాలు మిన్నుముట్టాయి. ఆధ్యాత్మిక చింతన వెల్లివిరుస్తున్న పుణ్యక్షేత్రంలో ధార్మిక కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకుంటుంది. బుధవారం పానగల్ జాతరలో ఎటు చూసినా గుంపులు గుంపులుగా భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. జాతర సంబరాలను నిర్వహించటంలో కమిటి నిర్వాహకులు వారి సిబ్బంది ప్రణాళికా బద్దంగా వ్యవహారించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం సారెను అందించటం ప్రత్యేకతగా ఉంది. అయితే ఈ ఏడాది అలంకారాలు వేయి కళ్ల అయినా చాలవన్నట్లు ఆకట్టుకున్నాయి. పూల మాలల సోయగాలు వర్ణించనలవి కాదు. మంగళవారం రాత్రి స్థావరం వద్ద చక్కగా గంగమ్మ ఉత్సవ విగ్రహాన్ని అలంకరించారు. కన్నులు మిరుమిట్లు గొల్పు విధంగా అమ్మవారిని తీర్చి దిద్ది ముసుగు తీసి బలి సమర్పించారు. సాధారణంగా తిరుపతి జాతర తరువాత పానగల్‌లో జాతర నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో జాతరను నిర్వహించారు. గతంలో జాతరను వృద్ధ తరం నిర్వహించే వారు. ప్రస్తుతం జాతరను యువతరం నిర్వహిస్తున్నారు. దాంతో ఉత్సాహంతో పాటు భక్తి భావం వెల్లి విరుస్తుంది. మేళ తాళాలు,మంగళవాయిద్యాలతో అమ్మవారి ఊరేగింపు సాగింది. జాతర సందర్భంగా పానగల్‌లోని పొన్నాలమ్మగుడి వరకు రోడ్డుకిరువైపులా విద్యుత్ దీపాల తోరణాలతో ముస్తాబు చేశారు.

**స్థావరం వద్ద మొక్కులు తీర్చుకున్న భక్తులు:**

పానగల్ గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి పట్టణానికి చెందిన కమిటి అధ్యక్షుడు సారె ఉభయదారులుగా అందజేశారు. ఈ సారెతో అమ్మవారిని ముస్తాబు చేశారు. సప్పరాన్ని తయారుచేయుటకు నిర్వాహకులు తమిళనాడు నుంచి ప్రత్యేక నిపుణుల్ని రప్పించారు. అలాగే అమ్మవారిని స్థానికంగా ఉన్న ఆలయంలో స్వామి అమ్మవార్లను అలంకరించే రాజేష్ సలహాతో ముస్తాబు చేశారు. రాత్రంతా నిర్ణీత ప్రాంతాల్లో పర్యటింపజేసిన గంగమ్మను ఉదయం 8గంటల ప్రాంతంలో స్థావరమైన గంగమ్మ తెట్టురాయి వద్ద ప్రతిష్టించారు. ఇక్కడ భక్తులు భారీఎత్తున మొక్కులు తీర్చుకున్నారు. పలువురు వేయి కళ్ళదత్తల్ని నెత్తిన పెట్టుకొని మొక్కులు తీర్చుకోగా మరి కొందరు వేపాకు చీరలు ధరించి అమ్మవారి కృపా కటాక్షాలు ప్రసాదించాలని మొకరిల్లారు. జాతర సంబరాల నిర్వహణలో కమిటి గౌరవాధ్యక్షులు ఆర్కాటుముత్తు, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీధర్ యాదవ్,మధు, కోశాధికారి అత్తిరాల మోహన్, సహాయ కార్యదర్శులు అత్తిరాల శ్రీరాములు, బాలమురళి,కార్యవర్గ సభ్యులుపుణ్యం ఢిల్లికుమార్, మేకలసుధీర్, సుబ్రమణ్యం రెడ్డి పర్యవేక్షించారు. వార్డు మాజీ కౌన్సిలర్ ఆర్కాటు ముత్తు వారి సహచరులు జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

## విశ్వనేతగా గణుతికెక్కిన ప్రధాని మోడీ

### బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి దుష్యంత్‌కుమార్ గౌతమ్




బహిరంగ సభలో మాట్లాడుతున్న బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి దుష్యంత్‌కుమార్ గౌతమ్

**కావలి (నెల్లూరు), జూన్ 21 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడీ 9 ఏళ్ల సేవా సుపరిపాలన పట్ల ప్రపంచంలోనే విశ్వ లీడర్‌గా పేరు ప్రఖ్యాతలు గడించిన ఘనత మన ప్రధానిదేనని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి దుష్యంత్‌కుమార్ తెలిపారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి పట్టణం మున్సిపల్ క్రీడా మైదానంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ అధ్యక్షతన బుధవారం సాయంత్రం మోడీ 9 ఏళ్ల సుపరిపాలన పేదల సంక్షేమం మహాజన సంపర్క్ అభియాన్ బహిరంగ సభ జరిగింది. ఈ సభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. అమెరికాలో ఇటీవల జరిగిన సర్వేలో ప్రపంచ వ్యాప్తంగా 67 శాతం మంది ప్రజలు మన ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతు ఇచ్చి విశ్వ లీడర్‌గా గుర్తింపు పొందడం భారతదేశ ప్రజల గర్వకారణమన్నారు. నేడు ప్రపంచంలో టెర్రరిజం, తదితర సంఘటనలు ఎక్కడ జరిగినా మన ప్రధాని నరేంద్ర మోడీని సలహాలు, సంప్రదింపులు అడిగే స్థాయికి గుర్తింపు పొందారన్నారు. ఈ ఘనత నరేంద్ర మోడీతో పాటు 130 కోట్ల ప్రజలదన్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం విషయంలో శాంతి చర్చలే ఏకైక మార్గమని తేల్చి చెప్పిన మన ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. కాశ్మీర్‌లో ఎటువంటి అల్లర్లు, గందరగోళాలు లేకుండా 370 ఆర్టికల్‌ను రద్దు చేసి అక్కడ జాతీయ జెండాను ఎగురవేసిన ఘనత మోడీకి దక్కిందన్నారు. కాశ్మీర్‌లో టెర్రరిజాన్ని అణిచివేసి జనజీవన ప్రశాంతతకు చర్యలు చేపట్టారన్నారు. 2014 ముందు రైల్వేలో ఎదుగుబొదుగు లేకుండాపోయిందన్నారు. మోడీ 9 ఏళ్ల పాలనలో రైల్వేలో ఊహించని అభివృద్ధి జరిగిందన్నారు. పాకిస్థాన్ టెర్రరిజానికి అడ్డుకట్ట వేసిన ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.

ప్రపంచమంతా ఒకటే కుటుంబంగా మోడీ భావించి కరోనా సమయంలో మన దేశ సురక్షితకు వాక్సిన్ తెప్పించి ప్రజలకు అందజేసిన ఘనత దక్కిందన్నారు. అమెరికా, జపాన్ దేశాలకు కూడా వాక్సిన్‌ను ఉచితంగా పంపిన ఘనత మోడీదేనన్నారు. ప్రధాని మోడీ నాలుగు గంటలు మాత్రమే విశ్రాంతి తీసుకుంటూ మిగిలిన 20 గంటలు భారతదేశ ప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్నారన్నారు. యుపిఎ ప్రభుత్వ హయాంలో అంతా అవినీతిమయమన్నారు. ఈ సభలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, బిజెపి జాతీయ, రాష్ట్ర నేతలు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, కాకు విజయలక్ష్మి,సురేంద్రరెడ్డి, కందుకూరి వెంకట సత్యనారాయణ, కోలా ఆనంద్, కమల, బిజెపి జిల్లా అధ్యక్షులు భరత్‌కుమార్ యాదవ్, తదితర నేతలు పాల్గొన్నారు. ఈ బహిరంగ సభ జనంతో కిక్కిరిసిపోవడంతో జాతీయ, రాష్ట్ర బిజెపి నేతల ప్రశంసల్ని బిజెపి జిల్లా అధ్యక్షులు భరత్‌కుమార్ యాదవ్ అందు కోవడం చర్చనీయాంశమైంది. ఈ సభలో దుష్యంత్‌కుమార్ గౌతమ్, సోము వీర్రాజు, భరత్‌కుమార్ యాదవ్‌లను గజమాలతో సత్కరించారు.

## శ్రీవాణి ట్రస్ట్ నిధుల ఆరోపణలపై దైవసన్నిధిలో ప్రమాణానికి రండి

### బోర్డు సభ్యుడు పోకల



**తిరుమల,జూన్ 21ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవాణి ట్రస్ట్ దర్శన టిక్కెట్లపై ఆరోపణలు చేస్తున్న వాళ్ళు ఎవరైనా దైవ సన్నిధిలో ప్రమాణానికి సిద్ధమా అంటూ బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్ సవాల్ విసిరారు. ప్రతిపైసాకు ఆధారాలున్నాయి. టిటిడి ఇఒ ధర్మారెడ్డి ఆధ్వర్యంలో ఈ ట్రస్ట్ నడుస్తుంది. ఆరోపణలు చేసేవాళ్లు ఆలయ మహాద్వారం వద్ద ప్రమాణానికి సిద్దంగా రావాలని, లేకుంటే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శ్రీవాణి ట్రస్ట్‌కుప్రత్యేకంగా బ్యాంకు అకౌంట్‌ఉందని, అందులోనే విరాళాలు జమ అవుతాయన్నారు . టిటిడి నుంచి ఒకరూపాయి కూడాపక్కదారి పట్టించే ప్రసక్తేలేదని వివరించారు. శ్రీవాణితో బాటు ఇతర ఏ ట్రస్టుల్లో అయినా అవినీతి జరుగుతోందనే అనుమానం ఉంటే ఎవరైనా వివరాలు తెలుసుకోవచ్చున్నారు. శ్రీవాణి ట్రస్ట్ నిధులు, ఈ నిధులతో నిర్మిస్తున్న, నిర్మించిన, నిర్మించబోయే ఆలయాల వివరాలు పూర్తిగా టిటిడి వెల్లడిస్తున్నా, కొందరు పదేపదే ఆరోపణలు చేయడం శోచనీయమన్నారు.

## మోడల్ స్కూళ్లలో ఆరో తరగతి ప్రవేశ పరీక్షా ఫలితాలు విడుదల

**విజయవాడ,జూన్21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మోడల్ స్కూళ్ల (ఏపీఎంఎస్) ఆరో తరగతి ప్రవేశాలకు నిర్వహించిన పరీక్షా ఫలితాలు (ఏపీ ఎమ్‌సెట్) విడుదలయ్యాయి. 2023-24 విద్యా సంవత్సరంలో ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతి (ఆంగ్ల మాధ్యమం)లో ప్రవేశాల కోసం జూన్ 11న పరీక్ష నిర్వహించింది. తాజా అధికారులు ఈ పరీక్ష ఫలితాలను ప్రకటించారు. ఈ పరీక్షల్లో విద్యార్దులు ప్రతిభ, రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పరిగణనలోకి తీసుకుని సీట్లు కేటాయిస్తారు. ఈ పరీక్షల్లో ఎంపికైన అభ్యర్దులకు త్వరలోనే కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని అధికారులు వెల్లడించారు. కేవలం 10రోజుల వ్యవధిలో ఏపీఎంఎస్ ఆరో తరగతి ప్రవేశ పరీక్షలను నిర్వహించారు.



## 'శ్రీనివాసకల్యాణం ప్రాజెక్టు' సేవలు విస్తృతం

### కోమలమ్మ సత్రంలో నూతన ప్రాంగణం

**తిరుమల,జూన్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమలతిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీనివాస కల్యాణం,వైభవోత్సవాల ప్రాజెక్ట్ సేవలు మరింత విస్తృతం చేసే దిశలో భాగంగా నూతన ప్రాంగణంలోకి కార్యాలయాలు మార్పుజరిగాయి. ఈ రెండు ప్రాజెక్టులను బుధవారం ఉదయం తిరుపతిలోని టిటిడికి చెందిన భవనం కోమలమ్మ సత్రం ప్రాగణంలోకి మార్చారు. టిటిడి జెఇఒ సదాభార్గవి కోమలమ్మ సత్రంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి కార్యాలయాన్ని ప్రారంభించారు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బా రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి సూచనలమేరకు 1.5 ఎకరాల విస్తీర్ణంలోని కోమలమ్మ సత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం కల్పించేందుకు శ్రీశ్రీనివాస కల్యాణం ప్రాజెక్ట్‌లోని స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఇక్కడ ఉంచి నిత్యపూజ, కైంకర్యాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశం నలుమూలల నిర్వహించే శ్రీవారి కల్యాణం, వైభోత్సవాలకు ఇక్కడి నుండే ఉత్సవర్లను తీసుకువెళ్ళనున్నట్లు ఆమె తెలిపారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలలో పంచమి తీర్థం రోజున శ్రీవారి ఆలయం నుండి అమ్మవారికి తీసుకువచ్చే సారెను కోమలమ్మ సత్రంలో ఉంచి పూజలు నిర్వహిస్తారన్నారు. ఈ పూజా కార్యక్రమంలో దాస సాహిత్య ప్రాజెక్ట్ ప్రత్యేకాధికారి ఆనందతీర్థాచార్యులు, విజిఒమనోహర్, డిపిపి కార్యక్రమాధికారి రాజగోపాలరావు, డిపిపి కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసులు, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, అధికారులు,అర్చకులు పాల్గొన్నారు.

## మొదటి ఘాట్‌లో లోయలో పడిన పోలీసువాహనం

### నలుగురు ఎపిఎస్‌పి పోలీసులకు గాయాలు



**తిరుమల,జూన్ 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుంచి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో మళ్లీ ప్రమాదం జరిగిపోయింది. ఈ సారి బుధవారం మధ్యాహ్నం ఏకంగా పోలీసులు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి సమీపంలోని లోయలోకి దూసుకెళ్లింది. అదృష్టవశాత్తు మొదటిఘాట్‌లో 58వ మలుపు వద్ద ఈ ప్రమాదం జరగడంతో పెద్ద ప్రమాదం తప్పింది. కొంచెం ముందుకు వచ్చి ఉన్నా పోలీసువాహనం పెనుప్రమాదంలో చిక్కుకునేది. తిరుమలలో విధులు నిర్వహించుకుని తిరుపతికి నలుగురు ఏపిఎస్‌పి పోలీసులు వాహనంలో దిగుతున్నారు. 58వ మలుపువద్ద వాహనం అదుపుతప్పి చిన్నపాటిలోయలోకి దూసుకెళ్లింది.

దీంతో నలుగురు ఏపిఎస్‌పి కానిస్టేబుళ్లు పెద్ద ప్రమాదం నుంచి బయటపడి స్వల్పగాయాలకు గురయ్యారు. ప్రమాదం విషయం తెలియగానే తిరుమల విజిలెన్స్,ట్రాఫిక్ పోలీసులు సంఘటనాస్థలికి చేరుకున్నారు. క్షతగాత్రులైన ఏపిఎస్‌సి పోలీసులను తిరుమల అశ్వనీకి తరలించారు. వీరంతా తిరుమలలో ఆలయం ప్రాంతంలో విధులు ముగించుకుని తిరుపతికి దిగుతుండగా ఈసంఘటన జరిగింది.

## యోగా సాధనతో శారీరక మానసిక ఆరోగ్యం

### ఆస్థానమండపంలో ఐటిబిపి బెటాలియన్‌తో అందరికీయోగా



**తిరుమల, జూన్ 21ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యజీవితంలో యోగా సాధన చేసి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందాలని ఐటిబిపి ఇన్స్పెక్టర్ వైవి రెడ్డి సూచించారు. బుధవారం భారత ప్రభుత్వ హోంశాఖ పరిధిలోని ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్ ఫోర్స్ ఆధ్వర్యంలో తిరుమల ఆస్థాన మండపంలో యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 45 నిమిషాల పాటు యోగాచేయడం ద్వారా శారీరకంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు అందరికీ యోగా కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహించామని తెలి పారు. అంతకుముందు ఐటిబిటి యోగా శిక్షకులు యోగాసనాలు చేసి అవగాహన కల్పించారు.

## వ్యాయామాలలో యోగాది ప్రథమ స్థానం

### రైల్వేలో ఘనంగా 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

**గుంతకల్లు రైల్వే, జూన్ 21 ప్రభాతవార్త :** మనిషి శరీరం చేయగలిగే వ్యాయామాలలో అంత్యంత కీలకమైన వ్యాయాయం యోగా సాధనదే ప్రథమ స్థానం అని వక్తలు పేర్కొన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం ఏటా జూన్ 21న ఘనంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. స్థానిక రైల్వే క్రీడా మైదానంలో బుధవారం రైల్వే పర్సనల్ బ్రాంచి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఆడంబరంగా నిర్వహించారు. స్థానిక ప్రథమ శ్రేణి జ్యూడిషియల్ న్యాయమూర్తి జి.మంజుల, అదనపు డిఆర్‌ఎం సుధాకర్, సీనియర్ డిపిఓ జయశంకర్‌చౌహాన్, రైల్వే ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ బి.మధుసూధన్‌రావు, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు, యోగా మాస్టారు మునుస్వామి తదితరులు మాట్లాడుతూ.. యోగ అంటే వ్యాయామ సాధనాల సమహారాల ఆధ్యాత్మిక రూపం అన్నారు. మనిషజ శరీరానికి, మెదడుకి మధ్య ఏకత్వాన్ని, సంయోగాన్ని కుదిర్చే సునితశితమైన శాస్త్రీయమే యోగా అని, ఆరోగ్యకరమైన జీవన ప్రక్రియ కళ యోగా అని పేర్కొంటూ, యోగా సాధన ద్వారా వ్యక్తి చేతనకీ, విశ్వ చైతన్యానికి మనిషజకి, ప్రకృతికి మధ్య సమన్వయం సిద్ధిస్తోందన్నారు. తద్వారా అనేక దీర్ఘకాలిక వ్యాధులు నయమవుతాయని, ముఖ్యంగా శ్వాసకోస సమస్యలు తగ్గుతాయన్నారు.

యోగా సాధన ద్వారా శరీరంలో నిరోటోనిన్ ధాతువు అభివృద్ధి చెంది మెదడులోని న్యూరో ట్రాన్స్ మిషన్ క్రమబద్ధీకరణ జరిగి, శరీరంలోని నాడీ శక్తి కేంద్రాల్లో ధనాత్మక శక్తిని నింపడంలో యోగా సాధన అనేక దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలను నియంత్రిస్తోంది అన్నారు. కార్యక్రమంలో రైల్వేకి చెందిన సంబంధిత ఉన్నతాధికారులు, సిబ్బంది, రైల్వే ఉన్నత పాఠశాల, పద్మావతి ఆసుపత్రి సిబ్బంది, పారా మెడికల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


**VIZIANAGARAM MUNICIPAL CORPORATION**

e-Proc.Short/NIT No.456/07/E/TO/2023-24, Dt.19-06-2023/Dt.20-06-2023

CC Drains, Roads, Culverts, Mollamamba statue, Community toilets, Horizontal split casing pumps with motors & Manning,O&M of HWW etc., under BPS, General funds & GGMP.

| | | |
|---|---|---|
| Approx. No.of works & Est.cost | 39 Works, Rs.162.58 Lakhs. | 18 Works, Rs.315.46 Lakhs. |
| Download start date & time | 22-06-2023 from 3.30 P.M. | 24-06-2023 from 3.30 P.M. |
| Download end date & time | 30-06-2023 upto 3.30 P.M. | 10-07-2023 upto 3.30 P.M. |
| Bid Submission Closing Date&Time | 30-06-2023 upto 4.00 P.M. | 10-07-2023 upto 4.00 P.M. |
| Bid opening date & time | 30-06-2023 after 4.30 P.M. | 10-07-2023 after 4.30 P.M. |

Contact Nos.9849906481, 9849908296.
Further details can be seen at www.apeprocurement.gov.in.

COMMISSIONER

వార్త

నువ్వు చూసినదాంట్లో సగం నమ్ము, విన్న దానిని దేనినీ నమ్మవద్దు.

- దీనా ములాక్ క్రాక్

# ఎన్నాళ్లీ చిలక జోస్యం?

రూపం, వేషం, భావంకంటే చెప్పేమాటలు ఎంతవరకు విశ్వసనీయంగా ఉంటాయో దాన్నిబట్టి వ్యక్తులపై కానీ, సంస్థలపైకానీ నమ్మకం విశ్వాసం ఏర్పడి అభిమానం పెరిగి అనుకరణీయంగా అవుతాయి. బాధ్యతలు పెరిగే కొద్దీ మాటలకు విలువ పెరుగుతుంది.సంస్థలైతే మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. కోట్లాది రైతాంగ కుటుంబాల జీవనోపాధికి సంబంధించిన వాతావరణ పరిశీలన కేంద్రం ఎందుకోఏమోకానీ సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నది. కోట్లాది మందిరైతులను తప్పుతోవ పట్టించడానికి కావాలని తప్పుడు సమాచారం ఇస్తున్నారని చెప్పడంలేదు. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా రైతులకు మాత్రం సరైనసమాచారం ఇవ్వడంలో విఫలమవుతున్న మాట వాస్తవం.ప్రజల్లో వాతావరణ శాఖ అంచనాలపట్ల రానురాను నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి. ఎంతో అనుభవజ్ఞులైన నిపుణులు, మరెంతో సాంకేతిక పరిజ్ఞానం ఉందని చెప్పుకుంటూ సరైన సమాచారం ఎందుకు ఇవ్వలేకపోతున్నారనేది సామాన్యులను వేధిస్తున్న ప్రశ్న. ఈ యేడాది సకాలంలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఎంతోముందుగానే అంచనాలు వేసింది. కానీ రోహిణికార్తెతో ఆరంభం కావాల్సిన వానా కాలం వర్షాల జాడలేకపోవడంతో ఈసారి మృగశిర కార్తె పూర్తికావస్తున్న దశలో వానలు తెలుగు రాష్ట్రాలను తాకు తున్నాయి. కర్ణాటక, ఎపి సరిహద్దుల్లో తిష్టవేసిన నైరుతి రుతుపవనాల కదలిక ప్రారంభమైందని గురువారం తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. నైరుతి రుతుపవనాలు ఆలస్యంగానైనా ప్రవేశించినా ఏమేరకు వర్షపాతం అంది స్తాయో చెప్పలేని పరిస్థితి. వాస్తవంగా ఈ యేడాది మే చివరివారంలో రుతుపవనాలు కేరళ రాష్ట్రంలోకి ప్రవేశించి జూన్ మొదటి వారంలో తెలుగురాష్ట్రాల్లోకి ప్రవేశిస్తాయనే అంచనాలు తలకిందులయ్యాయి. ఇక్కడ మరో విషయం పంచాంగ కర్తలు ,మరికొందరు వేదపండితులు కూడా మొన్న ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం చేస్తూ ఈసారి మంచివర్షాలు కురుస్తాయని సెలవిచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణ కార్యక్రమం లో పోటీపడి పాలకులను పొగడ్తలతో ఆకాశానికి ఎత్తడమే కాదు వారి నాయకత్వంలో నెలకు మూడు వానలు కురుస్తాయని, సుభిక్షంగా వర్ధిల్లుతుందని సెలవిచ్చారు. పంచాంగాల మీద చాలామందికి విశ్వాసం ఉండకపోవచ్చు. అందుకు వారికి ఉండే కారణాలు వారికి ఉన్నాయి. కానీ వందలాది కోట్ల రూపాయలు వెచ్చించి నిర్వహిస్తున్న వాతావరణ పరిశీలన కేంద్రాల మాటేమిటి? సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందామని చెప్పుకుంటున్న ఈ దశలో వర్షాలను సృష్టించి కురిపించలేకపోతే పోయారు కానీ ఎప్పుడు వస్తాయో అంచనా వేయలేని పరిస్థితుల్లో ఉన్నట్లు ఎన్నోసార్లు బయటపడింది. అమెరికా వంటి దేశాల్లో వాస్తవానికి అత్యంత చేరువగా వాతావరణాన్ని అంచనా వేయగలుగుతున్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వింబుల్డన్ టెన్నీస్ క్రీడలగురించి అక్కడ వర్షాలుఎప్పుడు కురుస్తాయో ఎంతోముందుగా వాస్తవానికి చేరువగా అంచనాలు వేయగలుగుతున్నారు. భారత్‌లో మాత్రం ఈ పరిస్థితి ఎందుకు వస్తుందో సామాన్యులకు అంతుచిక్కని ప్రశ్నగా తయారైంది. భారత్ వాతావరణ పరిశోధనకు సుదీర్ఘమైన చరిత్రఉంది. కోల్‌కత్తా నగరాన్ని వరదలు ముంచెత్తి తీవ్రమైన నష్టం కలిగించడంతో ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఆందోళనచెంది అల్పపీడనాలు, వాయుగుండాలు, తుఫాన్‌లు, వరదలు, ఎండలతోపాటు రుతుపవనాలు, వర్షపాతాలు వంటి సమాచారాన్ని ముందుగా సేకరించి అటు ప్రభుత్వాన్ని, ఇటు ప్రజలను హెచ్చరించడా నికి 1875లో కోల్‌కత్తా కేంద్రంగా వాతావరణ పరిశీలన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత అంచెలంచెలుగా అభివృద్ధిచెంది శాఖోపశాఖలుగా విస్తరించింది. ఇందుకోసం యేటా వందలాదికోట్లు వెచ్చిస్తున్నారు.అయితే అందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు సమకూర్చడంలో పాలకులు శ్రద్ధచూపడం లేదనేది కొందరు శాస్త్రజ్ఞుల ఆవేదన. మనదేశానికి సంబంధించి నైరుతి, ఈశాన్య రుతుపవనాలతోపాటు వాయువ్యరుతుపవనాలు కూడా వర్షాలు ఇస్తాయి. తెలుగు రాష్ట్రాలతోపాటు అధికరాష్ట్రాలు నైరుతి ఈశాన్య రుతుపవనాల మీదనే ఆధారపడి ఉంటా యి. తెలంగాణ వరకు జూన్ నుంచి సెప్టెంబరు వరకు నైరుతి రుతుపవనాల మీదనే రైతులు ఆధారపడతారు. అయితే ఈకాలంలోనే ఐదారు అల్పపీడనాలు, వాయు గుండాలు ఏర్పడి వర్షాలు వస్తాయి.అందులో కొన్ని తుఫాన్లుగా మారి భారీ వర్షాలను కురిపిస్తాయి. ఈసారి నైరుతి రుతుపవనాలు ఆలస్యంకావడంతో ఆ ప్రభావం రైతులపై కొంతమేరకు పడింది. వేసిన కొద్దిపాటి మెట్ట పంటలు దెబ్బతిన్నాయి. దీనికితోడు అకాల వర్షాలు కూడా రైతులకు ఇటీవల కాలంలో తీవ్రనష్టం చేకూరుస్తున్నాయి. ఎవరెన్ని చెప్పినా రైతుల్లో మాత్రం వాతావరణ శాస్త్రజ్ఞుల మాటలపై నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి. ఇప్పటికే దేశంలో అధిక శాతం జనాభా వ్యవసాయం మీదనే ఆధారపడి ఉంది. ఏదో కాకిలెక్కలు చెప్తున్నారనే అపవాదు మూటగట్టుకుంటున్నారు. వ్యవసాయానికి మూలాధారమైన ఈ వాతావరణ పరిశోధన, పరిశీలనపై పాలకులు దృష్టి పెట్టాలి. రుతుపవనాల గమనాన్ని, వర్షపాతాలను ఖచ్చితంగా అంచనా వేయగల శాస్త్ర పరిజ్ఞానాన్ని, పరికరాలను శాస్త్రజ్ఞులకు అందుబాటులోకి తేవాలి. అంతేకానీ ఇదిగో అదిగో అంటూ కాకిలెక్కలతో రైతుల జీవితాలతో ఆటలాడుకోవడం ఏమాత్రం సమంజసంకాదు.

యాచన వల్ల మానవుడు అల్పుడౌతాడు. బలి చక్రవర్తిని యాచించడానికి విష్ణుమూర్తి వామనుడు కావలసివచ్చింది.



రామకృష్ణ పరమహంస

ఎదురుగా నీకు భయపడినవాడు చాటుగా నిన్ను అసహ్యించుకుంటాడు.



థామస్ ఫుల్లర్

## ప్రజావాక్కు



### క్షీణిస్తున్న శాంతి భద్రతలు!

రాష్ట్ర పాలనా రాజధానిగా విశాఖపట్టణాన్ని రాష్ట్ర పాలకులు ప్రచారం చేసుకుంటున్న నేపథ్యంలో అధికార పార్టీకే చెందిన విశాఖ పార్లమెంట్ సభ్యుని కుటుంబ సభ్యులు కిడ్నాప్‌కు గురికావడం, ఆ దరిమిలా సదరు పార్లమెంటు సభ్యుడు తన వ్యాపార కార్యకలాపాలను విశాఖలో ముగించి హైదరాబాద్‌కు తరలుతున్నట్లు ప్రకటించారు. చాలాకాలం నుంచి నరసాపురం పార్లమెంటుసభ్యులు రఘురామకృష్ణంరాజు ప్రాణహాని భయంతో ఢిల్లీలోనే తలదాచుకుంటున్నారు. ఈవిధంగా పార్లమెంటు సభ్యులకే రక్షణ లేకుంటే రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఊహించుకోవచ్చు. ఇప్పటికే వివిధ వర్గాల ప్రజలు పొట్టకూటి కోసం, వ్యాపార కార్యకలాపాల కోసం పెద్దఎత్తున రాష్ట్రంనుంచి తరలిపోతున్నారు. అ

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### రైతుల సమస్యలను తీర్చాలి

రైతులు పండించిన ఆహార ధాన్యాలకు మద్దతు ధర విషయంలో యేటా ప్రభుత్వానికి, రైతాంగానికి వివాదం తలెత్తుతోంది. ఈ యేడాది రాజకీయ కారణాల వలన కొద్ది రోజుల క్రితం వరి, వాణిజ్య పంటల మద్దతు ధరను పెంచుతున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే పెరిగిన పెట్టుబడి వ్యయంతో పోలిస్తే ప్రభుత్వం పెంచిన మద్దతు ధర ఏపాటిదంటూ రైతులు పెదవి విరిచారు. పారిశ్రామిక ఉత్పత్తుల విషయంలో ప్రభుత్వంఎప్పటికప్పుడు పారిశ్రామికవేత్తల డిమాండ్లను అంగీకరిస్తోందనీ,వ్యవసాయదారుల విషయంలో అన్యాయం చేస్తోందని రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వరిసాగు వ్యయం ఎకరానికి 38వేల రూపాయలు అవుతుండగా, కేంద్రం ప్రకటించిన మద్దతు ధర 22 వందల రూపాయలు ఏమాత్రం సరిపోదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పక్షుల దాహం తీర్చుదాం

ఎండాకాలం ముగిసినా ఇంకా ఎండలు దంచికొడుతున్నాయి.జూన్ మూడోవారంలో కూడా ఎండలు మరీ విపరీతంగాఉన్నాయి.ఫలితంగా భూమిమీద అనేక జీవరాసులు దాహానికి ఆహారానికి తల్లడిల్లుతున్నాయి. ఈ క్రమంలో సంఘజీవిగా మనిషి పక్షుల దాహం, ఆకలి తీర్చేందుకు తనవంతు బాధ్యతను నిర్వర్తించాలి. ఎవరి ఇంటి దగ్గర వారు పక్షుల కోసం నీటి పాత్రల్ని ఏర్పాటు చేసి తిండి గింజల్ని చల్లి వాటి దాహం, ఆకలి తీర్చండి.

- ముక్కుపల్లిసాగర్, సిద్ధిపేటజిల్లా

### భద్రతా మండలిని విస్తరించాలి

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కేవలం ఐదు దేశాలను మాత్రమే శాశ్వత సభ్యదేశాలుగా ప్రకటించి వాటికి వీటో అధికారాన్ని ఇవ్వడం జరిగింది. ఈ అధికారంతో ఈ దేశాలు ప్రపంచాన్నే శాసించాలని చూస్తున్నాయి. న్యూక్లియర్ టెస్టులు కూడా ఈ సూపర్ పవర్ దేశాలు చేసుకోవచ్చు. కానీ మిగతా దేశాల వద్ద అణుఆయుధాలు ఉండకూడదు. వీటితోపాటు పది తాత్కాలిక సభ్య దేశాలుకూడా ఉంటాయి.వాటికి వీటో అధికారంఉండదు.కేవలం నామమాత్రంగానే తాత్కాలిక దేశాలు వ్యవహరిస్తాయి. సభ్య దేశాలు చేసే తీర్మానాలను వీటో అధికారం గల దేశాలుతమకి అనుకూలంగా లేకపోతే అడ్డుకుంటున్నాయి. ఒక్క దేశం తిరస్కరించినా ఆ తీర్మానం చెల్లదు. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్, జపాన్, జర్మనీ, బ్రెజిల్ దేశాలు జి-4 కూటమిగా ఏర్పడ్డాయి. వీటి చేరికను వ్యతిరేకిస్తూ కొన్ని దేశాలు కాఫీ క్లబ్ కూటమిగా ఏర్పడ్డాయి.

-చింతమేకల నరేంద్ర, సత్యసాయిజిల్లా

### సాగునీరు పారేదెలా?

విత్తనాలు, నారుమళ్లలేకుండా,ముందుగానే సాగునీరు విడుదలచేసి అదేదో పెద్ద ఘనకార్యంగా అమాత్యులు భావిస్తున్నారు. మరల మరమ్మత్తులు, వర్షాలు వెనకాడడంతో నీటి విడుదలనిలుపుచేశారు.ఎప్పుడు,ఎంతనీరు వదులుతారో తెలియదు. చెప్పరు. గతనాలుగు సంవత్సరాలుగా పెద్ద పెద్ద జలాశయాలు మొదలుకొని పంటకాలువల వరకు ఎటువంటి మరమ్మత్తులకు నోచుకోక శిథిలావస్థకు చేరుకున్నాయి. ముఖ్యంగా డెల్టాలో కాలువల లాకులు, షట్టర్లు తుప్పుపట్టి పనిచేయడం లేదు. డ్రెయిన్లు, కాలువలు వ్యర్థ పదార్థాలతో నిండిపోయి పంట పొలాలకు సాగునీరు పారే పరిస్థితి లేదు. పాలకులు ఆర్భాటపు ప్రకటనలు తప్పిస్తే క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితి ఏమిటో విచారణ చేయడం లేదు. ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వల్ల రైతులను మరిన్ని ఇబ్బందులకు గురి చేస్తుంది.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పదవుల గౌరవం పోతుంది!

రాష్ట్రంలో మంత్రులు మాట్లాడుతున్న భాష రాయడానికి, ఉచ్ఛరించడానికి కూడా అనువుగా లేదు. వీరికి సభ్య సమాజం మన గురించి ఏమనుకుంటారో అన్న ఇంగితజ్ఞానం పూర్తిగా లోపించింది. టివిలు వీక్షించాలన్నా, ప్రతికలు చదవాలన్నా ఒకటికి రెండుసార్లు ఆలోచించవలసిన దుస్థితి నెలకొంది. విద్యావంతులు కుసంస్కారులు ప్రజాప్రతినిధులు కాకుండా అప్రమత్తం చేయాలి.

-కె.రామయ్య, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆహార కల్తీని కట్టడి చేయలేమా?

ఆహార నాణ్యత ప్రమాణా లపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో విస్తృతంగా అవగాహన, చైతన్య కార్యక్రమాలు చేపట్టాలి. తనిఖీలు తూతూ మంత్రంగా కాకుండా కల్తీకి పాల్పడిన వ్యాపారులపై కఠిన శిక్షలు పడేలా చేయాలి. అలాంటప్పుడే ఇంకొకరు కల్తీకి పాల్పడకుండా ఉంటారు. రాష్ట్ర వ్యాప్తంగా నడపబడుతున్న ఆహార పదార్థాల సంస్థలైన స్టార్ హోటల్ నుండి రోడ్ల వెంట కూడళ్లలో పెట్టుకునే సంచార బండ్ల వరకు అన్నింటికి సంబంధిత శాఖ లైసెన్సులు, అనుమతులు తీసుకునేలా చూడాలి. లైసెన్సులు లేనివాటిపై ఫైన్లువేసి అన్నిం టిని క్రమబద్ధీకరించాలి. అప్పుడే వ్యాపారులకు భరోసా, విని యోగదారులకు భద్రత కలిపిస్తూ, కల్తీని కట్టడి చేయవచ్చు. వినియోగదారులు కూడా ఇంటి ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. కోటి విద్యలు కూటికోసమే కదా. ఆ కూడే కల్తీదని తెలిసి తినడమెందుకు? ఇదేం చేటుకాలం. ప్రభుత్వాలు ఆహార భద్రత, నాణ్యతకు భరోసా కల్పించాలి.



మేకిరి దామోదర్

మనిషిని నాశనం చేసేది అతని బుద్ధి. అందులో ఉద్భవించే ఆలోచనలే. శత్రువులు కానేకాదు. నాలుకకు ఇష్టమైన ఆహారం కాకుండా శరీరానికి అవసరమైన బలవర్ధకమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. కానీ నేడు మనిషి ఉరుకులు పరుగుల జీవితం మూలంగా రెడీమేడ్ బయటి ఆహారానికి అలవాటు పడిపోవడంతో ఆ ఆహారానికి గిరాకీ పెరిగిపోతుంది. మహానగరాలు, పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా ఆహార పదార్థాల విక్రయాలు భారీగా పెరిగిపోయాయి. ఎంతగా పెరిగిపోయాయి అంటే అడుగడుగునా రహదారుల వెంట ఎక్కడ పడితే అక్కడ బిరియాని, ఫాస్ట్‌ఫుడ్, టిఫిన్ సెంటర్లు, బార్ల ముందు తినుబండారాల సెంటర్లతో వినియోగదారులకు ఎలాంటి శ్రమ, ప్రయాస లేకుండా డబ్బులు పడేస్తే రెడీమేడ్‌గా తయారైన ఆహారాన్ని రాత్రి పగలు అనే తేడా లేకుండా అందిస్తున్నాయి. వినియోగదారులు అది కల్తీదని తెలిసో, తెలియకో మొత్తం మీద తింటున్నారు. ఈ తయారీదారులు ఏ జీవనోపాధి లేకపోవడంతో వినియోగదారుల విపరీతజిహ్వా చాపల్యం (నాలుక రుచి) కోరికల మేరకు అందిస్తున్నారు. ఇది ఇలాఉంటే మహానగరాలు, పట్టణాల ప్రజానీకం నిత్యం ఇంట్లో వంటలకు స్వస్తిపలికి ఉదయం టిఫిన్లు, సాయంత్రం మందు రాయుళ్లకు వేడి వేడి బజ్జీలు, మిర్చీలు, గారెలు, తదితర జంక్‌ఫుడ్, వెజ్, నాన్‌వెజ్, ఫాస్ట్‌ఫుడ్లతో కాలం వెళ్లదీస్తున్నారు. వీకెండ్ పార్టీల పేరిట కుటుంబ సమేతంగా రెస్టారెంట్లు జనాలతో కిటకిటలాడుతున్నాయి. ఇంతగా ప్రజలు ఆహారం కోసం ఇంట్లో తయారు చేసుకోకుండా రెడీమేడ్ స్పైసీ జిహ్వా చాపల్యం (నాలుక రుచి) కోసం నాణ్యతను పట్టించుకోకుండా ఆహారానికి అలవాటుపడుతూ ఈ విక్రయ కేంద్రాల వద్ద నిలబడి బార్లు కడుతుంటే, పొట్ట గడవడం కోసం ఈ వ్యాపారం చేస్తున్న వారు కొందరైతే వినియోగదారుల కోరికలే వ్యాపారంగా ఎంచుకొని ఆహార భద్రతకు, ప్రజల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తూ పొట్ట కొడుతున్న వారు ఉన్నారు. పాలకులకు ప్రజారోగ్యంపై, వినియోగదారులకు ఆహార పదార్థాల నాణ్యత ప్రమాణాల మీద కనీస స్పృహ లేకుండాపోతుంది. బతుకుతెరువు కోసం వ్యాపారం చేసుకోవచ్చు. కానీ ఏ వ్యాపారం చేయాలన్నా ఆ పరిధిలోని సంబంధిత ప్రభుత్వ కార్యాలయాల వద్ద లైసెన్సులు, అనుమతులు తీసుకోవాలి. అంతేకాదు మరీ ఆహార పదార్థాల తయారీలో కల్తీలేని నాణ్యమైన ఆహారాన్ని వినియోగదారులకు అందించాల్సిన బాధ్యత ఆహార పదార్థాల వ్యాపారస్తులపై మెండుగా ఉంది. అలాగే వినియోగదారులకు పాలకులు ఆహార భద్రతను కల్పిస్తూ, కల్తీ ముప్పు నుండి ప్రజల ప్రాణాలు కాపాడవలసిన బాధ్యత ఉంది. ఒకవైపు వాతావరణంలో కాలుష్య కారకాలు పెరిగిపోయి ప్రజారోగ్యం గాలిలో దీపంగా మారింది. మరోవైపు పాలకుల ఉదాసీనత, వినియోగదారుల విచ్చలవిడి రెడీమేడ్ ఫుడ్‌కు అలవాటుపడుతున్న తీరుతో కట్టడిలేని కల్తీ శృతిమించిపోయి ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే విధంగా వ్యాపారస్తులు తెగబడుతున్నారు. ఆహార పదార్థాల తయారీలో నిలువలో, ప్యాకింగ్లో, వాటిలో వాడే నూనెలు, కారంపొడి, పిండి పదార్థాలు, పసుపు, మసాలా లాంటి వాటిలో కల్తీ కరాళనృత్యం చేస్తుంది. అధికారులు నిబంధనలకు పాతరేస్తూ నామమాత్రపు తనిఖీలు, పరిశీలించకుండానే లైసెన్సులు ఇవ్వడాలు జరుగుతుంది. లైసెన్సు లేకుండా నడుస్తున్న ఆహారపదార్థాల వ్యాపారం జోరును ఆపలేని పాలకుల కళ్లు ఉండీ



చూడలేని విధానాలతో కల్తీ ఆహార పదార్థాలు ఎక్కడపడితే అక్కడ దర్శనమిస్తున్నాయి. సోమరితనం, అమాయకత్వం, ఆరోగ్యంపై నిర్లక్ష్యంతో మూడించుల నాలుక రుచికి బానిసలై ప్రజలు కుమ్మేస్తున్నారు. పోనీ అవి తినేవారికైనా ఆహార పదార్థాల నాణ్యత గురించి తెలుసుకోవాలనే ధ్యాస లేదు. ఎందుకంటే వాళ్లకు అంత సమయం లేదు. ఆరోగ్యం మీద శ్రద్ధ లేదు. ఉంటే ఇంట్లోనే తయారు చేసుకునేవారు కదా! ఆహార భద్రత ప్రమాణాల ప్రాధికార సంస్థ ఫుడ్ సేఫ్టీ అండ్‌స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ)వారు ఆహార భద్రతకు సంబంధించి మనదేశంలోని రాష్ట్రాలకు ఇటీవల ఇచ్చిన ర్యాంకులు ఇలా ఉన్నాయి. తెలంగాణ 15, ఆంధ్రప్రదేశ్ 17వ స్థానంలో నిలిచాయి. దీనికి కారణం మన రాష్ట్రంలో ఎలాంటి అనుమతులు, లైసెన్సులు లేకుండానే ఆహార పదార్థాలను విక్రయిస్తున్న సంస్థలైన హోటళ్లు, రెస్టారెంట్లు, తినుబండార విక్రయ కేంద్రాలు. అవి కూడళ్లలో రహదారుల పొడవునా ఉన్న బిరియాని, ఫాస్ట్‌ఫుడ్, పానీపూరి, బజ్జీల బళ్లు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఆ మేరకు తనిఖీ వ్యవస్థను ప్రభుత్వం బలోపేతం చేయలేకపోవడంతో ఆహార కల్తీకి కట్టడి లేకుండాపోతుంది. 2021-22 సంవత్సరంలో విడుదల చేసిన ఆహార నాణ్యతసూచీలో దేశంలోని 17 పెద్ద రాష్ట్రాల్లో,మన తెలంగాణ రాష్ట్రానికి 15వ స్థానం దక్కడం చూస్తే కల్తీ వ్యాపారం ఏమేరకు నడుస్తుందో తెలిసిపోతుంది. ఈ ఆహార నాణ్యత సూచీలో వంద మార్కులకు గాను తెలంగాణకు 34.5 శాతం మార్కులు వచ్చాయి. అంటే మనరాష్ట్రంలో ఆహార నాణ్యత ప్రమాణాలు 34.5 శాతం ఉన్నట్లు లెక్క. తొలి మూడు స్థానాల్లో మొదటి స్థానం తమిళనాడు 82 శాతం, రెండోస్థానం గుజరాత్ 77.5 శాతం, మహారాష్ట్ర 70శాతంగా నిలిచాయి. ఆహార పదార్థాల తయారీలో నాసిరకం సరుకులు, కల్తీ నూనెలు వాడి నాణ్యత లేని వాటిని తక్కువ ధరలకు అమ్ముతూ ఆఫర్లు పెట్టడంతో ఎక్కువ మంది వినియోగదారులు ఆకర్షితులై ఇంట్లో వంటలు మానేసి ఎగబడితింటూ రోగాలబారినపడుతున్నారు. ఇలా కల్తీ ఆహారం మూలంగా గుండె, కాలేయం, చర్మ, మూత్రపిండాలు, స్పైసీ జంక్‌ఫుడ్ లాంటి వాటితో జీర్ణాశయ వ్యాధులు, అల్సర్లు, కేన్సర్ లాంటి వ్యాధులు వచ్చేఅవకాశాలు ఉన్నట్లు వైద్యులు అంటున్నారు. ఆహార భద్రతకు, కల్తీ ముప్పు నివారణకు తయారీ ప్రదేశాల్లో శుభ్రత, తనిఖీలు, నాణ్యత పర్యవేక్షణ చేయాల్సిన ఆహార తనిఖీ అధికారులు రాష్ట్రంలో 50మంది మాత్రమే ఉన్నారు. వారిలో జిహెచ్ఎంసిలో 26 మంది, మిగిలిన రాష్ట్రమంతా మరో 24 మంది పనిచేస్తుండటం గమనార్హం. సిబ్బంది కొరత మూలంగా కల్తీ వ్యాపారం మూడు పువ్వులు ముప్పైఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. మనదేశంలోని రాష్ట్రాల్లో ఆహార నాణ్యత సూచీలో తొలిస్థానంలో ఉన్న తమిళనాడులో తనిఖీ వ్యవస్థ పక్కాగా పనిచేస్తుంది. వారి విధానాల నుండి మన పాలకులు స్ఫూర్తిని పొంది ఆహార నాణ్యత ప్రమాణాలను పెంచాలి. మన రాష్ట్రంలోని ఈ శాఖ సిబ్బందిని, తనిఖీ అధికారుల నియామకాలను చేపట్టాలి. ప్రయోగశాలలు, శాంపిల్ పరీక్షలు పెంచి క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలి. ఆహార నాణ్యత ప్రమాణాలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో విస్తృతంగా అవగాహన, చైతన్య కార్యక్రమాలు చేపట్టాలి. తనిఖీలు తూతూ మంత్రంగా కాకుండా కల్తీకి పాల్పడిన వ్యాపారులపై కఠిన శిక్షలు పడేలా చేయాలి. అలాంటప్పుడే ఇంకొకరు కల్తీకి పాల్పడకుండా ఉంటారు. రాష్ట్ర వ్యాప్తంగా నడపబడుతున్న ఆహార పదార్థాల సంస్థలైన స్టార్ హోటల్ నుండి రోడ్ల వెంట కూడళ్లలో పెట్టుకునే సంచార బండ్ల వరకు అన్నింటికి సంబంధిత శాఖ లైసెన్సులు, అనుమతులు తీసుకునేలా చూడాలి. లైసెన్సులు లేనివాటిపై ఫైన్లువేసి అన్నింటిని క్రమబద్ధీకరించాలి. అప్పుడే వ్యాపారులకు భరోసా, వినియోగదారులకు భద్రత కలిపిస్తూ, కల్తీని కట్టడి చేయవచ్చు. వినియోగదారులు కూడా ఇంటి ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. కోటి విద్యలు కూటికోసమే కదా. ఆ కూడే కల్తీదని తెలిసి తినడమెందుకు? ఇదేం చేటుకాలం. ప్రభుత్వాలు ఆహార భద్రత, నాణ్యతకు భరోసా కల్పించాలి. ●

# డిజిటల్ యుగంలో వ్యాధుల సంక్షోభం!

బి. మధుపాళి

నేటి ఆధునిక వేగవంతమైన యాంత్రిక డిజిటల్ తెరల జీవితాల్లో గుండెజబ్బులు, వెన్ను నొప్పులు, టైప్-2 మధుమేహం, కేన్సర్, ఉబ్బసం, కీళ్లనొప్పులు, అకాల మరణాలు, ఎముకల బలహీనతలు, కండరాలు బలహీనపడడం, కణజాల వ్యవస్థలు అవస్థపడడం, స్థూలకాయ సంబంధరుగ్మతలు, ఇతర దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు లాంటివి సర్వసాధారణం అయ్యాయి. అందువల్లనే సిట్టింగ్ ఈజ్ కిల్లింగ్ (అల్ప చలనశీలత లేదా నిశ్చల స్థితి ప్రాణాంతకం) అనే నినాదం తరుచుగా తీవ్ర స్వరంతో వినిపిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా 25 శాతం జనాభా రోజుకు 8 లేదా అంతకన్న ఎక్కువ గంటలు సీట్లకు అతుక్కుపోతున్నారని తెలుస్తున్నది. శారీరక వ్యాయామం కొరవడడంతో యేటా ఆరుశాతం మరణాలు సంభవిస్తున్నాయని,3.2 మిలియన్ అభాగ్యులు మరణిస్తున్నారని తెలుస్తున్నది. నిత్య జీవనశైలిలో శారీరక కదలికలు లేదా వ్యాయామాలు తగ్గడంతో అల్పచలన వ్యాధులు లేదా హైపోకైనెటిక్ డిసీజెస్ మానవాళిని ఉప్పెనలా ముంచనున్నాయని తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. 'హైపో' అనగా 'అల్ప' అని, 'కైనెటిక్' అనగా 'చలనం' అని అర్థం చేసుకోవాలి. మన వయస్సు, అనువంశికత, లింగం లాంటివి మన చేతుల్లో ఉండవు. వాటిని మనం ప్రభావితం చేయలేం. ఇలాంటి చలనశీల రహిత జీవన విధానంలో ప్రతి ఒక్కరు కొన్ని మార్పులు చేసుకొన్న యెడల సంపూర్ణ ఆరోగ్య భాగ్యాలతో జీవితాలు సాఫీగా సాగుతాయని గమనించాలి. ప్రతి రోజు మన దైనందిన జీవితాల్లో కనీసం 30-60 నిమిషాల పాటు శారీరక వ్యాయామానికి తప్పనిసరిగా కేటాయించాలి. మన వయసు, ఆసక్తులను బట్టి కాలినడక, రన్నింగ్, మైదాన క్రీడలు, సైక్లింగ్, యోగా, ప్రాణాయామం, ధ్యానం, జిమ్ వ్యాయామాలు లాంటివి ఎంచుకొని తప్పనిసరిగా పాటించాలి. శారీరక శ్రమకు దూరమైతే హైపోకైనెటిక్ రుగ్మతలకు దగ్గరవుతామని తెలుసుకోవాలి. మనం నిత్యం తీసుకున్న ఆహారపు అలవాట్లు మన ఆరోగ్యానికి ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉంటాయని గమనించాలి. అధిక సంతృప్త కొవ్వులు (సాచురేటెడ్ ఫాట్స్), అధిక లవణ వాడకం, అపరిమిత మాంసాహారం, కూరగాయలు, ఆకుకూరలను తక్కువగా తీసుకోవడం, చక్కర వాడకాన్ని తగ్గించడం లాంటి అసాధారణ ఆహారపు అలవాట్లు మన రుగ్మతలకు కారణం అవుతాయి. నిత్యం దినచర్యలో మార్పులు, పోషకాహారం తీసుకోవడంలో అశ్రద్ధ లాంటివి రోగాలకు దగ్గర చేస్తాయి.అధిక కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్, అల్పసాంద్రత కలిగిన లిపోప్రోటీన్లు, రక్తంలో గ్లూకోజ్, రక్తపోటు లాంటివి అనారోగ్య హేతువులుగా గుండె జబ్బులకు, మధుమేహ సమస్యలకు దారి తీస్తాయని మరిచిపోవద్దు. పొగతాగే దురలవాటుతో ఐదు రెట్ల గుండె జబ్బుల బారిన పడాల్సివస్తున్నదని వివిధ అధ్యయనాలు వెల్లడిస్తూ హెచ్చరికలు చేస్తున్నాయి. పొగాకు దురలవాటుతో అధిక బిపి, కేన్సర్ లాంటి పలు ఇతర తీవ్ర జబ్బులు కలుగుతాయని తెలుసుకోవాలి. పొగాకు దురలవాటుకు దూరం అయితే హైపోకైనెటిక్ వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని తెలుస్తున్నది. తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైన వ్యక్తుల్లో హైపోకైనెటిక్ వ్యాధుల సమస్యలు పలు రెట్లు పెరుగుతాయి. తీవ్ర ఒత్తిడితో హృద్రోగ సమస్యలు, వెన్ను నొప్పులు దరి చేరతాయని మరువకుండా జాగరూకతతో ఉండాలి. నిత్యం శారీరక శ్రమలేదా వ్యాయామం చేయని యెడల ఆరోగ్య సంక్షోభం ఏర్పడి వైద్యఖర్చులు పెరగడం,పేదరిక ఊబిలోకి జారకపోవడం జరుగుతుందని గమనించాలి. మన జీవనశైలిలో శారీరక కదలికలకు చోటివ్వడం, అనవసర హైరానాకు తావివ్వకుండా, క్రమశిక్షణ కలిగిన ఆరోగ్యకర సమాజస్థాపనకు మనం కూడా కారణం అవుదాం.ఆరోగ్యభారతాన్ని నిర్మించుకుందాం.కాలుష్యం, గ్రీన్‌కవర్ తగ్గడం, మోటారు వాహన రవాణాకు మొగ్గుచూపడం,తీరిక సమయాల్లో డిజిటల్ తెరల విషవలయంలో దూరం, క్రీడా మైదానాలు, వాకింగ్ ట్రాక్ సౌకర్యాలు లోపించడం లాంటి కారణాలు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి.●

# పదేళ్లలోనే సర్వతోముఖాభివృద్ధి సాధించిన రాష్ట్రం

జుర్రు నారాయణ యాదవ్

సుదీర్ఘపోరాటమనంతరం తెలంగాణ సాకారం అయింది. నేడు దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటుంది. ఈ దశాబ్ది కాలంలో తెలంగాణ ఎన్నో లక్ష్యాలను సాకారం చేసుకుంది. దాశరథి గారు ఆకాంక్షించిన కోటి రత్నాల వీణను తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు భగీరథ ప్రయత్నంతో సాకారం చేశారు. వలసల జిల్లా పాలమూరుకే నేడు ఉత్తరాది రాష్ట్రాల నుంచి వలసలు వస్తున్నాయి. కరవు కోరల కబంధహస్తాలలోని పాలమూరు ఎటు చూసినా పచ్చని పొలాలతో ' భూమికే రంగేసినట్లు' అనే పాటను తలపిస్తుంది. తెలంగాణ వస్తే చిమ్మచీకట్లు అలుముకుంటాయని, విద్యుత్ సంక్షోభం ఏర్పడి రైతులకు, పారిశ్రామిక వేత్తలకు కరెంటు కష్టాలు ఏర్పడతాయని అబద్ధపు విష ప్రచారాన్ని పటాపంచలు చేస్తూ రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తూ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిచింది. పల్లెల్లో, పట్టణాల్లో, పరిశ్రమల్లో నిరంతర విద్యుత్ సరఫరాతో పారిశ్రామిక రంగం అభివృద్ధి పథంలో కొత్త పుంతలు తొక్కుతుంది. తలసరి ఆదాయంలో తెలంగాణ దేశ సగటును తలదన్నేలా తలెత్తుకొని నిలబడింది. సినిమాలో తెలంగాణ భాష, రౌడీల భాషగా చూపించే రోజులు పోయి హీరోల భాషగా మారింది. ఈ దశాబ్ది కాలంలోనే తెలంగాణ తన చరిత్ర, సాంస్కృతిని పునర్నిర్మాణం చేసుకోవడం ప్రారంభించి ఈ దశాబ్ది కాలం నుంచే మనకు మాత్రమే ఉన్న ఒక ప్రత్యేక సాంస్కృతిక పండుగ బతుకమ్మను దేశానికే కాదు యావత్ ప్రపంచానికి తెలియచేస్తూ ఖలీఫా బుర్జ (దుబాయిలోని ప్రపంచంలోనే ఎత్తైనభవనం)పైప్రదర్శించగలిగింది. కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు అవకాశం కల్పించిన రాజ్యాంగ శిల్పి అంబేద్కర్ 125 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని దేశంలోనే కాదు ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా హైదరాబాద్ నడిబొడ్డున ఏర్పాటు చేసి రుణం తీర్చుకుంది. దుర్గంచెరువు తీగల వంతెనతో, రింగురింగులు తిరిగిన ఫ్లైఓవర్ బ్రిడ్జిలతో, అందమైన భవనాలతో, నగరానికి తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ మెట్రోరైళ్లతో డల్లాస్‌ను తలపించేలా అభివృద్ధి చెందింది హైదరాబాద్ ఈ దశాబ్ది కాలంలోనే. కొత్త రాష్ట్రానికి తగ్గట్లు సరికొత్త సెక్రటేరియేట్ నిర్మించుకొని సమీకృత పాలనకు శ్రీకారం చుట్టింది. పాలన వికేంద్రీకరణ కోసం పరిపాలన సంస్కరణలు ప్రతిపాదిస్తూ 10 జిల్లాలను 33 జిల్లాలకు పెంచి పాలనను ప్రజల ముందుకే తెచ్చారు కెసిఆర్ గారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కెజి టు పిజి విద్యా విధానంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 299 మాత్రమే ఉన్న గురుకులాలను సుమారు ఒకవెయ్యివరకూ నెలకొల్పి ఆంగ్ల మాధ్యమంలోబోధిస్తూ గురుకుల వ్యవస్థను బలోపేతం చేస్తుంది. అందులో సుమారు 4.5 లక్షల వరకు విద్యార్థులు 475 కెజిబివిలలో సుమారు 1.5 లక్షల విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.అధునాతనమైన వసతులు, ఆధునిక ల్యాబ్‌లు, అత్యాధునిక కంప్యూటర్ సౌకర్యాలు, మంచి



గ్రంథాలయం,మంచి ఆటస్థలం, పరిశుభ్రమైన కిచన్‌షెడ్లు, చక్కటి డైనింగ్‌హాల్స్ మొదలైన వసతులతో గురుకులవ్యవస్థ అంతర్జాతీయ రికార్డులు నెలకొల్పులూ పరుగులు తీస్తుంది. తెలంగాణ ప్రభుత్వం గురుకులాల్లో సంవత్సరానికి ఒక్క విద్యార్థికి సుమారు ఒకలక్ష 20వేల రూపాయలు ఖర్చు చేస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో అట్టడుగు పేదవారికి కూడా అభివృద్ధిఫలాలు అందాలంటే ఆంగ్ల విద్య అవశ్యకతను గుర్తించి అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రారంభించింది. దీంతో పాఠశాల రూపురేఖలు మార్చడానికి మన ఊరు- మనబడి పథకాన్ని ప్రవేశపెడుతూ 7,289 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. మొదటి విడతలో 9,123 పాఠశాలలకు 3,497కోట్ల రూపాయలు,రెండవ విడతలో 9,123 పాఠశాలకు, మూడవ విడతలో 7,826 పాఠశాలకు మిగిలిన నిధులు కేటాయిస్తూ మౌలిక వసతులు కల్పిస్తున్నారు. తెలంగాణ పల్లెల్లో బుక్కెడు మంచినీళ్ల కోసం మహిళలు గంటల తరబడి నిరీక్షించేవారు. వారానికి ఒకసారి కూడా మంచినీళ్లు వచ్చేవి కావు. ముఖ్యమంత్రి ఆలోచన నుంచి వచ్చిన మిషన్ భగీరథ ఈ రోజు పల్లెల్లో, పట్టణాల్లో నిరంతరం సురక్షిత మంచినీటి సరఫరాతో దేశానికే ఆదర్శంగా నిలిచింది. కాకతీయులూ, కుతుబ్ షాహిలా,నిజాం షాహిలా అభివృద్ధి నమూనాను కొనసాగిస్తూ మిషన్ కాకతీయతో నేడు రాష్ట్రవ్యాప్తంగా చెరువులు కళకళలాడుతున్నాయి. ఉత్తరాన గోదావరి ఉరకలకు కళ్లెం వేస్తున్న కాళేశ్వరం, దక్షిణాన కృష్ణమ్మ పరుగులకు పగ్గలేస్తున్న పాలమూరు ప్రాజెక్టులు తెలంగాణను కోటి ఎకరాల మాఘానిగా మార్చుతున్నాయి. తెలంగాణ పల్లెలు, పట్టణాలు పచ్చదనం పరిశుభ్రతలో పతాకస్థాయిలో నిలుస్తూ అవార్డులు, రివార్డులతో దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తున్నాయి. ఐటి రంగంలో వృద్ధిపథంలో ప్రయాణిస్తూ ప్రపంచస్థాయి అగ్రసంస్థలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా మారింది. 'నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు' అనే దుస్థితిలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రులకు ఆధునిక హంగులను కల్పించి ఆరోగ్య రంగంలో దేశంలోనే అగ్ర భాగాన నిలుస్తుంది. ఏడు ప్రభుత్వ వైద్య కళాశాలల నుంచి నేడు ముప్పైయినాలుగు ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రభుత్వ వైద్యరంగం బలోపేతం అయింది. రైతు సౌభాగ్యమే దేశ సౌభాగ్యం అని, రైతు అభివృద్ధే దేశ అభివృద్ధి అని గుర్తించిన కెసిఆర్ రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలతో రైతు కళ్లల్లో ఆనందాన్ని చూస్తున్నారు. 'గల్లీ చిన్నది గరిబోల్ల కథ పెద్దది' అన్న పాటలోని పేదవారి ఇంటి కష్టాలు ఎరుగని ముఖ్యమంత్రి డబుల్ బెడ్‌రూం ఇండ్లతో పేదవారి సొంత ఇంటికలను సాకారం చేస్తున్నారు.ఆడపిల్ల పెళ్లికష్టాలు తెలిసిన కెసిఆర్ కళ్యాణలక్ష్మి, షాది ముబార్క్‌తో ప్రతి ఇంటికి మేనమామ అయ్యారు.జీవితాంతం కష్టపడినా తనకోసం రూపాయి మిగిలించుకోలేని, అవసానదశలో అష్టకష్టాలు పడుతున్న వృద్ధులకు ఆసరా పెన్షన్‌తో ఆదుకుంటున్నారు. దివ్యాంగుల, ఒంటరి మహిళ లకు, వృత్తి కళాకారులకు పెన్షన్ మంజూరు చేస్తూ సంక్షేమంలో ప్రపంచానికే పాఠాలు నేర్పుతుంది తెలంగాణ. గొల్లకురుమలకు గొర్రెల పంపిణీ, మత్స్యకారులకు చేపల పంపిణీ,గౌడ కులస్తులకు కల్లుగీత పెన్షన్, దళితులకు దళితబంధు, బిసికుల వృత్తులకు లక్ష రూపాయల చేయూత ఇలా సబండ వర్గాలకు చేయూతనిస్తుంది తెలంగాణ. ఏలక్ష్యం కోసం తెలంగాణ ఉద్యమం జరిగిందో ఈ దశాబ్ది కాలంలో ఆ లక్ష్యాలను సాధించి సర్వతోముఖాభివృద్ధి తో ముందుకు సాగుతుంది తెలంగాణ. ●




తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం జూన్ 22 2023




# పవన్ కోసం వెండి పూలదండ



**అమలాపురం రూరల్, జూన్ 21, (ప్రభాతవార్త):** తన అభిమాన హీరో, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మెడలో వేసేందుకు ఒక వీరాభిమాని వెండి పూలదండను సిద్ధం చేశాడు. అమలాపురం మండలం సమనసకు చెందిన మామిడిపల్లి దొరబాబు వెండిపూల దండతో పవన్‌ను సన్మానించాలని భావించాడు. సుమారు లక్ష రూపాయలు వెచ్చించి 511 వెండిపూలతో దండ తయారు చేయించాడు. పది రోజులుగా జ్యూయలరీ దుకాణాలు, విశ్వబ్రాహ్మణుల వర్కర్ల ద్వారా ఈ దండను రూపొందించారు. ఈ దండ పూర్తిగా రూపుదిద్దుకోవడంతో సమనస గ్రామంలోని గ్రామదేవత పోలేరమ్మతల్లి అమ్మవారి ఆలయంలో వెండి పూలదండకు ప్రత్యేక పూజలు చేసారు. పవన్ కళ్యాణ్ అనుకున్న కోర్కెలు తీరాలంటూ గ్రామదేవతను వేడుకున్నారు. నేడు అమలాపురంలో జరిగే వారాహి సభలో పవన్ కళ్యాణ్ మెడలో ఈ వెండి పూలదండను వేసేందుకు వీరాభిమాని ఉత్సాహంగా ఉన్నారు.

# జి.యమ్.సి బాలయోగిని ఆదర్శంగా తీసుకోవాలి : జనసేనాని పవన్



**ముమ్మిడివరం/కాట్రేనికోన, జూన్ 21, (ప్రభాతవార్త):** స్వర్గీయ జిఎంసి బాలయోగి ఈ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని అటువంటి నాయకులను ఆదర్శంగా తీసుకుని అభివృద్ధికి బాటలు వేస్తామని జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. వారాహి యాత్రలో భాగంగా బుధవారం ముమ్మిడివరం మెయిన్ రోడ్‌లో పెద్ద వంతెన సమీపంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఉదయం స్థానిక మేధావులు రైతులు కార్మిక సంఘాలు వ్యాపారవేత్తలతో సమావేశం నిర్వహించినప్పుడు ఈ ప్రభుత్వం వల్ల వారు ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తెలిసిందన్నారు. జగన్‌ది రాజకీయ కుటుంబం వాళ్ల తాతల నుండి రాజకీయాల్లో ఉన్నారు. కోట్లు సంపాదించారు. కానీ నేను రాజకీయ కుటుంబం నుండి రాలేదు. నా దగ్గర కోట్లు లేవు బలగం లేదు. గుండె ధైర్యం మాత్రం ఉంది. సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే సత్తా ఉంది. నాకు కేంద్ర ప్రభుత్వంతో సంబంధాలు మెరుగ్గా ఉన్నాయి. ఈ ప్రాంతంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. ఉభయగోదావరి జిల్లాలు ధాన్యాకారంగా పేరు ఉందని రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాలకు కూడా ఈ ప్రాంత వాసులు కడుపు నింపుతున్నారని మీ రుణం తీర్చుకోలేనిదని అన్నారు. 2008 నుండి రాజకీయాల్లోకి వచ్చానని ఈ స్థాయికి రావడానికి ఎన్నో ఉడుదుడుకులు ఎదుర్కోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కుటుంబం రైతులు కంట కన్నీరు పెట్టిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు వారి కుటుంబం అన్ని రంగాల్లో అవినీతిమయంగా మారిందని ఎద్దేవా చేశారు



గ్రామాల్లో కనీసం మంచినీటి సౌకర్యం అందించలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని విమర్శించారు మహారాష్ట్రలో చెరుకు రైతులకు శరత్ పవర్ అండగా నిలిచారని కానీ ఇక్కడ రైతులను ప్రభుత్వమే అన్ని విధాలుగా ఇబ్బందులు పెడుతుందని దుయ్యబట్టారు సమర్ధత తెగువ కలిగిన మహిళలు యువత ఈ కోనసీమలో ఎక్కువగా ఉన్నారని వారు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు అవినీతిరహిత పాలన గూర్చి యువత తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు



వైకాపా ప్రభుత్వం ఒళ్ళు బలిసి కొట్టుకుంటుందని వంద మంది శ్రమిస్తే కేవలం 30 మందికి బటన్ నొక్కుడు ద్వారా డబ్బులు వేసి చేతులు దులుపుకుంటుందని తర్వాత పన్నుల ద్వారా ముక్కు పిండి ప్రజల నుండి సొమ్ములు వసూలు చేస్తుందని పవన్ విమర్శించారు ఈ ముఖ్యమంత్రి ఒక ఎంపీని కొట్టించగలడు ఎమ్మెల్సీ దళిత యువకుడ్ని చంపించగలడు ఈ విషయాలపై ప్రశ్నిస్తే కేసులు పెట్టించగలరు కానీ నాకు రక్షణ నా తల్లి వారాహి అన్నారు తెల్ల దోమ అనే వైరస్ కొబ్బరికే కాక ఆంధ్ర కూడా వైసిపి అనే వైరస్ పట్టి ఏడుస్తుందని పవన్ ఘాటుగా విమర్శించారు తన విమర్శలు వల్ల కొంతమంది వైకాపా పెద్దలకు ఇబ్బంది కలుగుతుందని తాను చేసిన ఆరోపణలను లెక్కల రూపంలో చూపెట్టి తీరుతానని పవన్ సవాల్ విసిరారు సమావేశం అనంతరం ముమ్మిడివరం లో నిర్మించిన జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు పితాని బాలకృష్ణ పలువురు జిల్లా నాయకులు వీర మహిళలు అభిమానులు పాల్గొన్నారు.

## కోరుకొండ నరసన్న అలయ అభివృద్ధికి సహకరించండి



**కోరుకొండ, జూన్ 21, (ప్రభాతవార్త):** తూర్పు గోదావరి జిల్లా కోరుకొండలో ప్రఖ్యాతి గాంచిన కోరిన కోర్కెలు తీర్చే కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి అలయ అభివృద్ధికి సంబంధించిన పనులు త్వరితగతినమంజూరయ్యేలా సహకరించాలని రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డికి విజ్ఞప్తి చేశారని ఒక ప్రకటన ద్వారా తెలిపారు. బుధవారం విజయవాడలో సుబ్బారెడ్డిని కలుసుకుని, నియోజకవర్గంలో జరుగుతున్న పలు ఆలయాల అభివృద్ధి, నిర్మాణ పనులను సుబ్బారెడ్డికి ఎమ్మెల్యే రాజా వివరించానన్నారు. నియోజకవర్గంలోని ప్రఖ్యాతి గాంచిన కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఐదు అంతస్తుల రాజగోపుర నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే కొండపైన ప్రాకార మండపం నిర్మాణం, శ్రీరంగనాథ స్వామి ఆలయ పునర్నిర్మాణం తదితర పనులకు కూడా త్వరితగతిన అనుమతులు, నిధులు మంజూరు చేయాలని రాజా కోరాగా సుబ్బారెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు.

# సమస్యల పరిష్కారమే జనసేన ఎజెండా : జనసేనాని పవన్

**ముమ్మిడివరం/కాట్రేనికోన, జూన్ 21, (ప్రభాతవార్త):** రాష్ట్రంలో వివిధ సామాజిక వర్గాల సమస్యలు పరిష్కారం కోసం జనసేన ప్రయత్నం చేస్తుందని జనసేన అధ్యక్షుడు కె.పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. బుధవారం ముమ్మిడివరం మండలం కొమనాపల్లి లోని ఒక ప్రైవేటు గెస్ట్ హౌస్‌లో రైతు, కార్మిక సంఘాలు, వాణిజ్య విభాగాల ప్రతినిధులతో పవన్ ముచ్చటించారు. ఆయా రంగాల్లో తాము ఎదుర్కుంటున్న సమస్యలను ఆయన ముందు ఏకరువు పెట్టారు. ఆతర్వాత జనసేన వీరమహిళలతో మాట్లాడారు. కుటుంబ సమస్యలు క్షుణ్ణంగా తెలిసిన మహిళలు జనసేన వాణిని ముందుకు తీసుకెళ్ళాలని కోరారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు దూసుకు పోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ముమ్మిడివరంలో బహిరంగ సభకు బయలుదేరారు. ఈయన వెంట జనసేన నాయకులు, అభిమానులు, ర్యాలీగా వెళ్ళారు.



# కేంద్రీయ విద్యాలయ అభివృద్ధికి చర్యలు

## ఎంపీ భరత్ లేఖకు స్పందించిన కేవీ సంఘటన్ కమిషనర్

**రాజమహేంద్రవరం బ్యూరో, జూన్ 21, (ప్రభాతవార్త):** రాజమండ్రి నగరంలోని కేంద్రీయ విద్యాలయం నూతన భవన ప్రతిపాదనలను పరిశీలిస్తున్నట్టు ఢిల్లీ నుండి కేంద్ర మంత్రిత్వ శాఖ కేవీ సంఘటన్ కమిషనర్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్‌రామ్‌కు తెలిపారు. ఈ మేరకు బుధవారం కేంద్రీయ విద్యాలయ సంఘటన్ జాయింట్ కమిషనర్ డాక్టర్ పీ దేవకుమార్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఈ నెల 5న రాజమండ్రి నగరంలో గల కేంద్రీయ విద్యాలయంలో నెలకొన్న సమస్యలు, తీసుకోవాల్సిన చర్యలు, ప్రతిభగల విద్యార్థులకు కేవీలో ప్రవేశానికి నిరాకరించబడటంపై ఎంపీ భరత్ ఆవేదన వ్యక్తం చేస్తూ ఢిల్లీ కేవీ సంఘటన్ కమిషనర్‌కు ఒక లేఖ రాశారు. కేంద్రీయ విద్యాలయం నూతన భవనానికి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆ లేఖలో ఎంపీ ప్రతిపాదించారు. ప్రస్తుతం ఉన్న తరగతులు చాలీచాలకున్నాయని, ప్రతిభగల విద్యార్థులు చదువుకునేందుకు తగ్గ సౌకర్యాలు లేవని ఎంపీ భరత్ ఆ లేఖలో పేర్కొన్నారు. నాణ్యమైన విద్యను అందివ్వడంలో ఎంతో పేరున్న రాజమండ్రి కేంద్రియ విద్యాలయానికి విశాలమైన తరగతులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం తదితర మౌలిక సదుపాయాలు చాలా కీలకమన్నారు. అయితే ప్రస్తుతం ఉన్న రాజమండ్రి కేవీలో చాలా వరకూ అటు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఇబ్బందికర పరిస్థితుల కారణంగా చదువుపై దృష్టి పెట్టలేని పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. కొత్త కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి, అధునాతన వసతులతో నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీ భరత్ ఆ లేఖలో కోరారు. దీనిపై ఢిల్లీ కేవీ సంఘటన్ కమిషనర్ తరపున జాయింట్ కమిషనర్ డాక్టర్ పీ దేవకుమార్ స్పందించారు. కేంద్రియ విద్యాలయం ఒక్కొక్క తరగతిలో 45కి నిర్ధేశించాలని ప్రిన్సిపాల్‌కు ఆదేశించినట్టు కేవీ సంఘటన్



జాయింట్ కమిషనర్ డాక్టర్ పీ దేవకుమార్ ఎంపీ భరత్‌కు తెలిపారు. కొత్త కేవీ ప్రారంభానికి సంబంధించి మీ నుండి వచ్చిన ప్రతిపాదనపై పరిశీలనకు హైదరాబాదు ఆర్వోకు తెలియజేస్తున్నట్టు తెలిపారు. కేవీ తెరవడం కోసం ప్రతిపాదనలను అవసరమైన మేరకు భూమిని, అద్దె రహిత తాత్కాలిక భవనాన్ని అందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా మంత్రిత్వ శాఖలు సిఫార్స్ చేయాల్సి ఉంటుందన్నారు. కొత్త కేవీని ప్రతిపాదించే చోట అవసరమైన సంఖ్యలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉండాలన్నారు. అవసరమైన చర్యల నిమిత్తం హైదరాబాదు ఆర్వోకు ప్రతిపాదనను దేవకుమార్ తెలిపారు.

# ఘనంగా యోగా దినోత్సవం



**గండేపల్లి, జూన్ 21, (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రాంగణంలో గల ఇంజనీరింగ్, ఫార్మసీ, పోలిటెక్నిక్ మరియు బిజినెస్ స్కూల్ నందు ఆయా కళాశాలల ఎన్.ఎస్.ఎస్ విభాగాల ఆధ్వర్యంలో యోగా వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకున్నారు. ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో పసుమర్తి సీతారామ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగాసనాలు ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. సీతారాంను ప్రిన్సిపల్ డా.ఆదిరెడ్డి రమేష్ ఘనంగా సత్కరించారు. ఫార్మసీ కళాశాలలో 72 ఏళ్ల యోగా శిక్షకుడు డాక్టర్ వి.సత్యనారాయణ మూర్తి విద్యార్థులందరికీ యోగాను ప్రదర్శించారు. మరో అభ్యాసకుడు ఎస్.విష్ణు చక్రం శిక్షణలో యోగా వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఆదిత్య మేనేజ్‌మెంట్ తరపున ప్రిన్సిపల్ డా.డి.సతీస్‌కుమార్ ఇద్దరు కోచ్‌లను దుస్సలువాతో సత్కరించారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాల్‌ల చేతుల మీదుగా యోగాలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డా.ఎం.శ్రీనివాసరెడ్డి, డా.డోలా సంజయ్, డా.కే.రవిశంకర్, డా.సంజయ్ కుమార్, ఎస్.టి.వి.ఎస్.కుమార్ వివిధ విభాగాల డీన్‌లు, విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్‌లు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్దులు పాల్గొన్నారు.

# చిన్నారులకు, వృద్ధులకు నిత్యావసర సామాగ్రి పంపిణీ



**పెదపూడి, జూన్ 21, (ప్రభాతవార్త):** పెదపూడి మండలం పైన గ్రామంలో హెల్పింగ్ హార్ట్స్ డిజేబుల్ సొసైటీ నిర్వహిస్తున్న బ్లైండ్ స్కూల్ వద్ద సేవా కార్యక్రమం నిర్వహించారు. గంద్రేడు ఎంపీటీసీ గుత్తుల శివకుమార్, అనాధ పిల్లలు, వృద్ధుల కోసం నిత్యవసర సామాగ్రి దుప్పట్లు, అన్నం ప్లేట్లు, భోజనాలను సమకూర్చారు. ఈ కార్యక్రమానికి అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన చేతుల మీదుగా ఈ వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కేత తులసి శ్రీనివాస్, పైన సర్పంచ్ సుందరపల్లి వీరభద్రం, మాజీ సర్పంచ్ కట్ట రమణ, మాజీ ఎంపిటిసి నాగమల్ల వీరభద్రరావు, గ్రామ సర్పంచుల సమైక్య అధ్యక్షుడు, వేంద్ర గ్రామ సర్పంచ్ కోసూరు శ్రీనివాస్, పైన గ్రామం దంగేడు దుర్గారావు, రాజుపాలెం ఎంపీటీసీ శ్రీను, ఏవి రావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కౌలు రైతుల రుణాల నమోదు ప్రక్రియ తనిఖీ

## వ్యవసాయ శాఖ అధికారి బోసు బాబు



**అల్లవరం, జూన్ 21, (ప్రభాతవార్త):** అల్లవరం మండలం కోడూరుపాడు గ్రామంలో జరుగుతున్న కౌలు రైతుల రుణాల నమోదు ప్రక్రియను జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు పరిశీలించారు. కోడూరుపాడు గ్రామంలో ఇప్పటివరకూ 33 మంది కౌలు రైతులను గుర్తించి రుణ దరఖాస్తులను సహకార బ్యాంక్, అల్లవరం వారికి సమర్పించడమైనది అన్నారు. గుర్తించిన కౌలు రైతులు అందరకి ఈ వారంలో రుణాలు అందజేస్తామన్నారు. కోడూరుపాడు గ్రామంలో పి.యం కిసాన్ప థకం నందు లబ్ధిదారులు ఈ.కె.వై.సి నమోదు ప్రక్రియను కూడా ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం సహాయక వ్యవసాయ సంచాలకులు ఎం.ఏ షంషి, వ్యవసాయ అధికారి ఎన్.వి.వి సత్యనారాయణ, వ్యవసాయ సహాయకురాలు బి. శ్రావణి, కౌలు రైతులు నెల్లి రామారావు, వాసంశెట్టి వెంకటేశ్వరరావు, ఇళపకుర్తి నాగేశ్వరరావు మొదలగువారు పాల్గొన్నారు.

# జగనన్న పాలవెల్లుతో ఆర్థిక భరోసా



**అమలాపురం రూరల్, జూన్ 21, (ప్రభాతవార్త):** మహిళలు ఆర్థికంగా స్థిరపడాలన్న సద్దేశ్యంతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న పాలవెల్లు పథకం మహిళల ఎదుగుదలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఎంపీడీవో జొన్నాడ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. అమలాపురం రూరల్ మండలం పాలగుమ్మి గ్రామ సచివాలయం వద్ద బుధవారం జరిగిన పాలవెల్లు అవగాహన సదస్సుకు గ్రామ సర్పంచ్ కుడిపూడి రామలక్ష్మి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం జగనన్న పాలవెల్లు పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. రైతుల నుండి పాలు సేకరించి ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు పాలను విక్రయించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. గ్రామ సర్పంచ్ కుడుపూడి రామలక్ష్మి మాట్లాడుతూ మహిళల ఆర్థిక బలోపేతానికి వివిధ పథకాల ద్వారా ప్రోత్సహిస్తున్న సీఎం జగన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మహిళలంతా ఒక సంఘంగా ఏర్పడి ఆ సంఘ సభ్యులు ద్వారా పాడి రైతుల నుండి పాలు సేకరించి తద్వారా వాటిని విక్రయించి ఆర్థికంగా బలపడేందుకు జగనన్న పాలవెల్లు పథకం ఎంతో ఉపయోగపడుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే తమ గ్రామంలోని మహిళలు ఒక సంఘముగా ఏర్పడడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రమణ, ఉప సర్పంచ్, ఎంపీటీసీ, సచివాలయ కార్యదర్శి అనంతలక్ష్మి, పశు వైద్యాధికారి, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఆదిత్యలో అంతర్జాతీయ సదస్సుకు ఏర్పాట్లు పూర్తి



**గండేపల్లి, జూన్ 21, (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ఐ ట్రిపుల్ ఇ వైజాగ్ బే సెక్షన్‌తో కలిసి జూన్ 23-24, తేదీల్లో అడ్వాన్స్‌డ్ & గ్లోబల్ ఇంజనీరింగ్ ఛాలెంజెస్ (ఏ జి ఇ సి )పై అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డా ఎన్ సతీష్ రెడ్డి తెలిపారు. అందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ "ఏజిఇసి-2023" ఆధునిక సైన్స్ & టెక్నాలజీ రంగంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్నత స్థాయి పరిశోధన & తాజా ఆవిష్కరణలను సహకరించడానికి మరియు ప్రదర్శించడానికి విద్యార్థులు, పరిశోధకులు, విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు & శాస్త్రవేత్తలకు అద్భుతమైన అంతర్జాతీయ వేదికగా ఉంటుందని. ఈ సదస్సు యొక్క ప్రధాన ఇతివృత్తం "సుస్థిర అభివృద్ధి కోసం తదుపరి తరం సాంకేతికత" అని వివరించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డా ఎం శ్రీనివాసరెడ్డి, వివిధ విభాగాల డీన్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

## - రాష్ట్ర ఎంపీపీల సంఘ అధ్యక్షుడు హనుమంతరావు



**రౌతులపూడి, జూన్ 21, (ప్రభాతవార్త):** రౌతులపూడి ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మిపై దాడి చేసి కుల దూషణ చేసిన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేయాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని రాష్ట్ర ఎంపీపీల సంఘ అధ్యక్షుడు మేకల హనుమంతరావు పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళా సాధికారతకు ఎంతో ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. అలాంటప్పుడు మండల ప్రథమ పౌరురాలుపై ఇంటికెళ్లి దాడి చేసి కుల దూషణ చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. పైగా ఆమె కుటుంబీకులపై కేసులు పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు కల్పించిన హక్కులు, విధులను ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అనిఆయన అన్నారు. జగన్ పాలనలో దాడులకు తావు లేదు. ఎంపీపీపై దాడులు చేస్తే రాష్ట్ర సంఘం చూస్తూ ఊరుకోదు అన్నారు. ఎస్టి మహిళ అయినంత మాత్రాన కనీసం ప్రోటోకాల్ ఇవ్వరా అని అన్నారు. ఎంపీపీ పదవి చేపట్టి ఏడాదిన్నర కాలమైనా రికార్డ్స్ పరిశీలనకు ఎండిఓ ఇవ్వకపోవడం చాలా దౌర్భాగ్యం అన్నారు. 1994 పంచాయతీరాజ్ చట్టంలో రికార్డ్స్ పరిశీలించిన హక్కు కల్పించింది. హక్కులను కాల రాస్తే రాష్ట్రవ్యాప్తంగా ప్రతిఘటిస్తామన్నారు. ఈ దాడిని 26 జిల్లాలలోని ఎంపీపీలు తీవ్రంగా ఖండించి, ఆమెకు సంఘీభావం తెలిపారు అన్నారు. అదేవిధంగా తూర్పుగోదావరి జిల్లా ఎంపీపీ సంఘ అధ్యక్షురాలు జ్యోత్స్న, కాకినాడ జిల్లా సంఘ అధ్యక్షుడు గొల్లపల్లి బుజ్జి, సామర్లకోట ఎంపీపీ సత్తిబాబు, రౌతులపూడి ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి మాట్లాడారు. ఈ సమావేశంలో ఎం కొత్తూరు సర్పంచ్ వంతు రామలక్ష్మి, అన్నవరం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యులు వాసిరెడ్డి జమీల్, పోలుపర్తి తాతాజీ, కర్రి మురళి తదితరులు పాల్గొన్నారు.

# పశు భీమాతో ఆర్థిక సహకారం

**అమలాపురం రూరల్, జూన్ 21, (ప్రభాతవార్త):** పశు సంపదపై ఆధారపడి జీవించే రైతులకు పశు భీమా ఆర్థిక సహకారాన్ని అందిస్తుందని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎల్ విజయ రెడ్డి స్పష్టం చేశారు. పశు వైద్యాధికారి డాక్టర్ పూర్ణిమ ఆధ్వర్యంలో అమలాపురం రూరల్ మండలం కామనగరువులో బుధవారం ఏర్పాటు చేసిన డాక్టర్ వైయస్సార్ పశు భీమా పథకాన్ని ఏడీ విజయ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ భీమా పథకం ద్వారా రైతులు ఆర్థిక భరోసా పొందవచ్చునన్నారు. పాడి పశువులకు, గొర్రెలకు, పందులకు భీమా పథకాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో గల చిన్న , సన్నకారు రైతులు పశుపోషణ పైనే ఆధారపడి జీవనం సాగిస్తారన్నారు. పాడి పశువులు, గొర్రెలు, మేకలు పెంపకం ద్వారా జీవనోపాధి పొందుతున్నారని, అటువంటి పశువులు, గొర్రెలు, మేకలు మరణిస్తే రైతులకు ఆర్థికంగా నిలబడేందుకు ప్రభుత్వం వైయస్సార్ పశు భీమా పథకాన్ని అమలు చేస్తుందని చెప్పారు. సంవత్సరానికి రూ 36 వంతున మూడు సంవత్సరాల పాటు చెల్లిస్తే పశు భీమా పథకం వర్తిస్తుందన్నారు. వరదలు, తుఫానులు, పిడుగు పడి



చనిపోవుట, పాముకాటు, అటవీ జంతువులు దాడి, అగ్ని ప్రమాదం, రోడ్డు, రైలు ప్రమాదాలు, వ్యాధుల బారిన పడి చనిపోవడం వంటివి సంభవిస్తే పశు భీమా వస్తుందని ఏడి విజయ రెడ్డి చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు మోహన్, సాయినాథ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షపై అవగాహన సదస్సు



**ఆత్రేయపురం, జూన్ 21, (ప్రభాతవార్త):** ఆత్రేయపురం మండలం బొబ్బర్లంక గ్రామంలో జగనన్న సురక్షపై సచివాలయ స్థాయిలో అవగాహన సదస్సును పంచాయతీ కార్యదర్శి నిర్వహించారు. ఈ సదస్సులో ఆత్రేయపురం ఎంపీడీవో నాతి బుజ్జి, రాష్ట్ర ఔట్సోర్సింగ్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ కనుమూరి శ్రీనివాసరాజు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారథులు హాజరయ్యారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా జూలై ఒకటి నుంచి అన్ని గ్రామ వార్డు సచివాలయాల వద్ద ప్రత్యేక క్యాంపులు జరుగుతాయని తెలిపారు. ప్రత్యేక క్యాంపుల్లో ప్రధానంగా 11 రకాల సేవలు, ధ్రువీకరణ పత్రాల జారీకి ఎలాంటి సర్వీసు చార్జీలు వసూలు చేయకుండా ధ్రువపత్రాలు జారీ చేస్తారని తెలిపారు. మండల వ్యవసాయ కమిటీ అధ్యక్షుడు కనుమూరి శ్రీనివాసరాజు మాట్లాడుతూ వాలంటీర్లు గృహసారథులు ప్రతి కుటుంబాన్ని సందర్శించాలని, కన్వీనర్లు మండల స్థాయి అధికారులు ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి అవసరమైన సర్టిఫికెట్లు సర్వీసులో అందిస్తారని తెలిపారు. ఎంపీడీవో నాతి బుజ్జి మాట్లాడుతూ జూలై ఒకటో తేదీ నుండి జరిగే జగనన్న సురక్షలో భాగంగా గ్రామ సచివాలయంలో జారీ చేసే కుల, నివాస, ఆదాయ, జనన, మరణ, మ్యూ టేషన్ ఫర్ ట్రాన్సాక్షన్, మ్యారేజ్ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులో మొబైల్ నెంబర్ అప్డేట్, కొత్త రేషన్ కార్డు, రేషన్ కార్డు నమోదు, కౌలు గుర్తింపు కార్డులు తదితర 11 రకాల సర్వీసులు కోసం ఈనెల 24వ తేదీ నుండి వాలంటీర్లు, గృహ సారథులు ప్రతి కుటుంబాన్ని సందర్శించి అవసరమైన డాక్యుమెంట్లు తీసుకొని గ్రామ సభలో ఉచితంగా సర్టిఫికెట్లు అందిస్తారని తెలిపారు.

# మాలల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయండి

## - రెడ్డి సుబ్రహ్మణ్యంను ఆహ్వానించిన మహాసేన రాజేష్

**కొత్తపేట, జూన్ 21, (ప్రభాతవార్త):** మంగళగిరిలో ఈ నెల 27వ తేదీన జరగనున్న మాలల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని టీడీపీ ఎస్సీ స్టీరింగ్ కమిటీ సభ్యుడు మహాసేన రాజేష్ కోరారు. బుధవారం కొత్తపేటలో శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్, రామచంద్రాపురం నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం స్వగృహానికి విచ్చేసిన అయిన మంగళగిరిలో జరిగే సమావేశానికి హాజరు కావాలని కోరుతూ ఆహ్వానం అందజేసారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం నుంచి టీడీపీ మాల సామాజిక వర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు అభిమానులు సమావేశానికి భారీగా తరలివచ్చేటట్టు చూడాలని కోరారు. కొద్దిసేపు సుబ్రహ్మణ్యంతో ముచ్చటించారు.



# వైయస్సార్ స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు ఎంపికలు

**కోరుకొండ, జూన్ 21, (ప్రభాతవార్త):** కడపలో నిర్మించిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి స్పోర్ట్స్ స్కూల్ లో ప్రవేశాలకు విద్యార్థులను ఎంపిక చేస్తున్నట్లు కోరుకొండ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. దీనిలో 4వ తరగతి, 5వ తరగతి, విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని, నాలుగో తరగతి విద్యార్థులకు వారి వయసు 2023 ఆగస్టు ఒకటి నాటికి 8, 9 సంవత్సరాలు అయి ఉండాలని, అలాగే ఐదవ తరగతి విద్యార్థులకు 9, 10 సంవత్సరాలు నిండి ఉండాలని పేర్కొన్నారు. ఈ స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు 4వ తరగతి విద్యార్థులకు ప్రస్తుతం ఉన్న సీట్ల సంఖ్య బాలురు 20, బాలికలు 20, మొత్తం 40, అలాగే ఐదవ తరగతి విద్యార్థులు బాలురు 7, బాలికలు 4, మొత్తం 11 సీట్లు అందుబాటులోఉన్నాయని తెలిపారు. మండల స్థాయి ఎంపికలు ఈనెల 24వ తేదీ కోరుకొండ మండలం దోసకాయలపల్లి హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించబడునని ఆసక్తిగల తొమ్మిది పది సంవత్సరాలు విద్యార్థులు తమ తల్లిదండ్రులను వెంటబెట్టుకుని ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, స్టడీ సర్టిఫికెట్ వెంట పెట్టుకొని వచ్చి ఎంపికలో పాల్గొనవలసిందిగా కోరుతున్నామన్నారు. మండల స్థాయి ఎంపికలో చైర్మన్‌గా ఎంపీడీవో, ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీ ఎంపికలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# యానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**యానం, జూన్ 21, (ప్రభాతవార్త):** యానం నియోజకవర్గం యానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్ఆర్ ఇండోర్ స్టేడియంలో బుధవారం ఉదయం 8 గంటల నుండి ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని యోగాసనాలు వేశారు.

# ఫైనాన్స్ వింగ్ కాన్సెప్ట్‌పై విద్యార్థులకు క్విజ్ పోటీలు



**కోరుకొండ, జూన్ 21, (ప్రభాతవార్త):** కోరుకొండ బ్యాంక్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ విభాగం ఆదేశాల మేరకు కోరుకొండ యూనియన్ బ్యాంక్ మేనేజర్ బి.కృష్ణవేణి ఆధ్వర్యంలో మండలంలోని 14 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఫైనాన్స్ వింగ్ అనే కాన్సెప్ట్ మీద క్విజ్ కాంపిటేషన్‌ని కోరుకొండ మండల వనరుల కేంద్ర ఆవరణలో నిర్వహించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలలో తెలిపారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి టి.కుశలవదొర, మండల విద్యాశాఖ అధికారిణి ఎం.సుజాత ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందచేయడం జరిగిందన్నారు. మొదటి బహుమతి గాదరాడ హైస్కూల్ విద్యార్థులు జి రమ్యశ్రీ, కే.వీ.వీ.ఎస్ దీపక్, 5 వేల రూపాయలు నగదు బహుమతి, రెండవ బహుమతి గవర్నమెంట్ హై స్కూల్ కోరుకొండ ఎస్. హర్షిత, కె అశ్విత 4 వేల రూపాయలు, మూడో బహుమతి జడ్పీ హైస్కూల్ గుమ్మలూరు బి.యువశ్రీ, బి.గౌతమి కావ్య 3 వేల రూపాయలు నగదు బహుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. మొదటి ప్లేస్‌లో ఉన్న టీముని ఈనెల 28న జిల్లా హెడ్ క్వార్టర్ రాజమండ్రిలో నిర్వహించు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.మోహన్‌రావు, ఎంఆర్సిసిబ్బంది, యూనియన్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారన్నారు.

# పంట కాలువలో మహిళ మృతదేహం


**అమలాపురం రూరల్, జూన్ 21, (ప్రభాతవార్త):** అమలాపురం రూరల్ మండలం సవరప్పాలెం సమీపంలో గల పంట కాలువలో గుర్తుతెలియని మహిళ మృతదేహాన్ని బుధవారం పోలీసులు గుర్తించారు. పంట కాలువలో మృతదేహం ఉన్నట్లు తాలూకా పోలీసులకు సమాచారం అందింది. దాంతో తాలూకా ఎస్ఐ అందే పరదేశి ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. కాలువలో పడి ఉన్న మృతదేహాన్ని వెలికి తీశారు. మృతి చెందిన వ్యక్తి మహిళగా గుర్తించారు. అంతేకాకుండా 45 నుండి 55 సంవత్సరాలలోపు వయస్సు ఉంటుందని, మహిళ మృతదేహం ఉబ్బి, దుర్వాసన వస్తుందన్నారు. వీఆర్వో ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు తాలూకా ఎస్ఐ పరదేశి తెలిపారు. ఈమె ఆచూకీ తెలిసినవారు తాలూకా పోలీసులను సంప్రదించాలన్నారు.

# యోగాతో మానసిక శారీరక ఒత్తిడి కి దూరం



**ముమ్మిడివరం, జూన్ 21, (ప్రభాతవార్త):** క్షణికావేశం వల్ల ఎన్నో అనర్థాలు జరిగి నేరాలు పెరిగిపోతున్నాయి అని, మానసికంగా దృఢంగా ఉంటే నేరాలు తగ్గుతాయని అది యోగా ధ్యానం వల్ల సాధ్యమని ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి ఎండి రహంతుల్లా పేర్కొన్నారు. స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను హెల్దీ లైఫ్ జిమ్ యోగా గురు వాసంశెట్టి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మహమ్మద్ రెహమతుల్ల విచ్చేసి ఆసనాలు, సూర్య నమస్కారాలు వేసారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేఎల్వి ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు జీవి రామారావు, రాజు,సిద్ధార్థ కుమార్, హాలీహాసన్, చిట్టూరి ప్రవీణ్, కోలా రాఘవేంద్ర, మెహర్ ప్రసాద్ చిన్నారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## పంట కాలువలలో పూడికలు తొలగించాలి



**తాళ్లరేవు, జూన్ 21, (ప్రభాతవార్త):** తాళ్లరేవు మండల పరిధిలోని పలు ప్రధాన పంట కాలవల్లో పూడికలు పెరిగిపోవడంతో సాగునీరు పూర్తిస్థాయిలో అందక రైతులు తీవ్ర బంధువులు పడుతున్నారు తొలకరి ప్రారంభమైనప్పటికీ అటు వర్షాలు లేకపోవడంతో పాటు ఇటు కాలువ నీరు పూర్తిస్థాయిలో అందక పోవడంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు. ప్రధానంగా ఇంజరం వంతెన వద్ద పూడికలు పెరిగిపోవడంతో పాటు తూములు మూసుకుపోయి నీరు పారని పరిస్థితి నెలకొంది. ఎన్ని మార్లు ఫిర్యాదు చేసిన ఇరిగేషన్ అధికారులు ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు వాపోతున్నారు. సాగు ప్రారంభంలోనే సాగునీటి సమస్య తలెత్తితే రైతులు కోలు కోలేరని పలువురు అంటున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి కూడికలు తొలగించడంతోపాటు పంట కాలువలకు పూర్తిస్థాయిలో నీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు.

## కౌలు రైతు కార్డులు తప్పనిసరి : తాసిల్దార్ ఐపీ శెట్టి



**ఆలమూరు, జూన్ 21, (ప్రభాతవార్త):** కౌలు రైతులకు గుర్తింపు కార్డులు తప్పనిసరని తాసిల్దార్ ఐపీ.శెట్టి అన్నారు. మంగళ వారం ఆయన మండల కేంద్రమైన ఆలమూరు తాసిల్దార్ కార్యాలయం ఆవరణ నందు వీఆర్వోలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి ఖరీఫ్ సీజన్ సమీపించటం, కౌలు ఒప్పందాలు జరుగుతుండటంతో దరఖాస్తులు వస్తున్నాయ న్నారు. మండలంలో ఈ సీజన్‌లో మొత్తం 3,538 కౌలు కార్డులు మంజూరు చేయాలని అధికారులు లక్ష్యంగా నిర్ణయిం చగా 786 దరఖాస్తులు స్వీకరించామన్నారు. అలాగే కౌలు రైతులు ప్రతి ఒక్కరు కూడా ఈ కార్డులను పొందడం వలన మార్కెట్లో ధాన్యానికి తగిన ధర లేనపుడు మద్దతు ధరకు ప్రభు త్వానికి అమ్ముకోవాలంటే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు తప్పనిసరని, ప్రభుత్వం నుండి పొందే అనేక ప్రయోజనాలు పంట నష్టపరిహారం,రైతు భరోసా, విత్తనాలు, ఎరువులు ఇతర రాయితీలు, పొందడానికి కౌలు రైతు కార్డు ఉపయోగప డుతుందని ప్రతి ఒక్క కౌలురైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా భూమి యజమానులు కౌలు రైతులకు సహకరించాలన్నారు. మరిన్ని వివరాలకు గ్రామ సచివాలయంలో వీఆర్వోలను సంప్రదించాలన్నారు.

## డాక్టరేట్ పొందిన రమేష్‌ను సత్కరించిన కళాశాల యాజమాన్యం



**దేవరపల్లి, జూన్ 21, (ప్రభాతవార్త):** తమ కళాశాలలో చదువుకున్న విద్యార్థికి డాక్టర్ రేట్ రావడం ఎంతో అభినందనీయమని దేవర పల్లి బి హెచ్ ఎస్ ఆర్ అండ్ విఎల్ఎం డిగ్రీ పిజి కళాశాల చైర్మన్ అండ్ కరస్పాండెంట్ డి. సువర్ణ రాజు అన్నారు.హో బుధవారం కళాశాలలో చదువుకున్న పూర్వపు విద్యార్థి కోవిడ్ 19 సమయంలో చేసిన సేవలకు గుర్తింపుగా ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన ఈతకోట రమేష్ బాబుకు కళాశాల యాజ మాన్యం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రిన్సిపాల్ బిడిఎన్ కుమార్ అధ్యక్షత వహించారు. అభినందన సభలో పాల్గొన్న కళాశాల చైర్మన్ డి.సువర్ణరాజు మాట్లాడుతూ రమేష్ బాబు తమ కళాశాలలో బిఎస్సి బయో కెమిస్ట్రీ చదువుకొని డి ఎం ఎల్ టి పూర్తిచేసి కరోనా సమయంలో పేద ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారని తెలిపారు. అనంతరం యాజమాన్యం, అధ్యా పకులు రమేష్ బాబును ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కె. సూర్యారావు, జి దీవెన లీల, సరిపల్లి వెంకటేష్, జనసేన పార్టీ నాయకులు. కాట్నం గణేష్, చప్పటి శివ నాగ ప్రసాద్, కె. సత్తిబాబు. కవల సీతారత్న సూర్య కుమారి, సలాది వేణు మాధవి, జెకె. ఏ.సతీష్. తదితరులు పాల్గొన్నారు.

# బి.బి.ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నగదు పురస్కారాలు

### బి.బి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బండారు శివరామకృష్ణ



**ఆలమూరు, జూన్ 21, (ప్రభాతవార్త):** ఆలమూరు మండలం సంధి పూడి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బి.బి.ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బుధవారం పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి పురస్కారాలను అందజే శారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల చదువు నిమిత్తం నగదు బహుమతులుగా గత 15 సంవత్సరాల నుండి ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జనార్దన్ రావు అధ్యక్షత వహిం చగా ముఖ్య అతిథిగా బి.బి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బండారు శివరామకృష్ణ ఆయన కుటుంబ సభ్యులతో హాజరైనారు.ముందుగా పదవ తరగతిలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన పెయ్యల చంద్రలేఖకు 5000 రూపాయలు, ద్వితీయ స్థానం సాధించిన తోరాటి రమ్యకి 3000 రూపాయలు నగదు బహుమతులు అంద జేశారు. అలాగే గత సంవత్సరం పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పూర్తి చేసుకుని ద్వితీయ సంవత్సరంలో అడుగు పెట్టబోతున్న నైమాల శైలజకి 5000 రూపాయలు, మేడిశెట్టి దుర్గాభవానికి 3000 రూపాయలు మొత్తంగా కలిపి 16 వేల రూపాయలు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం ఈ సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందని గత 15 సంవత్సరాల నుండి ఈ నగదు బహుమతులను విద్యార్థులకు అందజేస్తున్నా మన్నారు. అలాగే గ్రామంలో ఉన్న విద్యార్థులు ప్రతి ఒక్కరు కూడా ఉన్నత ప్రతిభను కనబరిచి గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలన్నారు. గ్రామ పెద్దలు పాల్గొని శివరామకృష్ణ కుటుంబ సభ్యులు చేస్తున్న సేవలను, విద్యార్థులను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట భవాని వెంకటే శ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**మామిడికుదురు, జూన్ 21, (ప్రభాతవార్త):** మామిడికుదురు దీప్తి డిగ్రీ, జూనియర్, నగరం సాయి దీప్తి కళాశాలల్లో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రముఖ యోగా గురువు డాక్టర్ చిట్టూరి చంద్రశేఖర్ పర్యవేక్షణలో విద్యార్థులచే పలు రకాల యోగాసనాలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాభ్య సనంతో మానసిక, శరీరక ఆరోగ్యం దృఢపడుతుందని తెలిపారు. అనంతరం ఆయనకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దీప్తి కళాశాల ప్రిన్సిపాల్ డి. వి. వి. సత్యనారాయణ, సాయి దీప్తి ప్రిన్సిపాల్ జె.శివప్రసాద్, ఆయా సబ్జెక్టుల అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**బీజేపీ ఆధ్వర్యంలో...** భారతీయ జనతా పార్టీ మామిడికుదురు మం డల నాయకులు స్థానిక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో యోగా ఉపాధ్యాయుడు తాటికాయల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో యోగా



సనాలు వేశారు. యోగాసనాల వల్ల మానవాళికి మానసిక ప్రశాంతత తో పాటు, శరీర దారుడ్యం చేకూరుతుందని ఆయన తెలిపారు. మండల బీజేపీ అధ్యక్షుడు మెండా ఆదినారాయణ, కంకిపాటి సుబ్బారావు, కటికిరెడ్డి గంగాధరం, ఏడిద బాబులు, అడపా వెంకటరత్నం, బైరిశెట్టి దుర్గా రామకృష్ణ, పిచ్చుక పోలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 'వారాహి' యాత్రతో జనసేన బలం బయటపడుతోంది

### వారాహి యాత్ర సమన్వయకర్త గడసాల అప్పారావు



**అంబాజీపేట, జూన్ 21, (ప్రభాతవార్త):** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలలో జనసేనాని పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్రతో జనసేన బలం బయటపడుతోందని పి. గన్నవరం నియోజకవర్గ వారాహి యాత్ర సమన్వయకర్త గడసాల అప్పారావు అన్నారు. జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొమ్మేటి సాయికృష్ణ ఆధ్వర్యంలో మొసలపల్లి గ్రామంలో సుమారు 40 మంది యువ జన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వైసిపి) నుండి జనసేన పార్టీలో గడసాల అప్పారావు సమక్షంలో బుధవారం చేరారు. ఈ సందర్భం గా అప్పారావు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వుడ్ అయిన పి.గన్నవరం నియోజవర్గంలో జనసేన పార్టీ బలంగా ఉందని, వారాహి యాత్ర కోనసీమ ముఖద్వారం ముమ్మిడివరం నియోజవర్గంలో ప్రవేశిం చడంతో జనసైనికుల్లో ఉన్న ఉత్సాహం మరింత ఉరకలెత్తుతోం దన్నారు. అధికార వైసీపీ పార్టీ అరాచక, ప్రజా వ్యతిరేక పాలనకు విసుగు చెందిన ఆ పార్టీకి చెందిన కార్యకర్తలే జనసేనతో జతకడు తున్నారన్నారు. వారాహి యాత్ర ఈనెల 23న పి.గన్నవరం నియో జకవర్గంలో అడుగుపెట్టేసరికి జనసేన పార్టీలో చేరే వారి సంఖ్య మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకు ముందు జనసేన పార్టీలో చేరిన నూకపేయి దుర్గా భవాని, నూక పేయి పుష్పలత, కోటుం సంతోష్ కుమార్, పెచ్చెట్టి వీరప్రసాద్, వాసంశెట్టి శ్రీనివాస్, నూకపేయి లక్ష్మి, వాసంశెట్టి వెంకటేశ్వరరావు, కె.దుర్గాప్రసాద్ నాయుడు, సానబోయిన వెంకటేశ్వరరావు, బండారు సత్యనారాయణ, తదితరులకు పార్టీ కండువాలు వేసి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సాకా బాబూజీ, దాసరి వీర వెంకట సత్యనారాయణ, నూకపేయి సూర్యచంద్రరావు, మట్టపర్తి సోమేశ్వరరావు, పితాని రామకృష్ణ, బండారు అబ్బులు, మట్టపర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి రహదారుల అభివృద్ధి పట్టని ప్రభుత్వం...ధర్నా చేస్తామని బిజెపి హెచ్చరిక





**తాళ్ళపూడి, జూన్ 21, (ప్రభాతవార్త):** కొవ్వూరు నియోజక వర్గంలోని తాళ్లపూడి మండలం తాళ్ళపూడి, ప్రక్కిలంక వేగేశ్వరపురం గ్రామా లలో ఆర్ అండ్ బి రోడ్లను పునః నిర్మాణం వెంటనే చేపట్టాలని, లేకుంటే ప్రజలతో కలిసి ఈ రోడ్ల సమస్య పరిష్కారం కోసం నిరాహార దీక్ష చేస్తాం అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిక్కీ నాగేంద్ర హెచ్చరించారు. తాళ్లపూడి మండలంలో పలు రోడ్లు కొన్ని సంవత్సరాలుగా అస్తవ్యస్తంగా ఉన్నాయని, ముఖ్యంగా తాళ్లపూడి ప్రక్కిలంక, వేగేశ్వరపురం తాళ్లపూడి రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. ఈ రోడ్లు మీదగా ప్రయాణిస్తున్న ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షానికి రోడ్లు చెరువులుగా మారాయి.

పెద్ద పెద్ద గుంతలతో ప్రమాద కరమైన చెరువుల మారాయని అన్నారు. బిజెపి మండల అధ్యక్షులు గోకవరపు రమేష్ గారి ఆధ్వర్యంలో ఈ రోజు తాళ్లపూడి ప్రక్కిలంక వేగేశ్వరపురం గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ... విద్యార్థులు, వృద్ధులు, మహిళలు, రైతులు, చిరు వ్యాపారులు ఆ రోడ్ల పైనే ప్రయాణిం చాల్సి వస్తుంది. ప్రజలు ఇంతగా ఇబ్బందులు పడుతున్నా ప్రజా ప్రతినిధులు అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదని, సంవత్సరాలు తరబడి ప్రజా సమస్యలను సమస్య లుగానే మిగిలిపోతున్నాయని, గత టిడిపి ప్రస్తుత వైసిపి ప్రభుత్వా లకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఈ రోడ్ల నిర్మాణం కాదు కదా, కనీసం రోడ్ల మరమ్మత్తులు కూడా చేపట్టలేదన్నారు. తాళ్లపూడి ప్రక్కిలంక వేగేశ్వరపురం గ్రామాలలో రోడ్లను పునః నిర్మాణం వెంటనే చేపట్టాలి. లేకుంటే ప్రజలతో కలిసి ఈ రోడ్ల సమస్య పరిష్కారం కోసం నిరాహార దీక్ష చేస్తాం అని పిక్కి నాగేంద్ర ప్రభుత్వా నికి హెచ్చరించారు. బిజెపి నాయకులు బూసి సురేంద్రనాథ్ బెనర్జీ మాట్లాడుతూ, వరుసగా గత ఏడు సంవత్సరాలుగా మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ ప్రాంతంలో సమస్యలు పరిష్కారం కాకపోవడం దురదృష్టకరం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తిరుమలశెట్టి కృష్ణ, గోకవరపు జితేంద్ర రవి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య



**చాగల్లు, జూన్ 21, (ప్రభాతవార్త):** తూర్పు గోదావరి జిల్లా,చాగల్లు మండలం ఊనగట్ల గ్రామానికి చెందిన గోడపాటి రంగారావు తండ్రి బాబూజీ రావు వయసు 60 సంవత్సరాలు అను అతను 19-6-2023 రాత్రి పురుగుల మందు తాగినట్లు అతనిని చాగల్లు ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం 8 గంటలకు చనిపోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అతను సొంత భూమి 80 సెంట్లు మరియు కొంత భూమిని కౌలుకు వ్యవసాయం చేస్తున్నట్లు దానివల్ల అప్పుల పాలై ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ నందు రిపోర్ట్ ఇచ్చారని దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ రమేష్ తెలిపారు.

## పారిశుధ్య పనులు తనిఖీ చేసిన అదనపు కమిషనర్



**కాకినాడ సిటీ, జూన్ 21, (ప్రభాతవార్త):** నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు బుధవారం 2 సర్కిళ్ళ పరిధిలోని పేర్రాజుపేట, శ్రీనగర్ ప్రాంతాలలో పారిశుధ్య పను లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొన్నిచోట్ల చెత్త తొలగింపులో సిబ్బంది అలసత్వాన్ని గుర్తించారు. మెరుగైన పారిశుధ్య నిర్వహణ కోసం ఎన్నో పాలనా సంస్కరణలు అమలు చేస్తున్నప్పటికీ కొంతమంది క్రింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా ఏడిసి నాగ నరసింహారావు మాట్లాడుతూ ప్రజలు తడి పొడి-చెత్తను వేరువేరుగానే ఇవ్వాలని స్పష్టం చేశారు. అలాగే సేకరిం చిన చెత్తను విభజించి హూపర్ టిప్పర్ వాహనాలలో తరలించా లని ఆదేశించారు. ఆదివారం కూడా చెత్త సేకరణ జరగాల్సిం దేనని స్పష్టం చేశారు. ఆ మేరకు చెత్తను సేకరించే ఏజెన్సీకి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు ఈ విషయంలో ప్రత్యేక బాధ్యత తీసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. పారిశుధ్య సేవల్లో ఎలాంటి లోపాలు గుర్తించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు కూడా సిబ్బందికి సహకరించి తడి పొడి చెత్తను వేరువేరుగా అందించాలని కోరారు. ఈ సందర్భం గా ఐదు డివిజన్‌లలో పూడికతీత పనులను ఏడిసి నాగ నరసింహారావు పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ జిలానీ సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## మంత్రిపై ఆరోపణలు సత్యదూరం : ఎంఎల్సీ కుడుపూడి



**అమలాపురం, జూన్ 21, (ప్రభాతవార్త):** అమలాపురం అల్లర్ల కేసుల్లో 900 మందిని తప్పించామని, మంత్రి విశ్వరూప్ పెద్ద మనసుకు ఇది తార్కాణమని ఉభయరాష్ట్రాల శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు, ఎంఎల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు అన్నారు. స్థానిక శెట్టిబలిజ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాసంశెట్టి సుభాష్ వద్ద మంత్రి రెండుకోట్ల రూపాయలు తీసుకున్నారని చెప్పడం సత్య దూరం అన్నారు. మంత్రి విశ్వరూప్ దానశీలని ఏడాదికి కోటి రూపాయలు పేదలకు పంచుతారని గతంలో తాను ఎందరినో రాజకీయ నేతలను చూసానని, విశ్వరూప్‌లా ఎవరూ జేబులో ని డబ్బులు దానం చేయడం చూడలేదని ఎంఎల్సీ కుడుపూడి అన్నారు. సుభాష్ చేసిన తప్పుడు ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. అలాగే నేతలు విశ్వరూప్, పిల్లి సుభాష్ చంద్ర బోస్, చెల్లుబోయిన వేణుగోపాల్ కృష్ణ, తోట త్రిమూర్తులు ముఖ్యంగా ముఖ్యమంత్రి, జగన్, ఎంపీ మిదున్ రెడ్డి సహకా రంతో అల్లర్ల కేసులు నుంచి 900మంది తప్పించడమే గాకుం డా కులస్తులకు పలువురు సహకారంతో రూ 50 లక్షల సాయం చేసామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రెడ్డి నాగేంద్ర మణి, పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు సంసాని బులినాని, కౌన్సిలర్ చిట్టూరి పెదబాబు, నాయకులు మట్టపర్తి నాగేంద్ర, కుడుపూడి బాబు, మొల్లేటి సాయి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ విస్తరణ అధికారిగా శ్రావణ్ కుమార్



**చాగల్లు, జూన్ 21, (ప్రభాతవార్త):** తూర్పుగోదావరి జిల్లా, చాగల్లు మండల పంచాయతీ విస్తరణాధికారి ఈవోపీఆర్‌డిగా శ్రావణ కుమార్ బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా కృష్ణాజిల్లా కలిదిండి మండలం నుంచి బదిలీపై చాగల్లు మండలానికి విచ్చేసి బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఎంపిపీ మట్టా వీరాస్వామి, ఎంపిడివో బి. రాం ప్రసాద్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు.

# విద్యుత్ షాక్‌కు గురై లైన్ మెన్ మృతి




**గోపాలపురం, జూన్ 21, (ప్రభాతవార్త):** విధి నిర్వాహణలో ఉండగా విధ్యుత్ షాక్కు గురై లైన్ మెన్ స్తంభంపై నుంచి కింద సిమెంట్ రోడ్డుపై పడి మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలోని చిట్యాల గ్రామంలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాటకోటేశ్వరానికి చెందిన కోలా వెంకట గోపాలకృష్ణ అలియాస్ గోపి(45) చిట్యాలలో లైన్ మెన్‌గా పని చేస్తున్నాడు. స్తంభం ఎక్కి మరమత్తులు చేస్తుండగా షాక్కుకు గురై, స్తంభంపై నుంచి కింద సిమెంట్ రోడ్డుపై పడటంతో తలకు బలమైన దెబ్బ తగిలింది. దీంతో అతన్ని వెంటనే వైద్య సహాయం నిమిత్తం గోపాలపురం ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు ఎస్సై కే.రామకృష్ణ తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామన్నారు. అయితే గోపి మృతదేహాన్ని పోస్ట్‌మార్టానికి తరలించకుండా జరిగిన వృత్తాంతాన్ని పరిశీలించి మృతుని కుటుంబానికి తగు న్యాయం చెయ్యాలని యూనియన్ నాయకులు కొంతసేపు పట్టుబట్టారు. గోపికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# కేంద్ర హోం సెక్రటరీకి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం, జూన్ 21, (ప్రభాతవార్త):** యానం నియోజకవర్గం యానం కేంద్ర హోం సెక్రటరీకి యానంలోని పలు సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ వినతిపత్రం అందించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే గొల్లపల్లి బుధవారం కేంద్ర హోం సెక్రటరిని కలిసి యానంలో ఉన్న మద్యం దుకాణాల్లో ఎం ఆర్ పి ధరలకు విక్రయాలు జరగడం లేదు అని అధిక మొత్తంలో చుట్టుప్రక్కల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోనికి రవాణా చేస్తున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఎం ఆర్ పి ధరలకు విక్రయాలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి అదేశాలు జారీచేయాలని కోరారు. యానాంలో గత రెండు సంవత్సరాల నుండి ఆయుష్మాన్ భారత్ ఉపయోగంలో లేకపోవడం వల్ల ఎంతమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయిన సందర్భంలు ఉన్నాయని కాకినాడలో ఉన్న ప్రైవేట్ హాస్పిటల్స్ ఆయుష్మాన్ భారత్ ద్వారా వైద్యం చేయడం లేదని అటువంటి హాస్పిటల్స్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని కోరారు. ఆరోగ్యశాఖ, విద్య శాఖలో తప్పుడు ధృవపత్రాలు కోసం గతంలో నిర్వహించిన సర్వేలో వారి పేర్ల జాబితాని ఢిల్లీ హోం సెక్రటరీ అందజేశామని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఐలాండ్ నంబర్ 5 లో కోట్ల రూపాయల అవినీతి పనులకి సంబంధించి సీబీఐ విచారణకి అప్పగించడం జరిగింది కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నట్టు సమాచారం లేదని తక్షణమే అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.గత సంవత్సరం వచ్చిన భారీ వరదలకి యానంలో రక్షణ గట్టు పూర్తిగా నాశనం అయ్యింది దాన్ని పునర్మానించడానికి పుదుచ్చేరి ప్రభుత్వం చర్యలు తీసుకుంటామని చెప్పి సంవత్సరం కావస్తున్న ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మళ్లీ విపత్తులు సంభవిస్తే నష్టం మరింత ఎక్కువ అయ్యే అవకాశం ఉందని ప్రభుత్వం స్పందించి తక్షణమే రక్షణ గట్టు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

# బీసీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

## - ఆంధ్రప్రదేశ్ బి.సి ఫెడరేషన్ పిలుపు



**కాకినాడ సిటీ, జూన్ 21, (ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్ బి.సి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 25న కాకినాడ సూర్య కళామందిర్‌లో జరిగే ఆంధ్రప్రదేశ్ బి.సిల ఆత్మగౌరవ సభకు సంబంధించిన ఏర్పాట్లు కార్యచరణ ప్రణాళికపై బి.సి సంఘాలు బి.సి కుల సంఘాల ప్రతినిధులు బుధవారం మల్లాడి రామారావు చారిటబుల్ ట్రస్ట్ ఆఫీసులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీల ఆత్మగౌరవ సభకు అన్ని బీసీ సంఘాల, బీసీ కుల సంఘాల నాయకులతో పాటు బీసీ లందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఏ రాజకీయ పార్టీకి సంఘానికి సంబంధించిన సమావేశం కాదని,బీసీల ఆత్మగౌరవం కోసం నిర్వహిస్తున్న సమావేశం అని ఈ సందర్భంగా నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా 25వ తారీకున జరిగే సమావేశానికి ముఖ్య అతిథిగా తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, మల్లాడి కృష్ణారావును ఆహ్వానించి కార్యక్రమం ఏర్పాట్లు వివరాలను వివరించడం జరిగింది. దీనిలో భాగంగా కాకినాడ సమావేశంలో మల్లాడి కృష్ణారావు బి.సి సంఘాల ప్రతినిధులు సత్కరించారు. ఈ సందర్భంగా మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ బిసిలకు ఏ సమస్య వచ్చినా అండగా నిలబడతానని, అన్ని ప్రభుత్వాల, రాజకీయ పార్టీల దృష్టికి బి.సిల సమస్యలను తీసుకు వెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర సమన్వయకర్త పప్పు దుర్గా రమేష్, బహుజన యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షులు చొల్లంగి వేణుగోపాల్, మల్లాడి రామారావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మల్లాడి రాజేంద్రప్రసాద్, జాతీయ బీసీ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెబ్బిలి రవికుమార్, ధన్వంతరి నాయి బ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సుందరపల్లి వివిఎస్ గోపాలకృష్ణ, రమ్య హాస్పిటల్ అధినేత ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్సిపి డాక్టర్స్ విభాగం అధ్యక్షులు పితాని అన్నవరం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరారావు, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు ఆవుపాటి ఉమాశంకర్, అగ్నికుల క్షత్రియ యూత్ నాయకులు మల్లాడి రాజు, శెట్టిబలిజ జన జాగృతి నాయకులు రాయుడు నాగేశ్వరరావు,కర్రి గోపాలకృష్ణ, బి.సి సేన జిల్లా అధ్యక్షుడు వెంకట రమణ, బిజెపి నాయకులు కర్రి చిట్టిబాబు కొక్కిలగడ్డ గంగరాజు, కాకినాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధోని చిట్టిబాబు, బిజెపి నాయకులు దొడ్డి వీరేంద్ర, శెట్టి బలిజ యూత్ నాయకులు అనసూరి సతీష్, బిజెపి టిడిపి నాయకులు సేరు చిన్న, సంఘం నాయకులు వీరెల్లి ఏసు, మత్స్యకార రాష్ట్ర కమిటీ సభ్యులు చింతపల్లి తాతారావు, గంపల సత్యానందం, గరికిన రాంబాబు, టిడిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుల ఎదండుప్రోలు నాగబాబు తదితరులు హాజరయ్యారు.

# నేడు అమలాపురంలో వారాహి యాత్ర వదంతులు నమ్మవద్దు : జనసేన

**అమలాపురం, జూన్ 21, (ప్రభాతవార్త):** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 'వారాహి యాత్ర' అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో షెడ్యూల్ ప్రకారమే గురువారం జరుగుతుందని అమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి శెట్టిబత్తుల రాజబాబు అన్నారు. బుధవారం అమలాపురంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ అమలాపురంలో 'వారాహియాత్ర' షెడ్యూల్ మారినట్లు కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని యాత్ర విషయంలో వస్తున్న పుకార్లు నమ్మవద్దని పేర్కొన్నారు. నియోజకవర్గ సమన్వయకర్తలు మలిరెడ్డి శ్రీనివాస్, అత్తి సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగాడి శ్రీనుబాబుతో కలిసి నిర్వహించిన ఈ సమావేశంలో గురువారం జరగనున్న వారాహి యాత్ర నిమిత్తం ముందస్తుగా 21వ తేదీ బుధవారం రాత్రి పవన్ కళ్యాణ్ అమలాపురం చేరుకుంటారని రాజబాబు తెలిపారు. 22వ తేదీ గురువారం ఉదయం పట్టణంలోని నల్లవంతెన సమీపంలో గల సత్యనారాయణ గార్డెన్స్ నందు నియోజక వర్గంలోని ప్రముఖులతో సమావేశం అవుతారని అనంతరం 'జనవాణి కార్యక్రమం' తదుపరి మహిళలతో ఏర్పాటు చేసే సమావేశంలో పవన్ కళ్యాణ్ పాల్గొంటారని వెల్లడించారు. సాయంత్రం 5 గంటల నుండి నల్ల వంతెన, ముమ్మిడివరం గేటు మీదుగా గడియార స్తంభం సెంటర్ వరకూ రోడ్ షో జరుగుతుందని అనంతరం గడియార స్తంభం సెంటర్ వద్ద బహిరంగ సభ జరుగుతుందని ఆయన తెలిపారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చి ఈ యాత్రను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఇందులో మహాదశ నాగేశ్వరరావు, సుదా చిన్న, చిక్కాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# యోగా జీవితంలో ఒక భాగం కావాలి




**రాజానగరం, జూన్ 21, (ప్రభాతవార్త):** తొమ్మిదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, గైట్ కళాశాల, జి.ఎస్.ఎల్ మెడికల్ కళాశాలలలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు ప్రత్యేక అతిథిగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య టి. అశోక్ పాల్గొన్నారు.వీసీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాని జీవితంలో ఒక భాగం చేసుకోవాలని ప్రతినిత్యం యోగ సాధన చేయడం ద్వారా శారీరక అభివృద్ధి, మానసిక వికాసం పొందవచ్చునని విశ్వవిద్యాలయంలో కూడా యోగాపై వివిధ కోర్సులు ప్రవేశపెడతామని విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ఈ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అలాగే ప్రతి గ్రామానికి యోగ యొక్క ప్రాధాన్యతను తెలియజేయాలని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య అశోక్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి యోగ సాధన చేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.కానవరం శ్రీ రావర్తి రామ యోగ ఇనిస్టిట్యూట్‌కి చెందిన డా.ఎంవిజీఎస్ శర్మ, ప్రిన్సిపాల్ ఎన్.శివశంకర్, యోగ టీచర్ కె. అప్పలరాజు ఆధ్వర్యంలో వివిధ యోగాసనాలు అధ్యాపకులు, విద్యార్థుల చేత వేయించి వాటి ప్రాధాన్యతను, ఆరోగ్యపరంగా వాటి ప్రయోజనాలను వివరించారు.వివిధ యోగా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.సుబ్బారావు, ఎంపీఈడి స్టాఫ్‌ని, యోగాశ్రమ బృందాన్ని, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్స్‌ను వీసీ అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్స్, డీన్స్,గైట్ ప్రిన్సిపాల్ యం.వి.ఎస్ ప్రసాద్, కె.వల్లి మాధవి, ఎ.తేజస్వి రాజు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**అమలాపురం రూరల్, జూన్ 21, (ప్రభాతవార్త):** మారుతున్న పరిస్థితుల దృష్ట్యా నిత్యం యోగా చేస్తే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ మధుసూదన్ సూచించారు. ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమలాపురం రూరల్ మండలం ఏ వేమవరప్పాడులో బుధవారం నిర్వహించిన యోగ సదస్సుకు పీడీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి హామీ పథకం సిబ్బంది, కూలీలతో కలిసి యోగా చేశారు. ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఒత్తిడిలను అధిగమించి మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఉప'యోగా'లెన్నో..

## అంబాజీపేటలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**అంబాజీపేట, జూన్ 21, (ప్రభాతవార్త):** వయస్సుతో తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ నిత్యం యోగాను అభ్యసించడం ద్వారా శారీరక,మానసిక రుగ్మతల బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని యోగా గురువు డాక్టర్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మాచవరంలో ఉన్న స్వామి వివేకానంద యోగా ఆశ్రమంలో యోగా గురువు శ్రీనివాస్ ఆద్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. యోగా విద్య, జీవన నైపుణ్యం, ప్రణాయామాలు గురించి యోగా శ్రీనివాస్ వివరించారు. ప్రతిరోజు ఒక గంట సమయంలో ప్రణాయమాలు, సూర్య నమస్కారములు చేస్తే ఒత్తిడి తగ్గి ఊపిరితిత్తులు, శ్వాసకు సంబంధించిన వ్యాధుల నుండి దూరం కావచ్చున్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్ ఇన్చార్జి హెచ్ఎం బొక్కా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కోనసీమ ఆయుష్ ఆధ్వర్యంలో యోగా డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యులు సుందరకుమార్, హెూమియోపతి వైద్యులు శ్రీనివాస్‌లు యోగపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెన్నపు సత్యనారాయణ, ఫిజికల్ డైరెక్టర్ కె.ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రోత్తంగా వారాహి షోడశ రాత్రి పుజా మహోత్సవాలు



**అమలాపురం టౌన్, జూన్ 21, (ప్రభాతవార్త):** స్టానిక శ్రీ ఆదిశేష నిలయమునందు అమావాస్య నుండి పౌర్ణమి వరకు నిర్వహిస్తున్న వారాహి షోడశరాత్రి పూజామహోత్సవాలలో భాగంగా మూడోవరోజు స్వప్న వారాహి మూలమంత్రం సామూహిక జపం, అష్టోత్తర పూజ, మహావారాహి మూలమంత్ర ఆహూతులు సమర్పించారు. వారాహి నిషాదేవత అని రాత్రి 10 గంటల నుండి 4 గంటల వరకు చేసే జపం, పూజ, హెూమాల ద్వారా అత్యద్భుతమైన ఫలితాలు పొందవచ్చుని, సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండటానికి రైతులు వారాహి అమ్మవారిని ఆరాధించవచ్చని నిర్వాహకులు తెలిపారు.

# గిరిజన మహిళల జీవనోపాధిపై అవగాహన



**ప్రత్తిపాడు, జూన్ 21, (ప్రభాతవార్త):** గిరిజన మహిళలు జీవనోపాదుల సమస్యలపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.శ్రీరమణి కల్పించారు. ఉప ప్రణాళిక గిరిజన ప్రాంతమైన బురద కోట గిరిజన గ్రామంలో ఎస్ హెచ్ జి మహిళా సంఘాలతో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. కొండపల్లి, బాపన్నదార, బురదకోట కే.మిర్తివాడ గిరిజన గ్రామాల్లో సందర్శించారు. మహిళా సమస్యలు జీవనోపాదులపై ఉపాధి అవకాశాలపై పొదుపు చేసుకునే అంశాలను వివరించడం జరిగింది. ప్రతి గిరిజన మహిళ ఉన్నత స్థానానికి ఎదగాలని, ఆర్థికంగా జీవనోపాధి పెంపొందించుకుంటూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వైయస్సార్ క్రాంతి పదం ద్వారా వారికి చెందాల్సిన అన్ని రకాల సదుపాయాలను అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపిఎం ఆర్. బాబురావు, చింతరాజు, ఏపిఎం వెంకట్ ఎనుగంటి, సీసీలు శ్రీను కార్తీక్ అకౌంటెంట్ నాగేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

Print and Published Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajahmahendravaram - 533 103, Phone : 2469407, 2469408, RNI No. 64863/96, Editor: Damerla Sai Baba, Responsible for election of News-under the PRB Act. Regd.No. H/SD/337/90-11 Air Surcharge : Delhi : 40Ps








# 'సలార్' ముచ్చట్లు




పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన తాజా చిత్రాల్లో ఇక తదుపరి రిలీజ్‌కు సిద్ధమైన చిత్రం సలార్.. ఈ సెన్సేషనల్ ఫ్రాంచైజ్‌ని దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తు న్నారు. ఈసినిమాపై తాజాగా మరికొన్ని ఇంట్రెస్టింగ్ అంశాలు బయటకు వచ్చా యి.. ఈచిత్రం యాక్షన్ ఎలి మెంట్స్‌తో ఫిల్ అయి ఉందని తెలిసింది. హాలీవుడ్ సెన్సేషనల్ సిరీస్ గేమ్ ఆఫ్ థ్రోన్స్ టైప్ ఫీస్ట్‌ను ఈ చిత్రం అందించనుందని టాక్.. ఈ చిత్రం కచ్చితంగా ప్రతి ఒకకరి అంచ నాలు, ఊహలకు అందని విధంగా ఉండబోతోతుందని మేకర్స్ తెలి పారు.. ఈసినిమాను డార్క్ సెంట్రిక్ థీమ్‌లో తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. దీంతో ఐమ్యాక్స్ వెర్షన్‌లో మూవీ లవర్స్‌కి నెక్ట్స్ లెవల్ ట్రీట్‌ను అందిస్తుందని సమాచారం.. పవర్‌ప్యాక్డ్ ఎలిమెంట్స్‌తో సలార్ ఇపుడు రాబోతోందని అంటున్నారు. సెప్టెంబర్‌లో ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఈవెంట్ పిక్స్: ఇంటర్నేషనల్ యోగాడే లో సెలబ్రిటీలు





# నాని 30వ మూవీ 75శాతం చిత్రీకరణ

ఇటీవల 'దసరా' మూవీతో పెద్ద హిట్ అందుకున్న నాచురల్ స్టార్ నాని ప్రస్తుతం యువ దర్శకుడు పౌర్యువ్‌తో కలిసి తన కెరీర్ 30వ చిత్రాన్ని చేస్తున్న సంగతి విదితమే.. సీతారామం ఫేం మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రాన్ని వైరా ఎంటర్‌టైన్‌మెర్స్ బ్యానర్‌పై మోహన్



చెరుకూరి, విజేందర్‌రెడ్డి తీగల సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. యువ సంగీత దర్శకుడు హేషం అబ్దుల వాహేద్ స్వరాలు సమకూరుస్తు న్నారు.. ఈమూవీ ఇప్పటికే దాదాపుగా 70శాతం వరకు పూర్తి చేసుకుంది.. తదుపరి షెడ్యూల్‌ను కూనూరులో నిర్వహించనున్నారు. ఆగస్టు నాటికి ఈ మూవీ షూట్‌ను పూర్తిచేయనున్నారు. ఈ యాక్షన్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్ మూవీని అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి క్రిస్మస్‌కానుకగా డిసెంబర్ 25న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

# 'యానిమల్' టీంతో రష్మికమందన్న

బాలీవుడ్ హీరో రణబీర్‌కపూర్ హీరోగా నేషనల్‌క్రష్ రష్మిక మందన్న హీరోయిన్‌గా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా యాక్షన్ థ్రిల్లింగ్ ఎంటర్‌టైనర్ 'యానిమల్'.. టిసిరీస్ ఫిలిమ్స్, భద్రకాళి పిక్చర్స్, సినీ1 స్టూడియోస్ ఈ మూవీని గ్రాండ్‌గా నిర్మిస్తున్నాయి.. పాన్‌ఇండి యా మూవీగా భారీస్థాయిలో తెర కెక్కుతోంది.. ఈచిత్రం ఆగస్టు 11న విడుదల కానుం



ది.. అనిల్ కపూర్, బాబీ డియోల్, త్రిప్తి డిమ్రి, అమృత పూరి, శక్తికపూర్,సురేష్ ఒబె రాయ్, సౌరభ్ సచ్‌దేవా, బిపిన్ కర్కీ తదితరులు నటిస్తున్నారు. తాజాగా యానిమల్ మూవీలో తన పార్ట్ షూటింగ్ పూర్తిచేసుకున్న రష్మిక యూనిట్ సభ్యులతో కలిసి సెట్స్‌లో దిగిన ఫటోలు తన సోషల్‌మీడియా అకౌంట్స్ ద్వారా పోస్ట్ చేసింది.. యానిమల్ టీంతో కలిసి పనిచేసిన అనుభవం ఎప్పటికీ మర్చిపోలేనిదని పేర్కొంటూ హార్ట్ ఎమోజీ పోస్ట్ చేసింది.. ఈ ఫొటోలు అంతర్జాలంలో వైరల్‌గా మారాయి.

# సిద్ధు జొన్నలగడ్డ వాయిస్ ఓవర్‌తో బాగ్ సాలే..

శ్రీసింహా కోడూరి హీరోగా నటిస్తున్న కొత్త చిత్రం బాగ్‌సాలే.. నేహా సోలంకి హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రణీత్‌బ్రహ్మాండపల్లి దర్శకత్వంలో క్రైమ్ కామెడీగా ఈచిత్రంతెరకెక్కింది.. ఈచిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై బిగ్‌బెన్ , సినీ వ్యాలీ మూవీస్ అసోసియేషన్‌తో అర్జున్ దాస్యన్, యష్ గంగినేని , కల్యాణ్ సింగనమల నిర్మించారు. జూలై7న భాగ్‌సాలే విడుదల కానుంది.. ఈసినిమా నుంచి తాజా అప్‌డేట్‌ను యూనిట్ ప్రకటించింది.. 'వరల్డ్ ఆఫ్ భాగ్ సాలే'ను ప్రేక్షకులకు స్టార్‌బాయ్ సిద్ధు జొన్నలగడ్డ పరిచయం చేయబోతున్నారు. ఆయన వాయిస్ ఓవర్‌తో భాగ్‌సాలే చిత్ర నేపథ్యాన్ని వివరించబోతున్నారు. కథలో హీరో ఎందకు ఛేజింగ్ చేస్తున్నాడు.. దానివెనుకున్న కారణాలు సిద్ధు వాయిస్‌లో ఆసక్తికరంగా చెప్పబోతున్నారు.. భాగ్‌సాలే ప్రపంచం ఎలా ఉండనుంది అనేది జూలై7న థియేటర్లలో చూడాలని యూనిట్ కోరింది.



# సుడిగాలి సుధీర్ 'గ్రేటెస్ట్ ఆల్ ఆఫ్ టైమ్స్'



ప్రముఖ హాస్యనటుడు సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న చిత్రం జి.ఒ.ఎ.టి. 'గోట్'.. దివ్య భారతి నాయకిగా నటిస్తోంది. ఈచిత్రానికి పాగల్ ఫేమ్ నరేష్ కుప్పిలి దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ పతా కంపై చంద్రశేఖర్‌రెడ్డి మొగుళ్ల నిర్మిస్తున్నారు.. ఇటీవల హైదరాబాద్‌లో ఈచిత్రం తొలిషెడ్యూల్‌ను పూర్తిచేసు కుంది.. ఈసందర్భంగా నిర్మాత మాట్లాడారు.. ఇటీవల విడుదల చేసిన టైటిల్ ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. రీసెంట్‌గా హైదరాబాద్‌లో తొలి షెడ్యూల్‌ను పూర్తిచశామన్నారు. ఈషెడ్యూల్‌లో సుధీర్, హీరోయిన్ దివ్యభారతిలపై కొన్ని కీలక సన్నివేశాలతో పాటు యాక్షన్ ఎపిసోడ్స్‌ను చిత్రీకరించామన్నారు. ఖర్చు విషయంలో ఎక్కడా రాజీపడకుండా చాలా రిచ్‌గా చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని తెలిపారు. టెక్నికల్‌గా కూడ ఈచిత్రం చాలా ఉన్నతస్థితిలో ఉంటుందన్నారు. సుడిగాలి సుధీర్ కెరీర్‌లో ఈచిత్రం మైల్‌స్టోన్‌గా నిలుస్తుందని అన్నారు. లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు.

# శ్రీయరెడ్డి ఆసక్తికర కామెంట్స్



పవర్‌స్టార్ పవన్‌కల్యాణ హీరోగా యంగ్ హీరోయిన్ ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'ఓజి'.. ఈ సినిమా నుంచి ఒక్కో అనౌన్స్‌మెంట్ నెక్ట్స్ లెవల్‌కు తీసుకొస్తోంది. స్పెషల్ ఎడిషన్ అయిన నటి శ్రీయరెడ్డి తాజాగా ఒక విషయంలో చేసిన కామెంట్స్ ఇపుడు వైరల్‌గా మారాయి. ' మొదట ఈసినిమా కత విందా అనేటపుడు రెగ్యులర్ కమర్షియల్ స్టోరీ ఏమో విని నో చెప్పేద్దాం అనుకున్నా..' కానీ సుజీత చెప్పిన 5 నిముషాల్లో ఒకే చెప్పానని పేర్కొంది.. మొదట ఈ కథ నా రోల్ బాగా ఎగ్జయిట్ చేయ గా, తర్వాత ఈ సినిమా కల్యాణ్‌గారి కోసం ఒకే చేసేశానని ఆమె పేర్కొంది.. ప్రస్తుతం సలార్ మినహా మరో సినిమా ఏదీ కమిట్ అవ్వకూడదనుకున్నానని, కాగా ఓజి కంటెంట్ ఈచిత్రాన్ని ఒప్పుకునేలా చేసిందని తెలిపింది.. అమ్మడు కామెంట్లు ఇపుడు వైరలై కూర్చున్నాయి.

# పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో 'ఉక్కుసత్యాగ్రహం'



ప్రముఖ నటుడు సత్యారెడ్డి హీరోగా నటిస్తూ స్వీయ నిర్మాణ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నత్న చిత్రం 'ఉక్కుసత్యాగ్రహం'.. విశాఖ స్టీల్ ప్లాంట్ నేపథ్యంలో రూపొందుతున్న ఈచిత్రాన్ని జనం ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మిస్తోంది. ఈసినిమా షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు స్టార్ట్‌చేసింది.. ఈచిత్రంలో గద్దర్ కీలకపాత్రలో నటిస్తున్నారు.. ఈచిత్రం ద్వారా గాజువాక పల్సర్ బైక్ ఝాన్సీ హీరోయిన్‌గా పరచియం అవుతోంది.. వైజాగ్ ఎంపి ఎంవివి సత్యనారాయణ, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మేఘన, స్టీల్ ప్లాంట్ పోరాట కమిటీ నేతలు అయోధ్య రామ్, ఆదినారా యణ, వెంకట్రావు, ప్రసన్నకుమార్, కెఎస్‌ఎన్‌రావు, పల్నాడు శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, హనుమయ్య , అప్పికొండ అప్పారావు , దాదాన్న, సింగ్ తదితరులు నటించారు. హీరో, దర్శక, నిర్మాత సత్యారెడ్డి మాట్లాడుతూ, నాడు స్టీల్ ప్లాంట్ సాధన కోసం పోరా టం, నేడు పరిరక్షణ కోసంజరుగుతున్న పోరాటాల ఇతివృత్తాంతంతో రూపొందించామన్నారు.. రియాలిటీకి దగ్గరగా యువతరాన్ని ఆలోచింపజేసేవిధంగా ఈచిత్రం ఉంటుందన్నారు. గద్దర్, గోరటి వెంకన్న, సుద్దాల అశోక్‌తేజ, సత్యారెడ్డి, మజ్జి దేవిశ్రీ అద్భుతమైన పాటలు రాశారు.. శ్రీకోటి సంగీతం హైలెట్‌గా ఉంటుంది. త్వరలో ఆర్కేబీచ్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహిస్తామన్నారు.

# 'భీమదేవరపల్లి బ్రాంచ్' ఒక మేలుకొలుపు



ప్రజలకు మంచి చేస్తున్నట్టుగా కన్పించే ప్రభుత్వావలు, అవి సంకల్పించిన పథకాలు కొన్ని సందర్భాల్లో ప్రజల జీవితాలను బాగుచేయటానికి బదులు వారి జీవితాలతో చెలగాటమాడుతాయి అనుకున్నదొకటి జరిగింది వేరకొటి అన్నట్టుగా కేంద్రం ప్రారంభించిన ఓ పథకం ఓ గ్రామంలో ఓ పేదవాడి జీవితాన్ని , ఆ కుటుంబాన్ని ఏవిధంగా విపత్తుల పాలు చేసింది.. వారి ప్రశాంతమైన జీవితాలను ఏవిధంగా అల్లకల్లోం చేసిందీ అనే ఇతివృత్తాంతంతో రూపొందించిన చిత్రం భీమదేవరపల్లి బ్రాంచ్ అని మేకర్స్ తెలిపారు. యువ దర్శకుడు రమేష్ చెప్పాల దర్శకత వ్ంలో కీర్తిలత బత్తిన, రాజా నరేంద్ర నిర్మించిన ఈచిత్రం ఈనెల 23న విడుదల కానుంది.. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పంపూఇణీ చేస్తున్న భీమదేవరపల్లి బ్రాంచి చిత్రం ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతూ, ఉత్కంఠ భరితంగా మలుపులతో ఉంటుందన్నారు. నిర్మాత కీర్తిలత మాట్లాడుతూ, జరుగుతున్న సంఘటనల ఆధారంగా ఈచిత్రాన్ని నిర్మించామని తెలిపారు. మా చిత్రం ద్వారా ప్రజలు కాస్తయినా జాగ్రతపడతారని, పథకాల పేరిట ఎదుర్కొంటున్న కొన్ని సమ స్యల సుడిగుండాల్లోచిక్కుకుని జీవితాలను ఛిన్నాభిన్నం చేసుకుకోండా పథకాల పట్ల పరిజ్ఞానం పెంచుకుంటారనే సదుద్దేశ్యంతోనే ఈచిత్రాన్ని నిర్మించినట్టు తెలిపారు. ప్రముఖ వర్ధమాన నటీ నటులు, నూతన నటులు ఈచిత్రంలో నటించారని, అన్నివర్గాలప్రేక్షకులను ఆలరించే ఉంటుందని అన్నారు.

# 'సామజవరగమన' హోలా రే హోలా.. గీతం

హీరో శ్రీవిష్ణు, సామజవరగమన మూవీతో హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్ అందించటానికి సిద్ధంగా ఉన్నారు. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో హాస్య మూవీస్ బ్యానర్‌పై ఎకె ఎంటర్‌టైన్ మెంట్స్‌తో కలిసి రాజేష్ దండా నిర్మిస్తున్నారు.. ఈచిత్రం టీజర్, ప్రమోషనల్ కార్యక్రమాలకు మంచి స్పందన వచ్చింది.. అనిల్ సుంకర సమర్పిస్తున్నారు.. ఈచిత్రంలో శ్రీవిష్ణు సరసన రెబా మోనికా జాన్ నటిస్తోంది.. తాజాగా ఈచిత్రం నుంచి హోలా రే.. హోలా.. అనే పాటను విడుదల చేశారు.. గోపీసుందర్ ఈ పాటన క్యాచీ బీట్స్‌తో ఆకట్టుకునేలా మెలొడిగా కంపోజ్ చేశారు. శ్రీమణి సాహిత్యం అందించారు.. పాటలో విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి.. ఈచిత్రానికి భాను భోగవరపు కథను అందిం చారు.. నందు సవిరిగాన సంభాషణలు అందిం చారు. దర్శకుడు రామ్ అబ్బరాజు ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే రాశారు. జూన్ 29న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది..



# హిట్ దర్శకుడితో మరోసారి వర్క్

మాస్ మహారాజా రవితేజ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం ధమాకా.. బెజవాడ ప్రసన్న కుమార్ కథ అందించారు.. ఈ మూవీ బాక్సాఫీసు వద్ద పెద్ద విజయం అందుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం టైగర్ నాగేశ్వరరావు, ఈగిల్‌సినిమాల్లో రవితేజ నటిస్తున్నారు. కాగా మరోవైపు తనతో గతంలో డాన్‌శీను, బలుపు, క్రాక్ సినిమాలు తీసిన గోపీచంద్ మలినేనితో రవితేజ మరో మూవీకి రెడీ అవుతున్నారు. తాజాగా ధమాకా దర్శకుడు త్రినాధరావు నక్కినతో కూడ మరో మూవీ చేయటానికి సిద్ధమైనట్టు తెలిసింది. దిల్ రాజు భారీఎత్తు ఈచిత్రాన్నినిర్మించనున్నారని, ఈ మూవీకి త్రినాధరావు స్వయంగా కథను అందిస్తున్నారని సమాచారం. ఈక్రేజీ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు త్వరలో అధికారికంగా వెలువడనున్నాయి.



# పాన్‌ఇండియా మూవీ 'మిస్టర్ ఎక్స్'

స్టార్ హీరోలు ఆర్య, గౌతమ్ కార్తీక్ ప్రధానపాత్రలో మను ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియా మూవీ 'మిస్టర్ ఎక్స్' ప్రముఖ నటి మంజువారియర్ ఈచిత్రంలో కీలకపాత్రలో నటిస్తున్నారు. అనఘ హీరోయిన్‌గా నటిస్తోంది. .ఈసినిమా పూజా కార్యక్రమాలు బుధవారం జరి



గాయి. ఈసినిమా ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్ కొన్ని వారాల క్రితం విడుదలైన అద్భుతమైన స్పందనను అందుకుంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రానికిమను ఆనంద్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ పతాకంపై ఎస్.లక్ష్మణ్‌కుమార్ ఈభారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.. మిస్టర్ ఎక్స్ యాక్షన్ సన్నివేశాలను భారతదేశం, ఉగాండా, అజర్‌బైజాన్, జార్జియా దేశాల్లో చిత్రీకరిస్తారని తెలిపారు. ఈచిత్రం తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో విడుదల కానుంది.. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో తెలియజేయనున్నారు.

# 30 నుంచి జులై 10 వరకు కామన్ పీజీ ఎంట్రన్స్ పరీక్షలు

### రోజుకు 3 సెషన్లలో పరీక్షల కొనసాగింపు

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని సంప్రదాయక డిగ్రీ,పీజీ కోర్సులను అందిస్తున్న విశ్వవిద్యాలయాల్లోని పీజీ కోర్సుల్లో చేరడం కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ)-2023 పరీక్షలను ఈ నెల 30 నుంచి ప్రారంభించనున్నారు. జులై 10 వరకు పరీక్షలను నిర్వహించనున్నట్లు సీపీజీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజూ 3 సెషన్లలో పరీక్షలను నిర్వహించనున్నారు. ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటలకు ఒక సెషన్, మధ్యాహ్నం 1 గంటల నుంచి 2.30 గంటల వరకు మరొక సెషన్.. సాయంత్రం 4.30 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు మూడో సెషన్ను నిర్వహించనున్నారు. మొత్తం 56 సబ్జెక్టుల్లో ప్రవేశాల కోసం పీజీ ఎంట్రన్స్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఉస్మానియా,కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ,మహిళా, శాతవాహన, పాలమూరు, తెలంగాణ విశ్వవిద్యాలయాల్లోని వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షలను నిర్వహించనున్నారు. మే 12నుంచి జూన్ 20 దర ఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసిందే.



బుధవారం చేగూరు కన్హా శాంతివనంలో జరిగిన యోగాలో పాల్గొన్న కేంద్ర మంత్రులు వీరేంద్ర కుమార్, సహాయమంత్రి నారాయణ స్వామి

# ప్రపంచానికి మనదేశం అందించిన విలువైన వరం యోగా

### ఏకకాలంలో మూడువేల మంది దివ్యాంగులతో సామూహిక ప్రదర్శన

### అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న కేంద్ర సాంఘిక న్యాయం మరియు సాధికారత మంత్రి వీరేంద్ర కుమార్

**నందిగామ జూన్ 21 ప్రభాతవార్త :** ప్రపంచానికి మనదేశం అందించిన విలువైన వరం యోగా అని కేంద్ర సాంఘిక న్యాయం మరియు సాధికారత మంత్రి వీరేంద్ర కుమార్ స్పష్టం చేశారు.అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డిజిల్లా నందిగామ మండలం చేగూరు కన్హ శాంతివనంలో బుధవారం దివ్యాంగుల సామూహిక యోగ ప్రదర్శనలో భాగంగా కన్హశాంతి వనంలో 16 రాష్ట్రాల నుండి వచ్చిన సుమారు 3వేల మంది దివ్యాంగులతో ప్రదర్శన చేసి చరిత్ర సృష్టించారు. ఇందులో దేశ వ్యాప్తంగా దృష్టిలోపం,వినికిడి లోపం లోకో మోటర్ వైకల్యం మేధో మరియు అభివృద్ధి వైకల్యాలు ,ఆటిజం,సెరిబ్రల్ పాల్సీ తలసేమియా వంటి వైకల్యాలున్న వారితో సామూహిక ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ దివ్యాంగులు చేసిన ఈ సామూహిక యోగా ప్రదర్శనలో ఏకకాలంలో దేశవ్యాప్తంగా చేసినట్లు చెప్పారు.ఈ ప్రదర్శన భారతదేశానికి గర్వకారణమన్నారు.యోగా సమాజంలో శాంతి సామరస్యాన్ని విస్తృతంగా ఎత్తాలని దోహదపడుతుందని కేంద్ర సహాయ మంత్రి ఎ.నారాయణ స్వామి అభిప్రాయపడ్డారు.ఒకే చోట పెద్ద ఎత్తున దివ్యాంగులు సామూహిక యోగ ప్రదర్శన చేయడంతో ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్,ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్లో మూడు రికార్డులను సొంతం చేసుకొని చరిత్ర సృష్టించింది.యోగ దినోత్సవంలో పాల్గొన్న దివ్యాంగులకు పత్రాలను అందజేయడంతో పాటు దృష్టి వినికిడి లోపం ,అంగవైకల్యం కల్గిన 200 మందికి సహాయ ఉపకరణాలు ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఐఈపిఐడి డైరెక్టర్ రాంకుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి సురేష్ రెడ్డి కారును అడ్డుకున్న ఆరిజన్ డైరీ నిర్వాహకురాలు శేజల్

### ఆడ కూతురు బాధను పట్టించుకోరా?

### సురేష్ రెడ్డి కాళ్లు పట్టుకున్న శేజల్ సన్నిహితులు



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** ఆరిజన్ డైరీ నిర్వాహకురాలు శేజల్ బుధవారం ఢిల్లీలో బిఆర్ఎస్ ఎంపీ సురేష్ రెడ్డి కారును అడ్డుకొని తన బాధను వ్యక్తపరిచింది. ఒక ఆడపిల్ల నెలరోజులుగా నిరసన దీక్ష చేస్తున్న ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదని, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నన్ను లైంగికంగా వేధించాడని, నాకు న్యాయం చేయాలని అడిగితే బెదిరింపులు పాల్పడుతున్నడని తెలిపింది. అందరికి న్యాయం చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం నా గోడు మాత్రం వినిపించడం లేదని ఈ విషయాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదని, ఒక ఆడ కూతురుకు న్యాయం చేయలేకపోతుందని తన ఆవేదనను తెలిపింది. ఇది వరకే జాతీయ మహిళా కమిషన్ కి ఫిర్యాదు చేశాను, పోలీసుల దగ్గరికి వెళితే పట్టించుకోవడం లేదని నాకు న్యాయం ఎవరు చేస్తారని శేజల్ ఎంపీని ప్రశ్నించింది. ఆమె సన్నిహితులు మాట్లాడుతూ ఇప్పటికే రెండు మూడుసార్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని ఆమెను కాపాడుకోవడం చాలా కష్టంగా ఉందని న్యాయం చేయాల్సింది పోయి బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విషయాలు తెలుసుకున్న ఎంపీ సురేష్ రెడ్డి అధికారులతో మాట్లాడుతానని మీకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# పిసిసి అధికార ప్రతినిధులు, మీడియా కో ఆర్డినేటర్లను నియమించిన రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** టిపిసిసి అధికార ప్రతినిధులు, టిపిసిసి మీడియా కో ఆర్డినేటర్లను ఆ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నియమించారు. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అధికార ప్రతినిధులుగా కత్తివెంకట స్వామి, సత్యం, మహేష్ కొనగాల, హర్షవర్ధన్‌రెడ్డి, నిజాముద్దీన్, జ్ఞానసుందర్, భవానిరెడ్డి, బోరి సతీష్, శ్రీకాంత్, శ్రీనివాస్, దామోదర్ ఆవెలి, జ్ఞానసుందర్, రాజశేఖర్‌రెడ్డి, బండి సుధాకర్‌గౌడ్, సామ రాంమోహన్‌రెడ్డి, కత్తి కార్తీకగౌడ్, సంధ్యరెడ్డి, బాలలక్ష్మి, యోగేష్‌రెడ్డి, వెంకట రామన, శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, లింగయాదవ్ రవిచంద్ర, దయాకర్, కృష్ణతేజ, జహీర్, వెంకట రత్నం, ఆరారి, ఉదయ్ చంద్ర, వెంకటనాయక్‌లను నియమించారు. మీడియా కో ఆర్డినేటర్లుగా పవన్ కుమార్, శ్రీకాంత్‌యాదవ్‌లను నియమించారు.

# బొడ్రాయి మీద ప్రమాణం చేయి..గ్రామ దేవత మీద ఒట్టు వేయి


### మంత్రి కెటిఆర్‌కు సవాల్ విసిరిన వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో డబ్బు, మద్యం పంచకపోతే బొడ్రాయి మీద ప్రమాణం చేయి, నీ పాలన మీద నమ్మకమే ఉంటే పోలీసుల సాయం తీసుకోకుండ గ్రామ దేవతల మీద ఒట్టు వేయి అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సవాల్ విసిరారు. తెలంగాణ సొమ్ముతో సొంత ఖజానా నింపుకున్న దేశ రాజకీయాలలో కేసీఆర్ కాజేశారన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకోకుండా లేదట, ఓటుకు డబ్బు, మద్యం పంచిపెట్టట, చిన్నదొర చెప్పిన ఈ దశాబ్దం పెద్ద జోక్ అన్నారు. సామదానభేద దండోపాయాలను ప్రయోగించే గొంతులను నొక్కి అడ్డం పొదుగు మాటలు చెప్పే పిట్టిట్టల కాదు కాని తెలంగాణ ప్రజలు, అన్నం పెట్టే రైతులను బేడీలు వేసి, చంటి బిడ్డల తల్లులు అని చూడకుండా, జైళ్లకు పంపిన హింసాత్మక పాలన మీద అన్నారు. పోలీసు వ్యవస్థను మీ బానిస వ్యవస్థగా మార్చారు.

# ఉష్ణోగ్రతలపై ముందుగానే ప్రజలను అప్రమత్తం చేశాం

### కేంద్ర మంత్రి విడియో కాన్ఫరెన్స్‌లో హరీష్ రావు

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ఉష్ణోగ్రతలు, వడగాల్పుల ప్రభావం నేపథ్యంలో వైద్య, ఆరోగ్య శాఖ ముందస్తుగా అప్రమత్తమై ప్రజారోగ్య సంరక్షణ కోసం ద్విముఖ వ్యూహం అనుసరించిందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. పెరిగిన ఉష్ణోగ్రతలు, వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవల్సిన చర్యలపై ఏడు రాష్ట్రాల ఆరోగ్య శాఖమంత్రులు, విపత్తు నిర్వహణ అధికారులతో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి బుధవారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రితోపాటు వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి పాల్గొన్నారు. రాష్ట్రంలో మార్చి మొదటి వారంలోనే సమీక్ష నిర్వహించామని.. జిల్లాకు ఇద్దరు చొప్పున వైద్యాధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వారి ద్వారా సబ్ సెంటర్, పీహెచ్‌సీ సహా అన్ని ఆరోగ్య కేంద్రాల్లోని వైద్య సిబ్బందికి జిల్లాస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పబ్లిక్‌హెల్త్ రెస్పాన్స్, హాస్పిటల్ రెస్పాన్స్ వ్యవస్థలను సంసిద్ధం చేసినట్టు చెప్పారు. తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగామన కలిగేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం, పీహెచ్‌సీ, యూహెచ్‌సీ సహా అన్ని ఆసుపత్రుల్లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచడంతోపాటు.. అన్ని చర్యలను తీసుకుంటున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, వాతావరణ శాఖ సకాలంలో అప్రమత్తం చేయడం వల్ల అన్ని రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ముందస్తు చర్యలు తీసుకోవడం మరింత వేగవంతం అవుతుందన్నారు. ఎండతీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని మంత్రి రాష్ట్ర ప్రజలకు సూచించారు.



బుధవారం కేంద్రమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న హరీష్ రావు

# నూతనంగా 300 అమ్మఒడి వాహనాలు

### కొత్తగా మరో 204 అంబులెన్సులు

### 108, 102 పార్థివ దేహాల వాహనాలపై సమీక్షించిన మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని పేదలకు సైతం సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు అందించేందుకు అధిక బడ్జెట్‌ను కేటాయించినట్టు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. ప్రజలకు వైద్య సేవలు అందించే 108, 102, అమ్మఒడి వాహానాలు, పార్థివ వాహానాల పని తీరు, నిర్దేశించిన సమయంలో అందించాల్సిన సేవలపై మంత్రి హరీష్ రావు సమీక్షించారు. కొత్తగా 300 అమ్మ ఒడి వాహానాలను కొనుగోలు చేసి వాటిని జులై మొదటి వారంలోగా ఉపయోగం లోనికి తీసుకురావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా 102 వాహానాల పనితీరు ప్రశంసిస్తానని మంత్రి తెలిపారు. అలాగే కాలం చెల్లిన 108 వాహానాల స్థానంలో కొత్తగా కొనుగోలు చేస్తున్న 204 అంబులెన్స్‌ల కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని మంత్రి అన్నారు. దీనివల్ల ప్రస్తుత, పాత అంబులెన్స్‌ల స్థానంలో కొత్త అంబులెన్స్‌లు పేషంట్లకు మెరుగైన సేవలు అందించడంతోపాటు పేషంట్‌ని త్వరగా ఆసుపత్రికి చేర్చి వైద్యం అందించడంతో వీలు కలుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరణించిన వారి పార్థివ దేహాల తరలింపు కోసం ఉపయోగిస్తున్న పార్థివ వాహానాలు 34 అదనంగా మంజూరు చేసుకొని వాటి సేకరణ, బ్రాండింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసుకొని అవి కూడా జులై చివరి నాటికి వాడకంలోకి తీసుకురావాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ బడులు

### జిల్లాలో 183 పాఠశాలలను మన ఊరు మన బడి ద్వారా ఆధునీకరించాం

### వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



బుధవారం చిన్నమందడిలో మన ఊరు మన బడి పథకంలో నిర్మించిన పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**పెద్దమందడి,జూన్21,ప్రభాతవార్త:** ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను నిలపాలన్నదే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మన ఊరు మన బడి కార్యక్రమంతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను సౌకర్యాలను అందిం చేందుకు రాష్ట్రంలో 7వేలకు పైగా పాఠశాలలను మన ఊరు మన బడి పథకంలో మొదటి విడతలో ఎంపిక చేయడం జరిగిందని వనపర్తి జిల్లాలో 183 పాఠశా లలను మన ఊరు మన బడి పథకం ద్వారా ఆధునీకరించి అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పెద్దమందడి మండలం బుగ్గపల్లి తండా, అనకాయపల్లి తండా, దొడగుంటపల్లి, చిన్నమందడి, ముందరితండా, చికిరి చెట్టుతండా, వీరాయిపల్లి, స్కూల్ తండా , వెల్టూరు గ్రామాలలో మన ఊరు మన బడి పథకం ద్వారా ఆధునీకరించిన పాఠశాల భవనాలను ఆరోగ్య ఉప కేంద్రాలను , అంగ న్వాడీ, వంట గదులను , గ్రామ పంచాయతీ భవనాలకు మంత్రి శంకుస్థాపన చేసి ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో మంత్రి నిరం జన్‌రెడ్డి ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పలు వేసి సమాధానాలు రాబట్టారు. 9 ఏళ్ల తెలంగాణలో అన్ని విజయాలే అని ఒకనాడు కరెంటు లేదు కానీ నేడు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని మంచినీళ్లు, పంటలు అమ్ముకునేం దుకు రహదారులు లేక ఇబ్బందులకు గురయ్యేవారని , నేడు తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్కరికి ఎలాంటి సమస్య లేకుండా సమస్యలను పరిష్కరిస్తు న్నామని ఆయన అన్నారు. గతంలో వైద్యానికి నోచుకోలేని ప్రజలు నేడు జిల్లా కేంద్రంలో వైద్య కళాశాల ఏర్పాటుతో పాటు 600 పడకల ప్రభుత్వ ఆసుపత్రితో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రూ.25 లక్షలతో నిర్మించిన చిన్నమందడి పాఠశాలను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా రైతుబంధు అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, జడ్పీటీసీ రఘుపతిరెడ్డి,జిల్లా గొర్రెలపెంపకందారుల సహకార సంఘం అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్, డైరెక్టర్ నాగేంద్రం యాదవ్, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు విట్ట శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు రాజప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపీపీ మన్యపురెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# డిజిపి కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆధ్యాత్మిక దివస్

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం నాడు డిజిపి కార్యాలయంలో తెలంగాణ ఆధ్యాత్మిక దివస్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి బోధమయానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మికం ద్వారా ఆరోగ్యం అనే అంశంపై స్వామి బోధమయానంద ప్రసంగించారు. వ్యక్తి తనను తాను ఎలా నిర్బంధిం చుకుంటున్నాడో, దాని నుంచి ఎలా బయట ప డాలని దానిని తెలియచేయడమే ఆధ్యాత్మికం ద్వారా ఆరోగ్యమని ఆయన తెలిపారు. ప్రపంచానికి యోగా పరిచయం చేసింది మనదేశమేనని ఆయన అన్నారు. యోగా వ ల్ల అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, మన ఆరోగ్యం చక్కగా వుంటుందని ఆయన తెలిపారు. యోగా అనేది ధ్యానం మాత్రమే కాదని, ఆత్మశుద్ధి కూడా వుండా లని అన్నారు. దీనివల్ల మానసికంగా శారీరకంగా మనం మరిం బలోపేతం అవుతామని స్వామి తెలిపారు. ప్రస్తుత సమాజంలో మతం అనే దాని అర్థాన్ని ఆందోళనక రంగా మార్చారని, ఆంగ్లంలో దీనికి అపార్థం కలిగేలా అర్థం వస్తోందని ఆయన ఆవేదన చెందారు. మతం అంటే భారతీయ భాషల్లో తత్వం, ధర్మం అనే అర్థమని స్వామి వివరించారు. అయితే ప్రతీ మతంలోనే వ్యత్యాసాలున్నాయని, వీటిలో ట్రూత్ అనేది తత్వమని ఆయన విపులీకరించారు. అధికారులు విధి నిర్వహణలో నిత్యం విధి నిర్వహణో ఎంతో ఒత్తిడితో వున్నా రోజుకు కనీసం అరగంట అయినా ఆధ్యాత్మికంతో గడపాలని ఆయన సూచించారు. డిజిపి అంజనీ కుమార్ మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రం నేడు అన్ని రంగాలలో దూసుకు పోతుందంటే అందుకు పక్కా ప్రణాళికలతో వ్యవహరించడమే కారణమని తెలిపారు. తెలంగాణ తొమ్మిదేళ్ల అభివృద్ధిలో పోలీసుల పాత్ర కూడా వుందని ఆయన తెలిపారు. మనదేశ సంస్కృతి మనకు గుర్తింపు తెచ్చిందని, ఈ పరంపరను కొనసాగించడంలో రామకృష్ణ మఠం లాంటి సంస్థ లు చేస్తున్న కృషిని డిజిపి ఈ సందర్భంగా కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పోలీసు అకాడమి డైరెక్టర్ సందీప్ శాండిల్యా, పోలీసు సంక్షేమ విభా గం అదనపు డిజిపి అభిలాష్ బిస్త్, సిఐడి చీఫ్ మహేష్ భగవత్, శాంతి భద్రతల అదనపు డిజిపి సంజయ్ కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ఆధ్యాత్మిక దివస్ సందర్భంగా డిజిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి హాజ రైన రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి బోధమయానందకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికిన డిజిపి అంజనీ కుమార్

# బక్రీద్ పండుగ పురస్కరించుకుని కొత్వాల్ ఉన్నతస్థాయి సమీక్ష

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** ఈ నెల 29వ తేదీన జరగనున్న బక్రీద్ పండగను పురస్కరించుకుని సిటీ కొత్వాల్ ఆనంద్ బుధవారం నాడు పోలీసు సహా ఇత ర విభాగాల అధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. బంజారా హిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండగకు అన్ని సర్కారీ విభాగాల అధికారులు పక్కాగా వ్యవహరించాలని కోరారు. ఈ సందర్భంగా జంతు వధశాలలు నిబంధనల మేరకు వ్యవహరించాలని, ఆరోగ్యం తో వున్న జంతువులనే వధించాలని, అనారోగ్యంతో వున్న వాటిని చంప రాదని ఆయన కోరారు. జంట నగరాలు, శివార్లలో 24 గంటల పాటు చెక్ పోస్టులు సవ్యం గా పనిచేయాలని, అక్రమంగా ఎక్కడా పశువులను తరలించకుండా చూడాలని, ఇదే సమయంలో ఎవరూ చట్టాలను అతిక్రమించకుడా చూడాలని ఆయన ఆదేశించారు. ఇలా చేసిన వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆ యన ఆదేశించారు. ఇదే సమయంలో జంతు వధశాలల్లో శానిటైజేషన్ సవ్యంగా వుండేలా చూడాలని ఆయన కోరా రు. బక్రీద్ వేళ మసీదుల వద్ద భద్రత పెంచాలని, ఇదే సమయంలో సోషల్ మీడియాపై నిఘా వుంచాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అదనపు సిపిలు విక్రం సింగ్ మాన్ (శాంతి భద్రతలు), ఏ.ఆర్ శ్రీనివాస్ (క్రైం అండ్ సిట్), జాయింట్ సిపిలు పరిమళ హన్నా నూతన్ (పరిపాలనా విభాగం) శ్రీనివాసులు (సాయుధ బలగం), సైబరాబాద్ జాయింట్ సిపి సత్యనారాయణ, బల్దియా అదనపు కమిషనర్ ప్రియాంకతో పాటు రవాణా, పశు సంవర్ధక శాఖ, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఎస్‌విఎస్ దవాఖానలో ఇడి దాడులు

### మెడికల్ కళాశాలలోనూ సోదాలు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 21, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్‌వీఎస్ దవాఖానతోపాటు మెడికల్ కళాశాలలోనూ ఈడీ సోదాలు నిర్వహించారు. బుధవారం ఉదయం నుంచే ఈడీ అధికారులు రైడ్ ప్రారంభించారు. ఎస్‌వీఎస్ మెడికల్ కాలేజీ, డెంటల్, నర్సింగ్ కళాశాలలోనూ అధికారులు సోదాలు చేశారు. ఈమేరకు ఎంబీబీఎస్ సీట్లు, పీజీ సీట్లు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కీలక ఆధారాలను సేకరించినట్లు తెలుస్తున్నది. రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం ఈడీ అధికారులు 13 బృందాలుగా ఏర్పడి వివిధ ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎస్‌వీఎస్ బ్రాంచుల్లో కూడా దాడులు చేపట్టారు. 6 జిల్లాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించగా అందులో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్‌వీఎస్ దవాఖానలో సోదాలు నిర్వహించి కళాశాల నిధులు, సీట్ల వ్యవహారానికి సంబంధించి అవకతవకలు జరిగాయన్న అనే నేపథ్యంలో ఆరుగురు అధికారులు తనిఖీ చేపట్టినట్లు తెలుస్తున్నది. ఇదిలా ఉండగా ఇటీవలే హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు ఈడీ అధికారులు ఎంపీలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఫైళ్ల శేఖర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డికి సంబంధించిన ఇండ్లు, ఆఫీసులు, కంపెనీలు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించి పలు కీలక డాక్యుమెంట్లు సేకరించగా, రాష్ట్రంలో మళ్లీ బుధవారం ఈడీ సోదాలు నిర్వహించడంతో కలకలం రేగింది.





# స్వయం పాలనా స్వాప్నికుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్21:** తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన స్వయం పాలనా స్వాప్నికుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు వారి సేవలను స్మరించుకున్నారు.తెలంగాణ సాధన కోసం వారు చేసిన కృషి అజరామరమైనది అని సిఎం అన్నారు. జయశంకర్ ఆకాంక్షించిన మహోజ్వల తెలంగాణను రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ సమాజం ఆవిష్కరించుకుంటున్నదనీ, ఇది గర్వించదగ్గ సందర్భంగా సిఎం పేర్కొన్నారు. ఇటువంటి చారిత్రక సందర్భంలో ప్రొఫెసర్ జయశంకర్ ఉండి వుంటే ఎంతో సంతోషించే వారనీ, వారు లేకపోవడం బాధాకరమనీ సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. జయశంకర్ సార్ ఆకాంక్ష, తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిలో నిత్యం ప్రతిబింబిస్తూనే ఉంటుందని, తెలంగాణ అమరుల స్ఫూర్తితో ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా, తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగిస్తుందని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.

# సిఎం కెసిఆర్ వెంటనే రాజీనామా చేయాలి

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** తెలంగాణకు రూ.1,68,647 కోట్ల రూపాయలను మించి రూపాయి ఎక్కువ ఇచ్చినట్లుగా నిరూపిస్తే రాజీనామా చేస్తానన్న మంత్రి కెటిఆర్ మూడు రోజులు నుంచి ఏం చేస్తున్నారని బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి అన్నారు.బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మా బిజెపి నాయకులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు మీ ముందు ఉంచారన్నారు. మీరు చెప్పిన రూ.1,68,647 కోట్లు కాదు, టాక్స్ డివల్యూషన్ ఫండ్ 1,78 వేల కోట్లు కేవలం ఎనిమిది సంవత్సరాలకన్నారు. అదీ కాకుండా రూ.4,98,531 కోట్ల రూపాయలు అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపంలో తెలంగాణాకు ఖర్చుపెట్టిందన్నారు. ఈ విషయాలన్ని రుజువు చేశాం. మరి మంత్రి కెటిఆర్ ఎందుకు రాజీనామా చేయాలేదని ప్రశ్నించారు. పేపర్ లీకేజీ విషయంలో మంత్రి కెటిఆర్ ఫెయిల్యూర్ అని మా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చెప్పారని, మంత్రి రాజీనామా చేయాలేదన్నారు. ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలకు బాధ్యత వహిస్తూ ఐటి మంత్రి రాజీనామా చేయాలని, మ్యాన్‌హోల్‌లలో పసి ప్రాణాలు పోయినా మున్సిపల్ శాఖ మంత్రిగా ఎందుకు రాజీనామ చేయలేదని ప్రశ్నించారు.

# రాష్ట్ర వ్యాప్తంగా అమరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం రాష్ట్ర వ్యాప్తంగా అమరుల సంస్కరణ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ గురువారం జరిగే అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అన్ని జిల్లాలలో అమర వీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించాలన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను అధికారులు సమన్వయంతో విజయవంతం చేశారని జిల్లా కలెక్టర్‌లను, వివిధ విభాగాల అధికారులను ప్రభుత్వం సిబ్బందిని సిఎస్ అభినందించారు. ప్రతిగ్రామంలో ఉదయం 11గంటలకు సమావేశమై అమరులకు శ్రద్ధాంజలి ఘటించి, మౌనం పాటించాలన్నారు. ఈ సందర్భంగా అమరుల సంస్మరణ తీర్మానం, అదేవిధంగా రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలు, మండల పరిషత్తు, కార్పొరేషన్‌లు, జిల్లా పరిషత్‌లలో నిర్ణీత ఫార్మాట్‌లో అమరుల సంస్మరణ తీర్మానాలు చేయాలన్నారు. రాష్ట్రంలో అన్ని విద్యాలయాల్లో ప్రార్థనా సమావేశంలో అమరుల స్మృతిలో రెండు నిమిషాలు మౌనం పాటించి, వారి త్యాగాలను ప్రస్తుతించాలన్నారు.

# జిహెచ్‌ఎంసి కార్యాలయంలో మేయర్ జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పుట్టిన రోజు సందర్భంగా బుధవారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు మేయర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నగర మేయర్ దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టి వారితో సహపంక్తి భోజనం చేశారు. అనంతరం దివ్యాంగులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి, సిసిపి దేవేందర్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# జెఇఇ అడ్వాన్స్‌డ్-2023లో ఎస్ఆర్ నగర్ నారాయణ విద్యార్థుల అపూర్వ ప్రతిభ

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** దేశంలోని పేరుగాంచిన ఐఐటీ కాలేజీల్లో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించేందుకు నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఎస్ఆర్ నగర్ జోన్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో అదరగొట్టారు. వివిధ కేటగిరీల్లో ఏ సాయిశ్రీశాంత్ 54వ ర్యాంక్, పప్పుల యశ్వంత్ 278వ ర్యాంక్, న్యా సంజయ్ నాయక్ 565వ ర్యాంక్, మహమ్మద్ అబ్దుల్ ముఖీత్ 591వ ర్యాంక్, చందలూరి సాయి సాత్విక్ 668వ ర్యాంక్, ఆర్ దేవేందర్ 695వ ర్యాంక్, రఖీబ్ అన్సారీ 1043వ ర్యాంక్, కెమంద అబీష్ 1265వ ర్యాంక్, జాదవ్ కుమార్ రాజ్‌వంశీ ఠాకూర్ 1666వ ర్యాంక్ సాధించారు. అలాగే ఆలిండియా ఓపెన్ కేటగిరీలో సాయి శశాంక్ గుటూరి 1140వ ర్యాంక్, పి సోలోమన్ రత్నేష్ 2293వ ర్యాంక్, హర్షల్ ఆనంద్ షా 2535వ ర్యాంక్, సాయి కౌశిక్ సాధు 3832, కె తక్షిల్ రెడ్డి 4147వ ర్యాంక్ సాధించారు. అలాగే అన్ని కేటగిరీల్లో 3000 లోపు 14 ర్యాంకులు, 5000 లోపు 23ర్యాంకులు, 10వేల లోపు 31 ర్యాంకులు సాధించిన విద్యార్థులను నారాయణ విద్యాసంస్థల కోర్ డీన్ పి సుబ్బారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంకా నారాయణ విద్యా సంస్తల డీన్లు జి శ్రీనివాసరెడ్డి,వెంకటపతిరాజు,ఏజీఎం బాలాజీకుమార్,శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలకు మొక్కుబడిగా నిధులు

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** హిందుగాళ్లు, బొందు గాళ్లు అంటూ నానా దుర్భాషలాడిన సిఎం కెసిఆర్ యాదాద్రి ఆలయాన్ని పెట్టుబడి పేరుతో అభివృద్ధి చేశారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. వేములవాడ, అలంపూర్ జోగుళాంబ, ధర్మపురి, కొండగట్టు, బాసర, కొమ్మురవెల్లి, భద్రాద్రి ఆలయాలకు మొక్కుబడిగా నిధులు కేటాయించారని బండి సంజయ్ అన్నారు. ట్విట్టర్ వేదిక స్పందించిన ఆయన కోట్లకు కోట్లు ఇస్తాననే మాటలే తప్ప చేతల్లో కానరావడం లేదన్నారు. భారతీయ సనాతన ధర్మాన్ని పక్కన పెడుతూ ఈ ధర్మాన్ని తిట్టేవారిని తలపైకెత్తుకుంటావని విమర్శించారు. ఆత్మసాక్షిగా కూడా అబద్దాలే చెప్పే నీకు ఆధ్యాత్మికత ఎక్కడిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇక గొర్రెల పంపిణీ వేగవంతం

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుతం అమలు చేస్తున్న రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయనుంది. ఈ నెల 9వ తేదీన ప్రారంభించిన గొర్రెల పంపిణీ రెండో విడత కార్యక్రమం ముందుకు సాగడం లేదు. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం, ఎండ తీవ్రత, వడగాల్పులు వంటి ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో ఈ పంపిణీ కార్యక్రమం వెనుకబడి పోయింది. ఈ నెల 9వ తేదీన తెలంగాణలోని 99 నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 2,528 గొర్రెల యూనిట్లు పంపిణీ చేశారు. మరో రెండు మూడు రోజుల్లో నైరుతి రుతుపవనాలు రాకతో ఉష్ణోగ్రతలు తగ్గనున్నందున రానున్న వారం పది రోజుల్లో గొర్రెల పంపిణీని వేగవంతం చేయాలని అధికారులు నిర్ణయించారు. రెండో విడతలో గుర్తించిన 3 లక్షల 38 వేల మంది లబ్ధిదారులకు గొర్రెల యూనిట్ల పంపిణీ చేయనున్నారు. ఇందులో భాగంగా ఆయా జిల్లాలలోని లబ్ధిదారులకు పక్క రాష్ట్రాల నుండి గొర్రెలను కొనుగోలు చేసి పంపిణీ చేయనుంది.



## ఎమర్జింగ్ ఆసియాకప్ భారత్ మహిళలదే!

**హాంకాంగ్, జూన్ 21:** ఆసియా స్థాయిలో మొట్టమొదటిసారిగాజరిగిన ఎమర్జింగ్ ఉమెన్ ఆసియాకప్‌ను భారత్ ఏ టీమ్ సొంతంచేసుకుంది. హాంకాంగ్ వేదికగాజరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను ఓడించి మరీ భారత్ టైటిల్‌ను చేజిక్కించుకుంది. పొట్టిఫార్మాట్‌లోజరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన టీమిండియా 20 ఓవర్లలో 127/7 స్కోరుచేసింది. అనంతరం లక్ష్యఛేదనలో బంగ్లాను 96 పరుగులకే ఆలౌట్‌చేసింది. 19.2ఓవర్లలోనే బంగ్లాను ఔట్‌చేసింది. శ్రేయాంక పాటిల్ 13 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీసింది. మన్నత్ కశ్యప్ 20 పరుగులతో మూడు వికెట్లు, కనికా అహూజా 23 పరుగులతో రెండు వికెట్లు తీసి బంగ్లాదేశ్‌పతనాన్ని శాసించారు.

## భారీగా తగ్గించిన టీమిండియా స్పాన్సర్‌షిప్ ధర

### బిసిసిఐ షాకింగ్ నిర్ణయం



**న్యూఢిల్లీ:** టీమిండియా లీడ్‌స్పాన్సర్ హక్కులకోసం బిసిసిఐ టెండర్లు పిలిచింది. ఈనెల 26వ తేదీవరకూ కొనుగోలుచేసే ఛాన్స్ ఇచ్చింది. ఈక్రమంలోనే లీడ్‌స్పాన్సర్ హక్కులకు కనీస ధరను 350 కోట్లకు నిర్ణయించింది. టీమిండియా ఆడిన డబ్ల్యుటిసి ఫైనల్‌లో స్పాన్సర్‌లేకుండానే భారత జట్టు ఆడింది. గత స్పాన్సర్‌గా ఉన్న బైజూస్ చెల్లించిన దానికంటే ఇది తక్కువ అని తెలుస్తోంది. భారత జట్టు స్వదేశంలో ఆడే ఒక్కోమ్యాచ్‌కూ రూ.5.07 కోట్లు బైజూస్ చెల్లించేది. అదే కనుక ఐసిసి ఎసిసికి సంబంధించిన టోర్నీల్లో అయితే మ్యా చ్‌కు 1.56 కోట్లు చెల్లించేది. కానీ ఈ సారి మాత్రం స్పాన్సర్‌షిప్ హక్కుల కనీసధరను బిసిసిఐ బాగా తగ్గించింది. బిసిసిఐ నిర్ణయాన్ని యాడ్‌మార్కెట్‌నిపుణులు స్వాగతిస్తున్నారు. మార్కెట్‌పరిస్థితులకు అనుగుణంగానే బిసిసిఐ నిర్ణయాలు తీసుకుందని హర్షం ప్రకటించారు. ఇటీవలే టీమిండియా టూల్‌కిట్ స్పాన్సర్‌గా ఉన్న అడిడాస్‌తో బిసిసిఐ ఒప్పందంచేసుకుంది. ఐదేళ్లపాటు ఈఒప్పందం అమలులో ఉంటుంది. ఈ క్రమంలోనే లీడ్‌స్పాన్సర్‌గా కూడా ఎక్కువ కాలం ఉండే సంస్థతోనే ఒప్పందంచేసుకోవాలని బిసిసిఐ భావిస్తోంది. అందుకే ఈ లీజుమొత్తం కనీసధరను భారీగా తగ్గించిందని చెపుతున్నారు.


## యాషెస్ సిరీస్‌లో రెండు జట్లపైనా ఐసిసి వేటు!



**ఎడ్జ్‌బాస్టన్:** యాషెస్ తొలిటెస్టులో ఇంగ్లండ్‌పై ఆస్ట్రేలియా రెండు వికెట్ల తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే. అయితే ఈమ్యాచ్‌లో

### చెరో రెండుపాయింట్లు కోత, మ్యాచ్‌ఫీజులో 20% జరిమానా

ఓడిన ఇంగ్లండ్‌తోపాటు గెలిచిన ఆసీస్‌కు కూడ ఆఐసిసి షాక్ ఇచ్చింది. స్లోఓవర్‌రేట్‌కారణంగా ఇరుజట్లకు ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఖాతానుంచి రెండుపాయింట్లు కోత విధించింది. ఇరుజట్ల ఆటగాళ్ల మ్యాచ్‌ఫీజులో 40శాతం కోతవిధించి జరిమానాగా ప్రకటించింది. రెండు జట్లు తమకు కేటాయించిన టైమ్‌లో రెండు ఓవర్ల చొప్పున తక్కువవేసారు. స్లో ఓవర్‌రేట్‌కు వీరికి ఐసిసి షాక్ ఇచ్చింది. ఐసిసి ఎలైట్ ప్యానల్ రిఫరీ ఆండిపైక్రాఫ్ట్ నిర్ణయాన్ని ప్రకటించారు. ఐసిసి ఆంక్షలకు ఇరుజట్ల కెప్టెన్లు అంగీకరించడంతో ఇక వాదనలు ఉండవు. ఐసిసి నియమావళి 2.22 ప్రకారం నిర్ణీత గడువులోగా ఒక ఓవర్ తక్కువగా వస్తే ఆటగాళ్ల మ్యాచ్‌ఫీజులో 20శాతం కోత విధిస్తారు. ఐసిసి ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ నిబంధనల్లోని నియమావళి 16.11.2 ప్రకారం నిర్ణీత సమయంలో ఒక ఓవర్ తక్కువేస్తేఒక పాయింట్‌కోతవిదిస్తారు. యాషెస్ తొలిటెస్టులో ఇరుజట్లు చెరో రెండు ఓవర్లు తక్కువ వేయడంతో వాటిఖాతాల్లోనుంచి రెండేసి పాయింట్లు కోతవిధించింది. ఇపుడు ఆస్ట్రేలియా ఖాతాలో పదిపాయింట్లు, టెస్టు హోదా ఉన్న జట్లలోని తొమ్మిదిజట్లలో ఇంగ్లీష్ జట్టు చివరిస్థానంలోనిలిచింది. ప్రస్తుతంమైనస్ రెండుపాయింట్లతో ఇంగ్లీష్‌జట్టు ఉంది.



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం ముంబయిలో యోగా సాధన చేస్తున్న సచిన్ టెండూల్కర్


## కొవిడ్ వ్యాక్సిన్‌కే షేన్‌వార్న్ మరణం



**సిడ్నీ:** ఆస్ట్రేలియా దిగ్గజ స్పిన్నర్ షేన్‌వార్న్ చనిపోవడానికి ఆయన తీసుకున్న కరోనా వ్యాక్సి న్ కారణమని భారత మూలాలున్న యుకె కార్డియాలజిస్టు డాక్టర్ అసీమ్ మల్హోత్రా ఆస్ట్రేలియా వైద్యుడు డాక్టర్‌క్రిస్‌నీల్ పేర్కొన్నారు. వార్న్ చనిపోవడానికి తొమ్మిదినెలల ముందు కొవిడ్ ఎంఆర్‌ఎన్‌ఎ వ్యాక్సి న్ తీసుకున్నాడు. థాయిలాండ్‌లో హటాన్మరణం చెందిన షేన్‌వార్న్ గుండె రక్తనాళాలు సంకోచించడంతో మరణించాడని అప్పట్లో వైద్యులు పేర్కొన్నారు. పోస్టు మార్టంలో 52 ఏళ్ల వార్న్‌కు గుండెజబ్బు ఉందని ఆసీమ్ మల్హోత్రాతోపాటు డాక్టర్ క్రిస్‌నీల్ వెల్లడించారు. జబ్బులు వేగంగాపెరగడానికి కొవిడ్ ఎంఆర్‌ఎన్‌ఎ వ్యాక్సి న్ కారణం అవుతోందని, అప్పటికే గుర్తించని స్వల్పగుండెజబ్బులున్నవారిలో ఇది ఎక్కువగా ఉందని వారన్నారు. అంతర్జాతీయ క్రీడాకారుడు 52ఏళ్ల వయసులోనే చనిపోవడం అసాధారణ అంశమని డాక్టర్ మల్‌హోత్రా పేర్కొన్నారు. ఫైజర్‌కు సంబంధించిన కొవిడ్ వ్యాక్సి న్ రెండు డోసులు తీసుకున్న కొద్దినెలల్లోనే మానాన్న కూడా గుండె సంబంధిత సమస్యలు ఎక్కువయ ఇచనిపోయారని మల్హోత్రా చెప్పారు.

## గర్ల్‌ఫ్రెండ్‌తో రొనాల్డో లివిన్ రిలేషన్ కాంట్రాక్ట్

**లిస్బన్:** అంతర్జాతీయ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డో అర్జెంటీనా మోడల్ జార్జినా రెడ్రిగెజ్‌తో రిలేషన్‌లో ఉన్న సంగతి వైరల్ అయిన సంగతి తెలిసిందే. 2016 నుంచి వీరి బంధం కొనసాగుతోంది. అయితే వారిద్దరు వివాహ బంధంలోకి మాత్రం రాలేదు. కానీ వారికి ఐదుగురు పిల్లలు. ఈమధ్యకాలంలో వారు విడిపోతారంటూ వార్తలు గుప్పుమన్నాయి. తన సంపదను కాపాడుకోడానికి ఫుట్‌బాలర్ చట్టపరంగా ఏర్పాట్లుచేసుకున్నారు. ఆ ఒప్పందం కింద వారు విడిపోతే నెలనెలా జార్జినాకు భరణం చెల్లించాలి. ఆ భరణం కింద ఆమె మిగతా జీవితకాలం మొత్తం నెలకు 1.09 లక్షల డార్లుచొప్పున చెల్లించాలి. విడిపోయే సమయంలో ఈ మొత్తం మరింతపెరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా విలాసవంతమైన ఇంటిని ఇచ్చేలా ఆ ఒప్పందంలో రాసుకున్నారని సమాచారం. ఐయామ్ జార్జినా పేరిట నెట్‌ఫ్లిక్స్ సిరీస్‌లో కూడా ఆమె నటించింది. అందులోకనిపించిన ఇల్లే ఆమెకు రొనాల్డో ఆమెకు ఇస్తాడని ప్రచారం జరుగుతోంది. అలాగేతన పిల్లలతో ఆమె బంధం కొనసాగించేందుకు వీలుంటుంది. ఫుట్‌బాల్ చరిత్రలో రొనాల్డో అరుదైన రికార్డుసాధించాడు. 200 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన మొదటి ఆటగాడిగా రికార్డుసొంతంచేసుకున్నాడు. ఇదిలా ఉంటే గత ఏడాది



అల్‌నజర్‌క్లబ్ రొనాల్డోతో ఏకంగా ఏడాదికి 200 మిలియన్ యూరోలతో ఒప్పందంచేసుకుంది. దీనితో ఫుట్‌బాల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన ఆటగాడిగా చరిత్రసృష్టించాడు.


## ఐసిసి ర్యాంకర్లలో జోరూట్ నంబర్‌వన్!



**దుబాయి:** యాషెస్ సిరీస్ తొలిటెస్టులోఆస్ట్రేలియా చేతిలో ఇంగ్లండ్‌కు ఓటమి తప్పలేదు. కానీ ఇంగ్లండ్ బ్యాటర్‌జోరూట్ మాత్రం ఇద్దరు ఆసీస్ బ్యాటర్లను వెనక్కి నెట్టేశాడు. మొదటి టెస్టులో సెంచరీ సాధించిన జోరూట్ తాజాగా ఐసిసి ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలోకి వెళ్లాడు. ప్రస్తుతం 887 పాయింట్లతో జోరూట్ తొలిర్యాంకుఉలో ఉంటే ఇప్పటివరకూ నంబర్‌వన్‌గా ఉన్న మార్నస్ లబుషేన్ 877 పాయింట్లతో రెండుస్థానాలు దిగజారి మూడోర్యాంక్‌కు పడిపోయాడు. ట్రావిస్‌హెడ్ 873 పాయింట్లతో ఒకస్థానం కిందకు దిగి నాలుగో ర్యాంకులోకి చేరాడు. ఐపిఎల్ సందర్భంగా గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న కేన్ విలియమ్సన్ 883 పాయింట్లతో అనూహ్యంగా రెండుస్థానాలు మెరుగుపడి రెండోర్యాంక్‌లోకి వచ్చాడు. ఇక భారత్‌నుంచి పదో ర్యాంక్‌తో రిషబ్‌పంత్ 758 పాయింట్లు, టాప్‌టెన్‌లో ఉన్నాడు. ఇంగ్లండ్‌పై ఆసీస్ తొలి టెస్టు విజయం సాధించడంతో స్మాన్ ఖవాజా 836 పాయింట్లతోకీలకంగా పనిచేసాడు. రెండుస్థానాలు మెరుగుపరుచుకుని ఏడోస్థానంలోకి వచ్చాడు. ఇక బౌలర్ల జాబితాలో స్వల్పమార్పులువచ్చాయి. టీమిండియా బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ 860 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఇంగ్లండ్ బౌలర్ ఓలీ రాబినసన్ 802 పాఇయంట్లు, ఆసీస్ స్పిన్నర్ నాథన్ లయన్ 799 పాయింట్లతో వరుసగా ఐదారుస్థానాల్లోకి వచ్చారు. భారత ఆటగాడు రవీంద్ర జడేజా బౌలర్లజాబితాలో తొమ్మిదోస్థానం, ఆల్‌రౌండర్ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు.

## టాప్ ఎయిర్‌లైన్స్‌లో విస్తారా, ఇండిగో

**న్యూఢిల్లీ, జూన్ 21:** ప్రపంచవ్యాప్తంగా టాప్ 100 ఎయిర్‌లైన్స్ జాబితాలో రెండు భారతీయ విమానయాన సంస్థలు చోటు దక్కించుకున్నాయి. విమానయాన సంస్థలు విస్తారా, ఇండిగో మాత్రమే ఈ లిస్ట్‌లో ఉండడం విశేషం. టాప్ 100లో 49వ ర్యాంకు సాధించిన ఇండిగో మూడవ ఉత్తమ తక్కువ ధర విమాన యాన సంస్థగా ఎంపికైంది. టాటా గ్రూపు నేతృత్వంలోని ఎయిరిండియా 10 అత్యంత మెరుగైన విమానయాన సంస్థల జాబితాలో 9వ స్థానంలో ఉంది. స్కైట్రాక్స్ వరల్డ్ ఎయిర్‌లైన్ అవార్డుల ప్రకారం 2022లోని 20వ ప్లేస్ నుంచి నాలుగు స్థానాలు పెరిగి మరీ విస్తారా 16వ స్థానానికి చేరింది. అటు ఇండిగో గతసంవత్సరం 45వ స్థానం నుంచి రెండు స్థానా లు పెరిగి 43వ స్థానానికి చేరింది. టాప్100 ఎయిర్ లైన్స్‌కు స్కైట్రాక్స్ ఈ అవార్డులను ఇచ్చింది. అలాగే 20 'ప్రపంచపు అత్యుత్తమ ఎయిర్ లైన్ క్యాబిన్ క్రూ 2023' జాబితాలో కూడా విస్తారా 19వ ప్లేస్ కొట్టే సింది. అంతేకాకుండా ఆసియాలోని టాప్ 10 ఎయిర్‌లైన్స్ జాబితాలో విస్తారా 8వ స్థానాన్ని కూడా కైవసం చేసుకుంది. ఎయిర్‌లైన్ స్కైట్రాక్స్ టాప్ 20 ఎయిర్‌లైన్స్ జాబితాలో వరుసగా రెండవసారి స్థానం పొందింది విస్తారా. అలాగే వరుసగా మూడో యేడాది



కూడా 'బెస్ట్ ఎయిర్‌లైన్ ఇన్ ఇండియా అండ్ సౌత్ ఆసియా' అవార్డును, ఇండియా దక్షిణాసియాలో 'ఉత్తమ క్యాబిన్ క్రూ'గా మూడవ సారి గెలుచుకుంది. దీంతోపాటు 'వరల్డ్స్ బెస్ట్ ఇన్‌ఫ్లైట్ ఎంటర్‌టైన్‌మెంట్ 2023' విభాగంలో 20వ స్థానాన్ని కూడా కైవసం చేసుకుంది. ప్రపంచవ్యాప్తంగా 100 దేశాల నుంచి వరల్డ్ ఎయిర్‌లైన్ అవార్డ్స్‌లో ఓటు వేయగా, మొత్తం 20.23 మిలియన్ల ప్రయాణికుల నుంచి ఓట్లువచ్చాయి. విస్తారా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వినోద్ కణ్ణన్ మాట్లాడుతూ, ఈ అవార్డులు తమ సేవలు, కస్టమర్ల నమ్మకంతో పాటు వారి ప్రయాణ అనుభవాన్ని మెరుగు పరిచే లక్ష్యంతో తమని మరింత ఉత్తే జితం చేస్తామన్నారు. తమ ఉద్యో గులు, ముఖ్యంగా ఫ్రంట్‌లైన్ టీమ్‌లు, ఎనిమిదేళ్ల ప్రస్తానంలో విశేష కృషికి గుర్తింపుగా నిలిచామని పేర్కొన్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, జూన్ 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కూడా లాభాల్లోనే ముగిసాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 250 పాయింట్లకుపైగా పెరిగి 63,588 పాయింట్ల వద్ద నిలిచింది. చివరికి సెన్సెక్స్ 195.45 పాయింట్లు పెరిగి 63,523.15 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 40.15 పాయింట్లు పెరిగి 18,856.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.03 వద్ద నిలిచింది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, టెక్ మహీంద్రా, టిసిఎస్, విప్రో, రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్, ఎల్‌అండ్‌టి, హెచ్‌సిఎల్‌టెక్నాలజీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, మారుతి సుజుకి, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, టాటా స్టీల్, ఎస్‌బిఐ వంటి షేర్లు క్షీణించాయి. లూపిన్ తయారు చేసిన ఓ కీలక ఔషధానికి అమెరికా ఎఫ్‌డిఎ ఆమోదం తెలిపింది. దీంతో కంపెనీషేరు విలువ ఇంట్రాడేలో 7శాతానికిపైగా పెరిగింది. చివరికి 5.41 శాతం పెరిగి రూ.874.80 పాయింట్ల వద్ద నిలిచింది.

## బోనస్ చెల్లింపులకు ట్విట్టర్ నో

**శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 21:** ప్రముఖ సామాజిక మాధ్యమం ట్విట్టర్‌పై ఆ సంస్థ ఉద్యోగులు కోర్టు కెళ్లారు. 2022 సంవత్సరానికి బోనస్ చెల్లింపులకు ట్విట్టర్ నిరాకరించినందుకు శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఫెడరల్ కోర్టును ఆశ్రయించారు. వాస్తవానికి పూర్తి బోనస్‌లో 50శాతం చెల్లింపులు చేస్తామని ట్విట్టర్ తొలుత హామీ ఇచ్చింది. ఆ మొత్తాన్ని కూడా చెల్లించేందుకు ట్విట్టర్ నిరాకరించడంతో ఉద్యోగులు కోర్టు కెళ్లారు. ట్విట్టర్‌ను ఎలాన్‌మస్క్ చేజిక్కించుకోక ముందే ఈ చెల్లింపులు చేయాల్సి ఉంది. మస్క్ చేతికి వచ్చాక ట్విట్టర్‌లో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. దాదాపు 75శాతం మంది ఉద్యోగులు సంస్థను వీడారు. ఇందులో మెజారిటీ ఉద్యోగులను సంస్థ తొలగించగా, మరికొందరు రాజీనామా చేశారు. అడ్వర్టైజ్‌మెంట్ ఆదాయం కూడా భారీగా తగ్గింది. ఈ నేపథ్యంలో ఈ యేడాది తొలి త్రైమాసికంలో ఉద్యోగులు బోనస్ గురించి ప్రస్తావించగా, అందుకు ట్విట్టర్ నిరాకరించింది. దీంతో ప్రస్తుతం ట్విట్టర్లో పనిచేస్తున్న, 2023 తొలి త్రైమాసికంలో పనిచేసిన ఉద్యోగులంతా కోర్టుకెళ్లాలని నిర్ణయించారు. ట్విట్టర్ మాజీ డైరెక్టర్ మార్క్ షోబింగర్ నేతృత్వంలో ఈ దావా వేశారు. పరిహారం చెల్లింపులు, ప్రయోజనాల వంటి వ్యవహారాలు ఆయన చూసేవారు. బోనస్ చెల్లింపులకు ట్విట్టర్ నిరాకరించడంతో షాబింగర్ తన ఉద్యోగం నుంచి వైదొలగారు.

## భారత్‌లో మస్క్ పెట్టుబడులు!

**వాషింగ్టన్, జూన్ 21:** ప్రస్తుతం అమెరికా టూర్‌లో ఉన్న ప్రధాని మోడీ టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్‌ను కలిశారు. ఎలక్ట్రిక్ కార్లతయారీలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న టెస్లా ఇండియాలో ఇన్వెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. పైగా తాను భారత ప్రధాని మోడీకి అభిమానినని మస్క్ అన్నారు. టెస్లా భారతదేశంలో పెట్టుబడులు పెట్టాలనే ఉద్దేశంతో ఉందా అని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ, టెస్లా భారతదేశంలో ఉంటుందని, వీలైనంత త్వరగా దీనిని పూర్తి చేస్తామని విశ్వసిస్తున్నట్లు ఎలాన్‌మస్క్ బదులిచ్చారు. అలాగే వచ్చే యేడాది ఇండియాను సందర్శించాలనుకుంటున్నట్లు వెల్లడించారు. ఇదే క్రమంలో ప్రధాని మోడీ సహకారానికి ధన్యవాదాలు తెలుపుతూ సమీప భవిష్యత్తులో ఏదైనా ప్రకటన చేయవచ్చని ఆశిస్తున్నట్లు చెప్పారు. సౌర శక్తి, స్థిర బ్యాటరీ ప్యాక్‌లు, ఎలక్ట్రిక్ వాహనాలతో సహా



స్థిరమైన ఇంధన భవిష్యత్తు కోసం భారతదేశానికి బలమైన సామర్థ్యం ఉందని మస్క్ తెలిపారు. అలాగే ప్రధాని మోడీ భారత అభివృద్ధిపై నిజంగా శ్రద్ధ వహిస్తున్నట్లు కొనియాడారు. స్పేస్‌ఎక్స్ యజమాని మస్క్ తన స్టార్ లింక్ సేవలను భారతదేశానికి విస్తరించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు ఇంటర్నెట్ సౌకర్యాన్ని చేరువ చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఇటీవల స్పేస్ ఎక్స్ ప్రతినిధులు భారత టెలికం మంత్రిత్వ శాఖతో చర్చలు జరిగినట్లు టెక్ క్రంచ్ పేర్కొంది. దీనికి ముందు 2021లో స్టార్ లింక్ సంస్థ తన వ్యాపారాన్ని భారతదేశంలో రిజిస్టర్ చేసుకుంది. అయితే కమర్షియల్ వ్యాపార కార్యకలాపాలను ప్రారంభించడానికి అనుమతులు మంజూరు కాలేదు.

*మాకు మరో చాయిస్ ఉండదు..*

భారత్ ప్రధాని మోడీతో భేటీ అనంతరం ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏదేశంలో అయినా స్థానిక ప్రభుత్వాల ఆదేశాలకు అనుగుణంగా పనిచేయడం తప్ప మరో మార్గం ఉండదన్నారు. భారత్‌లో రైతులు ఆందోళన చేస్తున్న సమయంలో ట్విట్టర్ కంటెంట్ విషయంలో తమకు ప్రభుత్వం నుంచి ఒత్తిడి వచ్చిందని తాము చెప్పినట్లుగా నడుచుకోకుంటే భారత్‌లో ట్విట్టర్‌ను బ్యాన్ చేస్తామని కేంద్ర ప్రభుత్వం వార్నింగ్ ఇచ్చిందంటూ ట్విట్టర్ మాజీ సిఇఒ జాక్ డోర్సే చేసిన ఆరోపణలపై తాజాగా ఎలాన్ మస్క్ స్పందించారు. 'ట్విట్టర్‌కు ఎలాంటి చాయిస్ ఉండదు. స్థానిక ప్రభుత్వాల ఆదేశాలను పాటించాల్సిందే. అంతకు మించి మనం ఏమీ చేయలేం. వాటిని అమలు చేయకుంటే మూసివేసుకోవడం ఖాయం' అని వ్యాఖ్యానించారు. మోడీతో మీటింగ్ సందర్భంగా టెస్లా భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తితో ఉందని చెప్పారు. వచ్చే యేడాది తాను భారత్‌లో ప్రకటించ బోతున్నట్లు తెలిపారు.

## వాణిజ్యం

## ఒఎల్‌ఎక్స్‌లో ఉద్యోగాల కోత..

**నెదర్లాండ్, జూన్ 21:** నెదర్లాండ్‌కు చెందిన ప్రోసస్ కంపెనీ క్లాసిఫైడ్స్ వ్యాపార విభాగమైన ఒఎల్‌ఎక్స్ గ్రూప్ ప్రపంచవ్యాప్తంగా 800 ఉద్యోగాలను తొలగించనున్నట్లు ప్రకటించింది. తమ గ్రూప్‌నకు చెందిన ఒఎల్‌ఎక్స్ ఆటోస్ కార్యకలాపాలను కొన్ని దేశాల్లో మూసివేస్తున్న నేపథ్యంలో లేఆఫ్స్‌ను ప్రకటించినట్లుగా తెలుస్తోంది. ఆమ్‌స్టర్‌డామ్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తుండగా కంపెనీ ఇటీవలే ఉద్యోగాల కోత గురించి బాధిత ఉద్యోగులకు తెలియచేయడం ప్రారంభించింది. ఈ సంవత్సరం ప్రారంభంలో ఒఎల్‌ఎక్స్ ఆటోస్ వ్యాపారం నుంచి నిష్క్రమించడానికి వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నాం. అప్పటి నుంచే సంభావ్య కొనుగోలుదారులు, పెట్టుబడిదారుల కోసం అన్వేషిస్తున్నాం' అని కంపెనీ టెక్‌క్రంచ్ సంస్థకు ఇ-మెయిల్ ద్వారా పంపిన ప్రకటనలో తెలిపింది. అర్జెంటీనా,



మెక్సికో, కొలంబియాలో కంపెనీ తన కార్యకలాపాలను మూసివేసింది. ఒఎల్‌ఎక్స్ ప్రపంచ వ్యాప్తంగా 30కిపైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికలో ప్రోసస్ సంస్థ తన క్లాసిఫైడ్స్ వ్యాపారం ఒఎల్‌ఎక్స్ ప్రపంచ వ్యాప్తంగా 11,375 మంది ఉద్యోగులను కలిగిఉన్నట్లు పేర్కొంది.

## నంబర్ వన్ కంపెనీగా టాటా పవర్


**ముంబై, జూన్ 21:** దేశంలో అత్యంత ఆకర్షణీయ కంపెనీగా టాటా గ్రూప్‌నకు చెందిన టాటా పవర్ నిలిచింది. ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఈ విషయలో రెండో అత్యంత ఆకర్షణీయ కంపెనీగా నిలవగా, టాటాగ్రూప్‌నకే చెందిన టాటాస్టీల్ మూడోస్థానంలో నిలిచింది. ఈ మేరకు హెచ్‌ఆర్ సర్వీస్ ప్రొవైడర్ ర్యాండ్‌స్టాడ్ ఇండియా 'ర్యాండ్‌స్టాడ్ ఎంప్లాయిర్ బ్రాండ్ రీసెర్చి 2023' పేరిట వార్షిక నివేదికను వెలువరించింది. ఆర్థిక పరిపుష్టి, మంచి పేరు, ఉద్యోగంలో ఎదిగేందుకున్న అవకాశాలు వంటివి టాటా పవర్‌కు అగ్రస్థానంలో నిలబెట్టేందుకు దోహదం చేశాయని నివేదిక పేర్కొంది. 2022లో ఈ కంపెనీ 9వ ర్యాంకు సాధించింది. అమెజాన్,టాటాస్టీల్ ఈ విషయంలో రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, మైక్రోసాఫ్ట్, శాంసంగ్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, ఐబిఎం, రిలయన్స్ ఇండస్ట్రీస్ సంస్థలు టాప్-10లో చోటు



దక్కించుకున్నాయి. స్టార్టప్ కంపెనీల్లో బిగ్ బాస్కెట్ అత్యంత ఆకర్షణీయ కంపెనీగా నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా మొత్తం 1.63 లక్షల మంది పై ర్యాండ్‌స్టాడ్ ఈ సర్వే నిర్వహించింది. 32 మార్కెట్లు, 75శాతం గ్లోబల్ ఎకానమీని కవర్ చేస్తూ సర్వే చేసింది. భారత్ విషయానికి వస్తే, ఉద్యోగి కంపెనీని ఎంచుకునే ముందు వర్క్-లైఫ్ బ్యాలెన్స్, కంపెనీకున్న పేరు, ఆకర్షణీయ వేతనం, ఇతర ప్రయోజనాల వంటి అంశాల ఆధారంగా నిర్ణయం తీసుకుంటున్నారని నివేదిక తెలిపింది. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొంది. మరో పని చేసుకోవడానికి, అదనపు ఆదాయం సమకూర్చుకోవడానికి అనుమతిస్తే ఆ కంపెనీకే జై కొడతామని 91శాతం మంది అభిప్రాయం వ్యక్తం చేశారు.

## రిలయన్స్‌కు ఆర్‌బిఐ ప్రత్యేక అనుమతి

**ముంబై, జూన్ 21:** దేశంలోని ప్రముఖ వ్యాపార దిగ్గజం ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) నిధుల విషయంలో ప్రత్యేక ఆమోదాన్ని పొందింది. రిజర్వ్ బ్యాంకు నుంచి పొందిన అనుమతి ప్రకారం గత సంవత్సరం వ్యాపార విస్తరణ కోసం సేకరించిన 3 బిలియన్ డాలర్ల కంటే అదనంగా 2 బిలియన్ డాలర్ల నిధులను రిలయన్స్ గ్రూప్ కలిగి ఉండేందుకు అనుమతి లభించింది. నిర్ధేశించిన పరిమితుల కంటే ఎక్కువ మొత్తాన్ని నిలుపుకునేందుకు రిలయన్స్ గ్రూప్ భారతీయ రిజర్వ్ బ్యాంకును ఆశ్రయించడంతో తాజా





పరిణామం చోటు చేసుకుంది. ఈ డబ్బును రిలయన్స్ ఇండస్ట్రీస్ వర్కింగ్ కేపిటల్ అవసరాలకు, న్యూ ఎనర్జీ టెలికం వ్యాపారాలకు విస్తరించడానికి ఉపయోగించాలని చూస్తోంది. కంపెనీకి బలమైన క్రెడిట్ రేటింగ్‌తో పాటు నగదు ప్రవాహాలు ఉండడంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న బ్యాంకులు మార్చిలో తిరిగి రుణ ప్రక్రియలో పాల్గొనాలని కోరుకున్నాయి. రుణాలు ఇచ్చేందుకు బ్యాంకింగ్ సంస్థలు ఎక్కువ ఆసక్తి చూపుతున్నట్లు వెల్లడైంది. కాబట్టి కంపెనీ అవసరమైన దానికంటే ఎక్కువ మొత్తంలో నిధులను నిలుపుకోవాలని నిర్ణయించుకుంది. అయితే ఇలాంటి పెంపునకు రిజర్వ్ బ్యాంకు అనుమతులు ఇవ్వడం ఇదే మొదటిసారి కాదని తెలుస్తోంది. రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు ఈ నెల ప్రారంభంలో అనుమతులు వచ్చాయి. చట్ట ప్రకారం ఎక్స్‌టర్నల్ కమర్షియల్ బారోయింగ్‌లపై ఆర్‌బిఐ నిబంధనల కింద ఒక వ్యక్తి లేదా కంపెనీ ఆర్థిక సంవత్సరానికి 750 మిలియన్ డాలర్ల వరకు నిధులను పొందవచ్చు. ఈ పరిమితికి మించి విదేశాల్లో డబ్బును సేకరించేందుకు కంపెనీలు సెంట్రల్ బ్యాంకు నుంచి ప్రత్యేక అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.